www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

ప్రకాశం

శుక్రవారం 25 ఆగస్టు, 2017

ప్రాణాలు తీసిన నిర్లక్ష్యం



తిమ్మనపాలెం వద్ద ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు

3 లో

- లారీని ఢీకొన్న ఓల్వో బస్సు
- ముగ్గురి మృతి
- పది మంది ప్రయాణికులకు గాయాలు
- విశాఖ నుంచి బెంగళూరు వెళుతుండగా ప్రమాదం

ఆశల సాగు

- 49 శాతం విస్తీర్ణంలో పంటలు
- ఈ వారంలోనే 21వేల హెక్టార్లలో విత్తనం
- కందిపై భారీగా మొగ్గు చూపుతున్న రైతాంగం
- ఖరీఫ్ పంటలకు జీవం పోసిన వర్షాలు
- గత ఏడాది కన్నా పెరిగిన పత్తి
- కదలని వరి సాగు

ఒంగోలు,ఆంధ్రజ్యోతి : జిల్లాలో ఖరీఫ్ పంటల సాగు ఆశాజనకంగా కనిపిస్తున్నది. ఈ సీజన్‌కి కరువు కాటు తప్పదనుకుంటున్న తరుణంలో గడచిన పక్షం రోజులలో కురిసిన వర్షాలు సాగుకు జీవం పోశాయి. దీంతో ఒక్కసారిగా ఖరీఫ్ సాగు ఊపందుకుంది. ఈ సీజన్‌లో సాగవ్వాల్సిన విస్తీర్ణంలో 49 శాతం ఇప్పటి వరకు సాగు కాగా ఈ వారంలోనే దాదాపు 21వేల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగయ్యాయి. ప్రధానంగా కంది పంట వైపు రైతులు ఎక్కువగా మొగ్గు చూపి విత్తనాలు వేశారు. అలాగే పత్తిసాగు కూడా గత ఏడాది కన్నా అధికంగానే సాగైంది. మరో ప్రధానమైన వరి సాగు ముందుకు కదిలే పరిస్థితి కనిపించడం లేదు. మొత్తం ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 2.44 లక్షల హెక్టార్లలో వివిధ రకాల పంటలు సాగు

మిగతా 15వ పేజీలో...



కనిగిరి ప్రాంతంలో సాగు చేసిన కంది పైరు



చౌకదుకాణం (ఫైల్)

విలేజ్‌మాల్స్‌గా చౌకదుకాణాలు

- ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు
- దుకాణాల వివరాల సేకరణ
- రాజస్థాన్‌లో అమలవుతున్న విధానం
- అన్ని సరుకులు తక్కువ ధరకే అందించే అవకాశం
- పెదవి విరుస్తున్న డీలర్లు

15 లో

జిల్లాలోని చౌకధరల దుకాణాల రూపు రేఖలు మారనున్నాయి. విలేజ్ మాల్స్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వీటిని మినీ సూపర్‌బజార్లుగా మార్చనుంది. దాదాపు అన్ని రకాల సరుకులను ఇందులో అందుబాటులోకి తేనుంది. ప్రస్తుతం కేవలం సబ్సిడీ బియ్యం వరకే పరిమితం అయిన రేషన్ దుకాణాల్లో అన్ని సరుకులు తక్కువ ధరకే అందించే అవకాశం ఉంది. ఇప్పటికే రాజస్థాన్ రాష్ట్రంలో అమలు జరుగుతున్న విధానాన్ని ఇక్కడ కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది.

మట్టి గణపతే మహా గణపతి

నేడు వినాయక చవితి

గ్రామ గ్రామాన పందిళ్లు ఏర్పాటు



సెంటర్ స్ప్రెడ్



లగడపాటి వర్సెస్ పీకే

- ఎవరి అంచనా నిజమవుతుందో..!
- రాజకీయ పరిశీలకుల్లో విస్తృత చర్చ

ఒంగోలు ఆంధ్రజ్యోతి ప్రతినిధి : మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, వైసీపీ వ్యూహకర్త పీకేలలో ఎవరి సత్తా ఎంత.. ఎవరి సర్వేలో వాస్తవికత ఉండబోతోంది.. అన్న అంశం రాజకీయ పరిశీలకుల్లో చర్చనీయాంశమైంది. కర్నూలు జిల్లా నంద్యాల మిగతా 15వ పేజీలో...

జెన్‌కో భూములకు విముక్తి

15 లో

దొంగతనం జరిగితే తెలిసిపోతుంది!

- చిన్న జాగ్రత్తతో దొంగలకు కళ్లెం
- ఎల్‌హెచ్‌ఎంఎస్ పోలీస్ సేవలు

చీరాల : పురపాలక పరిధిలో దొంగతనాలు పెరిగాయి. పెరిగిన దొంగతనాల సంఖ్య అందుకు నిదర్శనం. ఈ నేపథ్యంలో దొంగతనాలు జరగకుండా ఒక వేళ దొంగతనం జరిగితే దొంగ వెంటనే పట్టుబడే విధంగా పోలీసులు ప్రత్యే క చర్యలు చేపట్టారు. అందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్ళేటప్పుడు పోలీసులకు సమాచారం అందిస్తే దొంగతనం అనేది జరగకుండా ఉంటుందని పోలీసులు ఘంటాపథంగా చెబుతున్నారు.

సామాన్యప్రజలకు సాధారణంగా దొంగతనాలు, చిన్న చిన్న కేసులకు సంబంధించి పోలీసులతో అవసరం వస్తుంటుంది. ఇటీవల కాలంలో జిల్లాలో దొంగతనాలు పెరిగాయి. ఆ నేపథ్యంలో జిల్లా పోలీస్‌బాస్ సత్య ఏసుబాబు దొంగతనాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఏపీ పోలీస్ రూపొందించిన ఎల్‌హెచ్‌ఎంఎస్(లాక్డ్ హోం మానిటరింగ్ సిస్టం)ను తొలిసారిగా జిల్లాలో ఒంగోలు, చీరాలలో అమలు పరుస్తున్నారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు ఉత్తర్వులు అందాయి. ఆ క్రమంలో ఇప్పటికే చీరాల వన్‌టౌన్, టూటౌన్ పరిధిలలో పోలీసులు అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. వన్‌టౌన్ సీఐ వి.సూర్యనారాయణ ఈ విధానాన్ని ప్రజలు వినియోగించుకునేందుకు ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

ఎలా రిజిస్టర్ చేసుకోవాలి?

ప్రధానంగా దొంగతనాలు గృహస్తులు ఇంటికి తాళాలు వేసి ఊరు విడిచి వెళ్ళిన సమయంలో జరుగుతున్నాయి. అలాంటి వాటిని అరికట్టేందుకు ఎల్‌హెచ్‌ఎంఎస్ పని చేస్తుంది. దీనికి సంబంధించి ముందస్తుగా


తాళాలు వేసి వెళ్లిన ఓ ఇల్లు

ఇంటి యజమానులు పోలీసులకు ఏపీ ఎల్ హెచ్‌ఎంఎస్ ద్వారా సెర్చ్ రిక్వెస్ట్ ఇవ్వాల్సి ఉంటుంది. అలా సెర్చ్ రిక్వెస్ట్ ఇవ్వాలంటే ముందస్తుగా ఏపీ పోలీస్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. ప్రతి ఒక్క స్మార్ట్‌ఫోన్‌లో ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఇంటి యజమానులు తమ ఇంటిలోనే తమ పేరు, ఫోన్ నెంబరు రిజిస్టర్ చేసుకోవాల్సి ఉంటుంది. డౌన్‌లోడ్ చేసుకునే యాప్‌లో అక్కడ అడిగిన ఆప్షన్స్‌ను పూర్తి చేయగానే ఒక మెసేజ్ వస్తుంది. ఆ తరువాత యూజర్ ఐడీ వస్తుంది. ఇది రిజిస్ట్రేషన్ విధానం.

ఇంటి వద్దనే ఎందుకు రిజిస్టర్ చేసుకోవాలి

ఇంటి వద్దనే స్మార్ట్‌ఫోన్‌లో సంబంధిత యాప్‌లో రిజిస్టర్ చేసుకుంటే ఇంటి లొకేషన్ కూడా వెంటనే ఫీడ్ అవుతుంది. దీనికి సంబంధించి ఇప్పటికే వన్‌టౌన్, టూటౌన్ పరిధిలో కొన్ని టీంలు పనిచేస్తున్నాయి. వారు ఇళ్ల వద్దకు వచ్చి ఇంటి యజమానులకు రిజిస్టర్ విధి విధానాలను తెలుపుతున్నారు. దీంతో పాటు పలు చోట్ల అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నారు.

పోలీసులకు ఎలా తెలపాలి?

ఊరు విడిచి వెళ్లేటప్పుడు ఇంటి యజమాని తాము రిజిస్టర్ చేసుకున్న ఐడీ ద్వారా పోలీసులకు సమాచారం అందించవచ్చు. సంబంధిత ఐడీతో విండోస్ ఓపెన్ అవుతాయి. అందులో సెర్చ్ రిక్వెస్ట్ వస్తుంది. సెర్చ్ రిక్వెస్ట్‌లో ఎన్ని రోజులు ఊరిలో ఉండరు. ఎప్పుడు తిరిగి వస్తారు తదితర వివరాలను ఫీడ్ చేయాల్సి ఉంటుంది. దీంతో సంబంధిత సమాచారం పోలీస్ కంట్రోల్ రూమ్‌కు చేరుతుంది. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు అదే సమాచారం అందుతుంది. పోలీసులకు సమాచారం అందినట్లు వెంటనే ఫోన్‌కు ఎస్‌ఎంఎస్ వస్తుంది.

ఎన్ని రోజుల ముందు తెలపాలి

ఇంటి యజమాని ఊరు విడిచి వెళ్లేటప్పుడు కనీసం ఒకరోజు ముందు ఏపీ పోలీస్ యాప్‌లో రిజిస్టర్ అయిన విధానంతో సెర్చ్ రిక్వెస్ట్‌లో సమాచారం తెలపాల్సి ఉంటుంది. ఆ సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు ఆ ఇంటికి ఒక కెమెరాను అమర్చటం జరుగుతుంది. ఆ కెమెరా ఏ వ్యక్తి వచ్చి వెళ్లినా రికార్డు అవుతుంది. ఆ విజువల్స్ ఒంగోలులోని కంట్రోల్‌రూమ్‌కు వెంటనే చేరతాయి. అపరిచిత వ్యక్తి సంచరిస్తున్నట్లు రికార్డు అయితే వెంటనే సంబంధిత సమాచారాన్ని ఆ ఇల్లు ఉన్న పరిధిలోని పోలీస్‌స్టేషన్‌కు పంపుతారు. ఆ ప్రాంతానికి సమీపంలో ఉన్న బీట్, పెట్రోలింగ్ కానిస్టేబుళ్లకు సమాచారం అందుతుంది. దీంతో వెంటనే వారు కేవలం 5 నిమిషాల వ్యవధిలో ఆ ఇంటికి చేరి దొంగను పట్టుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ గృహ యజమాని ప్రయాణం రద్దు చేసుకుని తిరిగి ఇంటికి వచ్చి తలుపులు తీసినా ఆ విజువల్స్ కూడా కంట్రోల్ రూమ్‌కు పంపబడతాయి. అలాంటి పరిస్థితి ఏదైనా ఉంటే ఆ సమాచారం కూడా పోలీసులకు తెలపాల్సి ఉంటుంది.

సందేహాల నివృత్తికి ఎవరిని సంప్రదించాలి

ఎల్‌హెచ్‌ఎంస్‌కు సంబంధించి సందేహాలు ఏమైనా ఉంటే 9440627139, 85559 05732 నెంబర్లలో సంప్రదించవచ్చు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి పోలీస్ టీమ్‌లు కూడా స్వచ్ఛందంగా ఇళ్లకు వస్తున్నాయి. ఏమైనా సందేహాలు ఉన్న వారు అలా వచ్చిన వారిని అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

ఐదు లక్షల ఎకరాల్లో డ్రిప్ సాగు లక్ష్యం

- నెలాఖరుకు గత ఏడాది పనుల పూర్తి
- డిసెంబరు ఆఖరికే లక్ష్యాలను సాధించాలి
- మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఆఫీసర్ సూర్యప్రకాష్

ఒంగోలు వ్యవసాయం: రాష్ట్రంలో 2017-18వ సంవత్సరంలో ఐదు లక్షల ఎకరాలు డ్రిప్, స్ప్రింక్లర్ల ద్వారా సాగులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ పనిచేస్తున్న రాష్ట్ర ప్రాజెక్టు ఆఫీసర్ సూర్యప్రకాష్ అన్నారు. ఉద్యాన ప్రాంతీయ శిక్షణ సంస్థలో అధికారులు, ఎంఐఏవోలు, ఎంఐఈలు, కంపెనీల ప్రతినిదులు, సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్యప్రకాష్ మాట్లాడుతూ 2016-17వ సంవత్సరానికి పెండింగ్‌లో ఉన్న పనులు అన్ని ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని అధికారులను, కంపెనీల ప్రతినిదులను హెచ్చరించారు. ఇంకా పూర్తి చేయని వారిపై చర్యలు తప్పవన్నారు. కొన్ని కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయని వారికి వేటు తప్పదన్నారు. కంపెనీల వారీగా చేపట్టిన అన్ని పనులకు ఈ నెల 28లోగా ఆన్‌లైన్‌లో పొందుపరచి, 31లోగా అప్‌డేట్ చేయాలని కోరారు. ఇంకా కాలయాపన చేస్తే సహించేదిలేదన్నారు. సవేశానంతరం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదు లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు కోసం రాయితీతో డ్రిప్, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రూ.364 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. రైతులు తక్కువ నీటితో, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించే దిశగా బోరు, బావి, నీటి వసతి ఉన్న ప్రతి ఎకరాకు డ్రిప్, లేదా స్ప్రింక్లర్ల సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో ఏపీఎంఐపీ పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 3.75 లక్షల ఎకరాల్లో డ్రిప్ కోసం రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వీరందరికి డిసెంబరు ఆఖరిలోగా ఇన్‌స్టలేషన్ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంవత్సరాన్ని జనవరి నుంచి డిసెంబరు వరకు నిర్ణయించడంతో మన లక్ష్యాలను డిసెంబరు లోగానే సాధించాల్సి ఉంటుందని ఆయన



సమావేశంలో మాట్లాడుతున్న పీడీ సూర్యప్రకాష్

పేర్కొన్నారు. రాష్ట్రంలో మామిడి, బత్తాయి, అరటి, బొప్పాయి, పుచ్చ తదితర 24 రకాల ఉద్యాన పంటలు అన్ని రకాల కూరగాయలు సాగుకు డ్రిప్, స్ప్రింక్లర్ల వినియోగం బాగా పెరిగిందన్నారు. ఇతర పంటల కన్నా ఉద్యాన పంటలే లాభసాటిగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అందువల్ల నీటి వసతి ఉన్న రైతులు అధిక సంఖ్యలో ఉద్యాన పంటల సాగు చేయాలని పిలుపునిచ్చారు. డ్రిప్, స్ప్రింక్లర్లు ఎక్కువగా అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూల్, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వినియోగిస్తున్నారని ఆయన తెలిపారు. జీఎస్టీ నిర్ణయంలో కొంత జాప్యం జరిగిందని, సెప్టెంబరు నెల ఒకటవ తేదీ నుంచి 2017-18వ ఆర్థిక సంవత్సర లక్ష్యాలను పనులను సాధించేందుకు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఈ సంవత్సరం 22,500 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేయాలని లక్ష్యాన్ని నిర్ధేశించినట్లు తెలిపారు. ఇప్పటివరకు 10,614 ఎకరాల కోసం రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని, అధికారులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఏపీఎంఐపీ పనులు థర్డ్ పార్టీ నాప్‌కాన్స్‌తో పరిశీలన

నాబార్డు నియమించిన నాప్‌కాన్స్ సంస్థ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టిన పనులను పరిశీలిస్తుందని సూర్యప్రకాష్ తెలిపారు. ఈ థర్డ్‌పార్టీ పరిశీలనలో పనుల్లో ఎలాంటి లోపాలు ఉన్నా పెనాల్టీలు, లేదా రికవరీలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ ఓఎస్‌డీ రమేష్‌బాబు, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్రబాబు, డిప్యూటీ ప్రాజెక్టు డైరక్టర్ ఆర్.వి.వి.నాగ మురళీ, ఉద్యానశాఖ సహాయ సంచాలకులు ఎం.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల్లో భూసార సంరక్షణ భూములు

- గ్రావెల్ తవ్వకాలు, పంటల సాగు
- శిథిలావస్థలో సాయిల్ కన్జర్వేషన్ భవనాలు
- పట్టించుకోని అధికారులు

కనిగిరి : భూసార సంరక్షణ పనులకు కేటాయించిన ప్రభుత్వ భూములు అక్రమణలకు గురయ్యాయి. కేంద్రానికి కేటాయించిన భూములు అలనాపాలనా లేక సమీప గ్రామాల రైతులు కొందరు అక్రమించి పంటలు సాగు చేపట్టారు. కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలం, తమ్మినేనిపల్లి వద్ద భూసారసంరక్షణ కేంద్రం(సాయిల్ కన్జర్వేషన్) మరుగున పడగా కేటాయించిన భూముల్లో నుంచి గ్రావెల్ తవ్వకాలు, పంటల సాగుతో అక్రమణ చరలో ఉన్నాయి.

భూసార సంరక్షణ పనులు చేపట్టేందుకు గత రెండుదశాబ్దాల క్రితం సాయిల్ కన్జర్వేషన్ కేంద్రాన్ని వెలిగండ్ల మండలం తమ్మినేనిపల్లి వద్ద ఏర్పాటు చేశారు. అప్పట్లో హుస్సేన్‌పురం రెవిన్యూపరిధిలోని 32 ఎకరాల భూమిని కేటాయించి భూసార సంరక్షణ విభాగానికి రెవెన్యూశాఖ బదలాయించింది. ఆ భూముల్లో భూసార సంరక్షణ కేంద్రభవనం నిర్మించి మొక్కల పెంపకానికి సంబంధించి నర్సరీ ఏర్పాటుతో పాటు మెట్ట భూములకు కట్టలు నిర్మించడం,కందకాలు, వాలు కట్టలు వంటి భూసార సంరక్షణ పనులు చేపట్టేవారు. ఈ భూసార సంరక్షణ కేంద్ర పరిధిలో రెండు, మూడు మండలాల్లో మెట్టభూముల అభివృద్ధికి పనులు జరిగేవి. 1993 నుంచి 2000 సంవత్సరం వరకు పనులు జరుగగా ఆ తర్వాత మరుగున పడ్డాయి.

ఆక్రమణల్లో భూములు

భూసార సంరక్షణ కేంద్రానికి హుస్సేన్‌పురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 171లో ఎ7.10 శెంట్లు, 431లో 6.21, 470లో 9.44, 471లో 9.21 ఎకరాలు మొత్తం 32.03 ఎకరాల భూములు సాయిల్ కన్జర్వేషన్‌కు బదిలీ చేశారు. 1993లో ఈ విభాగం కింద ఆరేళ్ల


అక్రమించిన భూముల్లో కంది, సజ్జ పంటలు సాగు

భూసార సంరక్షణ కార్యకలాపాల జరిగిన అనంతరం పనులు నిలిచిపోయాయి. ఈభూముల ఖాళీగా ఉండటంతో సమీప తమ్మినేనిపల్లి గ్రామాలకు చెందిన వారు కొందరు అక్రమించి కంది, పెసర, సజ్జ పంటలను సాగుచేపట్టారు. కొంత భూమిలో పొక్లెయినర్ల ద్వారా గ్రావెల్ తవ్వకాలు జరిపి రోడ్డు పనులకు రవాణా చేస్తున్నారు. భూసార సంరక్షణ విభాగం అధికారం పట్టించుకున్న పరిస్థితి కనిపించలేదు. ఈ శాఖ కార్యాలయంలో పొదిలిలో ఉండగా ఈ భూములకు సంబంధించి వివరాలు వారి వద్దనే ఉన్నాయి. భూసార సంరక్షణ కేంద్రభవనాలు శిథిలమై పిచ్చిచెట్లతో అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారాయి.

కమిషనర్ దృష్టికి తీసుకుపోయాం

మురళీకృష్ణ, డీడీఏ, సాయిల్ కన్జర్వేషన్, ఒంగోలు

వెలిగండ్ల మండలం తమ్మినేనిపల్లి వద్ద గల సాయిల్ కన్జర్వేషన్ భూములు ఇతర శాఖల బదలాయింపుకు కమిషనర్ దృష్టికి తీసుకుపోయాం. రెవెన్యూ రికార్డుల్లో భూములు సాయిల్ కన్జర్వేషన్ విభాగానికి చెందినవిగానే ఉన్నాయి. భూములను ఇతరుల ఆక్రమిస్తే చర్యలు చర్యలు తీసుకుంటాం.

లారీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు - ముగ్గురి దుర్మరణం

● పది మందికి గాయాలు

● తిమ్మన్నపాలెం వద్ద జాతీయరహదారిపై ఈ సంఘటన



సహాయకచర్యల్లో సీఐ హైమారావు, ఎస్ఐ పాండు రంగారావు తదితరులు



క్లీనర్ బాషా మృతదేహం

మేదరమెట్ల: ముందు వెళ్తున్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీకొని ముగ్గురు దుర్మర ణం చెందారు. ఈ సంఘటనలో బస్సు క్లీనర్ బాషా(28), డ్రైవర్ సుబ్బారావు(32), ప్రయాణికుడు వెంకటేశ్వరరావు(32) మృతి చెందారు. మరో పదిమందకి గాయాల య్యాయి. గురువారం వేకువజామున మండలంలోని తిమ్మన్నపాలెం వద్ద జాతీయరహదారిపై ఈ సంఘట న జరిగింది. బస్సులో దాదా పు 45 మంది ప్రయాణికులున్నట్లు తెలుస్తోంది. ట్రావెల్స్ బస్సు విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్తోంది.

పోలీసుల, బాధితుల కథనం ప్రకారం... మృతి చెందిన వారిలో క్లీనర్ బాషా బళ్లారివాసి. ముందు వెళ్తున్న లారీని బస్సు వేగంగా ఢీకొనడంతో బాసా అక్కడికక్కడే మృతిచెందాడు. విజయవాడ కృష్ణ లంకకు చెందిన బస్సు డ్రైవర్ సుబ్బారావు, గుం టూరు జిల్లా బెల్లంకొండకు చెందిన ప్రయా ణికుడు కుందారపు వెంకటేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డారు. వెంకటేశ్వరరావు హైదరాబాద్‌లో హోటల్ బిజినెస్ చేస్తున్నారు. ఈయన 32వ నెంబరు సీట్‌లో నుంచి క్యాబిన్‌లో వచ్చి కూర్చున్నట్లు తెలిసింది. ప్రమాదంలో క్యాబిన్‌లో ఉన్న వీరు ముగ్గురూ చనిపోయారు. తీవ్రంగా గాయపడిన బస్సు డ్రైవర్ సుబ్బారావును ప్రయాణికుడు వెంకటేశ్వరరావును బయటకు తీయడానికి అద్దంకి సీఐ హైమారావు, సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. సంఘటన జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి ఆయన వెళ్లారు. సీఐతో పాటు నంద్యాల ఎన్నికల విధులను ముగించుకొని మేదరమెట్ల వస్తున్న ఎస్ఐ పాండు రంగారావులు హుటాహు టిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సీఐ హైమారావు చొరవతో తీవ్రంగా గాయపడ్డ వీరిద్దరిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. గాయపడిన పది మంది ప్రయా ణికులు ప్రాథమిక చికిత్స చేయించుకొని వెళ్లిపోయారు. తీవ్రంగా గాయపడిన బస్సు డ్రైవర్ సుబ్బారావు మార్గంమధ్యలోనే మృతి చెందాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతు వెంకటేశ్వరరావు ఉదయం 10 గంటలకు మృతి చెందాడు. మేదరమెట్ల స్టేషన్‌హౌస్ ఆఫీసర్ నాగేశ్వరరావు కేసు నమోదు చేశారు.

గంటపాటు నిలిచిపోయిన ట్రాఫిక్

బస్సు ప్రమాదం జరిగిన వెంటనే మేదరమెట్ల వైపు నుండి ఒంగోలు వైపు వెళ్లే రోడ్డులో వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. సీఐ హైమారావు, మేదరమెట్ల ఎస్ఐ పాండు రంగారావులు రెండు క్రేన్లను తెప్పించి సుమారు అరగంటపాటు శ్రమించి బస్సును రోడ్డు పక్కకు జరిపించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

భద్రతకు తిలోదకాలు...

విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో ఒక్కడే డ్రైవర్ ఉండటం కూడా ప్రమాదానికి కారణంగా ప్రయాణికులు భావిస్తున్నారు. సుమారు 1400 కిలోమీటర్లను ఒక్క డ్రైవర్‌తో నడిపించడంతోనే ప్రయాణికులు భద్రతకు ప్రైవేటు బస్సు యాజమాన్యం ఎంత నిర్లక్ష్యం వ్య వహరిస్తుందో అర్ధమవుతోంది. బస్సు డ్రైవర్ వైజాగ్ నుంచి తిమ్మన్నపాలెం వచ్చే లోపు సుమా రు 50 ఫోన్ కాల్స్ మాట్లాడినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. విశాఖ పట్టణంలో 4 గంటలకు బయలుదేరి బెంగుళూరుకు ఉదయం 9 గంటలకు చేరాల్సి ఉందన్నారు. అధికవేగం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు చెప్పారు.

ప్రయాణికుల కష్టాలు...

ప్రమాదం జరిగిన అరగంట సేపు వరకు బస్సులో నుండి బయటకు రావడానికి ప్రయాణికులకు మార్గాలేవీ కనిపించలేదు. అత్యవసర సమయంలో తెరుచుకోవాల్సిన ద్వారాలకు అడ్డంగా సీట్లు ఏర్పాటు చేశారు. అద్దాలు పగులగొట్టడానికి ఉంచాల్సిన సుత్తులను బస్సులో ఉంచ లేదు. నిద్రమత్తులో ఉన్న ప్రయాణికులు ప్రమాదం జరగడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బస్సు ప్రమాదానికి గురైనప్పుడు జరిగిన కుదుపులో చాలా మందికి గాయాలయ్యాయి. పోలీసులు వచ్చాక ఎట్టకేలకు అద్దాలు పగులగొట్టి ప్రయాణికులను కిందకు దించి 108 వాహనంలోనే ప్రాథమిక చికిత్స చేయించారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య



మహేంద్ర(ఫైల్‌ఫోటో)

చీరాల : మండల పరిధిలోని ఈపూరుపాలెంకు చెందిన మహేంద్ర(23) బుధవారం అర్ధరాత్రి ఈపూరుపా లెం రైల్వేస్టేషన్ సమీపంలో రైలుకిందపడి ఆత్మహత్యచేసుకున్నాడు. జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహేంద్ర ఫోటోగ్రాఫర్‌గా జీవనం సాగిస్తుంటాడు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు.



వినాయక చవితి ఉత్సవాల్లో చిన్నారి అనన్య

మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో జైలుశిక్ష

దర్శి : మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో 4గురు నిందితులకు దర్శి ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పి.శ్రీనివాసరావు గురువారం జైలుశిక్ష, జరిమానా విధించారు. దర్శి పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ము గ్గురి నిందితులపై ఎస్ఐ ఎం. సుబ్రమణ్యం కేసు నమోదు చేసి కోర్టులో హా జరుపర్చుగా ఒక నిందితునికి 10రోజులు, మరొకరికి 7 రోజులు, ఒకరికి 5 రోజు లు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.100జరిమానా విధించారు. దర్శి రవాణాశాఖ అ ధికారి శేషరెడ్డి మద్యంతాగి వాహనం నడుపుతున్న నిందితుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా 15రోజులు జైలుశిక్ష, రూ.100 జరిమానా విధించారు.

ఉద్యోగాల పేరిట మోసం చేసిన నిందితుల అరెస్ట్

దర్శి : ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయ మాటలు చెప్పి అమాయకుల దగ్గర నుంచి లక్షలాది రూపాయలు దిగమింగిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక పోలీసు సబ్‌డివిజన్ కార్యాలయంలో దర్శి డీఎస్‌పీ వీఎస్ రాంబాబు గురువారం సాయంత్రం వివరాలను వెల్లడించారు. గుంటూరు జిల్లా భట్టిప్రోలుకు చెందిన ఎర్రగళ్ళ వెంకటసుబ్బయ్య అలియాస్ సీఐ సుభాష్, పొన్నూరు మండలం దొప్పలపూడికి చెందిన పత్తిపాటి సతీష్, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కల్లూరుకు చెందిన దామా వెంకటనారాయణ, దొనకొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన చేరెడ్డి వెంకటసుబ్బయ్య, రుద్రసముద్రం గ్రా మానికి చెందిన పెమ్మసాని కోటేశ్వరరావులు దొనకొండ, కురిచేడు, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో అనేకమందికి రైల్వే టీసీ ఉద్యోగాలు, తిరుమల తిరుపతిలో బార్బర్ ఉద్యోగా లు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.26.75 లక్షలు వసూలు చేసి బాధితులకు కనపడకుండా తిరుగుతున్నారు.దొనకొండ మండలం తోట వీరాంజనేయులుకు రైల్వే టీసీ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.7.2లక్షలు, గన్నవరపు కోటయ్య దగ్గర బార్బర్ ఉద్యోగం ఇప్పిస్తామని రూ.6.5లక్షలు, తోట వెంకటేశ్వర్లుకు సెక్రటేరియట్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని రూ.5లక్షలు, వినుకొండకు చెం దిన కోటిరెడ్డికి హోంగార్డు పోస్టు ఇప్పిస్తామని రూ.2లక్షలు, బోధనంపాడు చెందిన వెంకటేశ్వర్లు వద్ద రూ.2లక్షలు, రాజమండ్రికి చెందిన రౌతు నారాయణరావు దగ్గర రూ.2లక్షలు వసూలు చేశారు. హైదరబాద్‌లో తమకు సాఫ్ట్‌బూట్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఉందని అందులో ఉద్యోగాలు ఇప్పిస్తామని 30మంది నుంచి ఒక్కొక్కరి వద్ద అడ్వాన్స్‌గా రూ.25వేలు చొప్పున డబ్బులు వసూలు చేశారు. వసూలుచేసిన సొమ్ముతో కారు కొనుగోలు చేసి షికార్లు చేస్తూ బాధితులకు కనపడకుండా తిరుగుతున్నారు. వెంకటాపురానికి చెందిన తోట వీరాంజనేయులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో తొలుత అదే మండలానికి చెం దిన నిందితులు చేరెడ్డి వెంకటసుబ్బయ్య, పెమ్మసాని కోటేశ్వరరావులను కొద్దిరోజుల క్రితం అరెస్ట్‌చేసి విచారించగా ఈ వాస్తవాలు వెలుగులోనికి వచ్చాయి. వారి ద్వారా ఈ మోసాలలో కీలకపాత్ర పోషించిన ఎర్రగళ్ళ వెంకటసుబ్బారావు, పత్తిపాటి సతీష్, దామా వెంకటనారాయణలను గురువారం అరెస్టు చేసినట్లు డీఎస్‌పీ వీఎస్ రాంబాబు వివరించారు. నిందితులను పట్టుకోవడంలో దర్శి సీఐ కేవీ రాఘవేంద్ర, దొనకొండ ఎస్ఐ అజయ్‌కుమారులు ఎంతో చకచక్యంగా వ్యవహరించారని అభినందించారు. అనేక నేరాలకు పాల్పడిన ఈ నిందితులపై రౌడీ షీట్లు తెరుస్తున్నట్లు తెలిపారు.



వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ రాంబాబు, వెనుక నిందితులు

కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి

కొమరోలు : కాలుష్యాన్ని నివారించడానికి విరివిగా మొక్కలు నాటాలని ఎంపీపీ కామూరి అమూల్య ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని సాయి గీతామందిరం సమీపం నుంచి తాతిరెడ్డి పల్లె గ్రామం వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్ల వరకు మొక్కలు నాటారు. ఎంపీపీ అమూల్య మొక్కలు నాటి మాట్లాడారు. నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ షేక్ అబ్దుల్‌ఖాదర్, ఏపీఎం శ్రీరామ్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నబీ, మనోజ్ చారిటబుల్ ట్రస్టు వైస్‌చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సీసీ రంగనాయకులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాధులు

కంభం: పట్టణంలో ముఖ్యమైన కూడళ్లలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల మండపాల్లో బొజ్జగణపయ్యలు కొలువుదీరారు. వినాయక విగ్రహాలను తయారు చేసిన ప్రాంతం నుంచి వివిధ వాహనాలలో తీసుకెళ్లి మండపాల్లో పెట్టారు. మండపాలకు విగ్రహాల తరలింపు బుధవారం రాత్రి నుంచి గురువారం సాయంత్రం వరకు అత్యంత కోలాహలంగా జరిగింది. పండుగ రోజైన శుక్రవారం భక్తులు గణనాధులకు విశేషమైన పూజలు అందిస్తారు.

ఈ పాస్ యంత్రాలతో ఎరువులు విక్రయించాలి

కొమరోలు : ఎరువుల దుకాణాల్లో నేటి నుంచి ఈ పాస్ యంత్రాల ద్వారానే ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయ అధికారిణి జక్కం మెర్సీ తెలిపారు. కొమరోలులోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ఎరువుల దుకాణ యజమానులకు, డీలర్లకు గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ఆధార్‌కార్డులతో పాటు ఎరువుల డీలర్ల వద్ద సూచనల మేరకు ఎరువులను కొనుగోలు చేయాలని తెలిపారు. రైతులు ఎరువులను కొనుగోలు చేశాక తప్పనిసరిగా బిల్లు, రసీదును పొందాలన్నారు. ఎరువుల దుకాణ యజమానులకు మిషన్లను ఎలా వినియోగించాలో శిక్షణ ఇచ్చారు.



ఈ పాస్ యంత్రాలతో శిక్షణ ఇస్తున్న ఏవో మెర్సీ

రామన్న కతువ నుంచి తురిమెళ్ళ చెరువుకు నీరు వదలాలి

రిజర్వాయర్ పనులను అడ్డుకున్న రైతులు

కంభం: నిబంధనలకు విరుద్దంగా రాచర్ల మండలం చినగానిపల్లి వద్ద నిర్మిస్తున్న రామన్న కతువ వద్ద నిరుపయోగంగా నిలిచిపోయిన నీటిని తక్షణం కంభం మండలం, తురిమెళ్ల చెరువుకు వదలాలని కోరుతూ తురిమెళ్ళ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ ఆధ్వర్యంలో రైతులు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న వెస్ట్ కెనాల్, తురిమెళ్ళ రిజర్వాయర్ పనులు జరగగకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరమ్మ మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు పూర్తై ఆ ప్రాజెక్టు నుంచి కంభం చెరువుకు, తురిమెళ్ళలోని తప్పెటవాని చెరువుకు నీరు వచ్చిన తర్వాత నే అధికారులు రాచర్ల మండలం నగానిపల్లి వద్ద రామన్నకతువను నిర్మించాలన్నారు. కానీ. అందుకు విరుద్ధంగా వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాక ముందే అధికారులు రామన్న కతువను ఎలా నిర్మించారని ప్రశ్నించారు. ప్రస్తుతం తురిమెళ్ళ రిజర్వాయర్ పనులు. వివాదాస్పదమైన రామన్న కతువ పనులు రెండు పనులు చేసేది మెగా కంపెనీ వాళ్ళు అయినందున మీరే సమాధానం చెప్పాలని కోరుతూ ఆ కంపెనీకి సంబంధించిన రిజర్వాయర్ పనులు చేస్తు న్న వాహనాలను అడ్డుకున్నారు. రామన్న కతువ నిర్మించడం వలన కంభం, తురిమెళ్ళ చెరువులకు చేరవలసిన నీరు అక్కడే నిలిచిపోయి అటు రాచర్ల రైతులకు, ఇటు కంభం మండల రైతులకు ఎవరికి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు రామన్న కతువ వద్ద షట్టర్ ఏర్పాటుచేసి ప్రతి ఏడాది ఆగస్టు నుంచి నవంబర్ నెల వరకు తురిమెళ్ల చెరువుకు నీటిని వదలాలన్నారు. తురిమెళ్ళకు రావలసిన నీటిని రామన్న కతువ వద్ద నిల్వ ఉంచడం వలన ఈ ప్రాంతంలోని బోర్లన్నీ ఒట్టిపోయాయని, పొలాలు బీడులుగా వదిలేసినట్లు తెలిపారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భూములు పోయిన రైతులకు, తురిమెళ్ళ రిజర్వాయర్‌లో మునక భూముల రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. సర్పంచ్ నారిశెట్టి వీరమ్మతోపాటు ఉపసర్పంచ్ మాసిరెడ్డి, రైతు నాయకులు తోటా చంద్రయ్య, మాదా నాగేశ్వరరావు, దండు చలమ య్య. తోట రామయ్య, బెల్లంకొండ వెంకటయ్య, పుట్టా సిద్దయ్య, ఖాశిం, బడేమియా పాల్గొన్నారు.



పనులను అడ్డుకుని ప్రశ్నిస్తున్న సర్పంచ్

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

రాచర్ల : మండలంలోని పాలకవీడు పంచాయితీ పరిధిలో గల అనుమలవీడు గ్రామంలో నూతనంగా నిర్మించిన పోలేరమ్మ ఆలయానికి మాజీ ఎమ్మెల్యే పిడత ల సాయికల్పనారెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల పోలేరమ్మ ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా పిడతల అభిషేక్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయికల్పన పోలేరమ్మకు వస్త్రాలు సమర్పించారు. ఆమె వెంట వైసీపీ నాయకులు షేక్ బురుజుల గఫూర్, పాలుగుళ్ళ నారాయణరెడ్డి, పిడతల రవికుమార్‌రెడ్డి, పిడతల భాస్కర్‌రెడ్డి, పిడత ల గురువారెడ్డి ఉన్నారు.

మొక్కలు నాటిన సర్పంచ్ వీరమ్మ

కంభం: పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి సంరక్షించాలని తురిమె ళ్ళ సర్పంచ్ నారిశెట్టి వీరమ్మ తెలిపారు. గురువారం ఆమె తురిమెళ్ళలోని రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటిన వారు సంరక్షించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

గిద్దలూరు : ముండ్లపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థుల చేత పర్యావరణ పరిరక్షణ కోసం ఎలాంటి రసాయనిక పదార్థాలు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకుండా కేవలం మట్టితో 500 విగ్రహాలను తయారు చేయించారు. వీటిని హెచ్‌ఎం గిరిధరశర్మ, ఉపాధ్యాయులు జి.రంగయ్య, సుబ్రమణ్యం, రాములు, తదితరులు విద్యార్థుల చేత మట్టి విగ్రహాలు తయారు చేయించి గురువారం గ్రామంలో తిరిగి ఇంటింటికి వెళ్లి ఉచితంగా పంపిణీ చేశారు.

కొమరోలు మండలంలో...

మట్టి వినాయక ప్రతిమలను ప్రతి ఒక్కరూ పూజించాలని ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం పాఠశాల కరస్పాండెంట్ బి.నారాయణరెడ్డి తెలిపారు. కొమరోలు పట్టణంలోని ఎస్‌బీఎన్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులచే తయా రు చేయించిన 200 మట్టి వినాయక ప్రతిమలను కరస్పాండెంట్ నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను నివారించాలని, వాటి ద్వారా కాలుష్యానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. అందరూ మట్టి విగ్రహాలను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల బంద్

గిద్దలూరు టౌన్ : కర్నూలులో విద్యార్థిని మృతిచెందిన ఘటనలో విద్యార్థి సంఘాల దాడులకు నిరసనగా గురువారం ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ పాటించాయి. గిద్దలూరు ప్రాంతంలో ఏపీటీసీఏ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గిద్దలూరులోని ప్రైవేటు విద్యాసంస్థలు, జూనియర్ డిగ్రీ కళాశాల యజమానులు, పారామెడికల్, డీఎడ్, బీఈడీ కళాశాలల యాజమాన్యం ర్యాలీ గాంధీ బొమ్మ సెంటర్ నుంచి పొట్టిశ్రీరాములు సెంటర్ మీదుగా రాచర్ల గేటు సెంటర్ చేరుకుని అక్కడ ఉపాధ్యాయులు మానవహారంగా ఏర్పడ్డారు. ఏపీటీసీఏ అధ్యక్షుడు గర్రె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్య రక్షణకు, వారి ఆస్తులు, వాహనాలు, ఉపాధ్యాయ, ఉపాధ్యేతర సిబ్బంది రక్షణకు చట్టాన్ని రూపొందించాలని, దాడులకు పాల్పడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు పి.స్వరూపారెడ్డి, ఏపీటీసీఏ జిల్లా కార్యదర్శి పేర్ల పరమేశ్వర్ రెడ్డి, గిద్దలూరు జోన్ కోశాధికారి షేక్ అచ్చుకట్ల ఖాజావలి, సభ్యులు డి.రమేష్‌రెడ్డి, డి.బ్రహ్మానందరెడ్డి, జి.వెంకటరామిరెడ్డి, డి.నాగేశ్వర్ రెడ్డి, కె.రామిరెడ్డి, జి.రంగస్వామిరెడ్డి, విజయ రామరాజు, గణేష్, చంద్రశేఖర్, పి.వి.సుబ్బారెడ్డి, ఎం.ఎన్.రెడ్డి, శ్రీనివాసులు, గీతాంజలి సుబ్బారెడ్డి, వివిధ కళాశాలల యజమానులు సి.హెచ్.రమణారెడ్డి, కొండారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జీవనజ్యోతి సుబ్బారెడ్డి, రాజు పారామెడికల్ శివశంకర్, విష్ణువర్ధన్‌రెడ్డి, యన్నం శ్రీనివాస రెడ్డి, రీడ్స్ స్వచ్ఛంధ సంస్థ డైరెక్టర్ సత్యభూపాల్‌రెడ్డి, రిటైర్డ్ ఎంఇఒ బలరామిరెడ్డి, ఎస్. ప్రభాకర్‌శాస్త్రి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఏపీటీసీఏ సభ్యులు

కంభం మండలంలో...

కర్నూలు పట్టణం, కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి ప్రీతిభాయి ఆత్మహత్య సందర్భంగా ఆయా పాఠశాల యాజమాన్యంపై ఎస్‌ఎఫ్ఐ ఇతర అనుబంధ సంస్థల వారు దాడిచేసి తీవ్రంగా గాయపరచినందుకు నిరసనగా గురువారం కంభం పట్టణంలోని అన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు కందులాపురం సెంటర్లో మానవహారం నిర్వహించారు. ప్రైవేటు విద్యాపంస్థలకు ప్రత్యేక చట్టం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని, కర్నూలులోని కట్టమంచి రామలింగారెడ్డి పాఠశాలలో జరిగిన విధంగా మరలా పునరావృతం కాకుండా చేసి ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రత్యేక భద్రతను ఏర్పాటు చేయమని కోరారు. అనంతరం వారు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జితేంద్రకు, ఎంఈవోకు, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై అహరోన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన ర్యాలీలో కంభం పట్టణంలోని వాసవీ విద్యాసంస్థల వైస్‌చైర్మన్ గోళ్ళ సుబ్బరత్నం (బాబు), ఆల్ఫా పాఠశాల ప్రిన్సిపాల్ రితిష్ నాయర్, కంభం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ రావూరి జనార్దన్‌రావు, సీఎల్‌ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ గుప్తా, ఇంకా పలు ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు, ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

రాచర్ల మండలంలో...

కర్నూలులో ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకులు శ్రీనివాసరెడ్డి, పుల్లయ్యపై దాడి చేసిన సందర్భంగా మండలంలోని ప్రైవేటు పాఠశాలలను గురువారం మూసివేసి నిరసన తెలిపారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పాఠశాలల యజమానులు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే శుభాకాంక్షలు

గిద్దలూరు : గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో వినాయక చవితి శుభాకాంక్షలు తెలి పారు. చేసే ప్రతి మంచి కార్యక్రమం విజయవంతంగా జరగాలని, ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం

గిద్దలూరు : ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల ముస్లిం మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఏనుగుల పద్మావతి మాట్లాడుతూ ఈ తీర్పు వలన చాలా మంది ముస్లిం మహిళలు నిరాశ్రయులు కాకుండా కాపాడినట్లయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ మహిళా నాయకులు షేక్ హుస్సేనాబేగం, షేక్ నూర్జహాన్, షేక్ బషీరూన్, షేక్ రసూల్‌బీ, షేక్ షర్మిల తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- వివేకం
వెంకటేశ్వర	- లై
నటరాజ్	- జయ జానకి నాయక

డీలర్లు లేని చౌక ధరల దుకాణాలు

- జిల్లాలో 480 దుకాణాలు పొదుపు మహిళలకు...
- మార్కాపురం డివిజన్‌లో 67 చోట్ల వారే
- మహిళల పేర్లతో డీలర్లుగా బినామీలు

మార్కాపురం టౌన్: రేషన్ బియ్యం, ఇతర సరుకులను పేదలకు అందించే చౌకధరల దుకాణాలు వివిధ కారణాలతో ఖాళీ అయిన తరువాత భర్తీ కావటం లేదు. ఈ క్రమంలో జిల్లాలో 480 దుకాణాల్లో ఉన్న ఖాళీలకు డీలర్లను నియమించకుండా ఆయా షాపులను పొదుపు సంఘాలకు కేటాయించి వారి ద్వారా అమ్మకాలు జరిపే ఏర్పాట్లను రెవెన్యూ అధికారులు చేపట్టారు. కానీ, కొత్త వారిని ఎంపిక చేయటంలో గ్రామాల్లో ఎదురవుతున్న రాజకీయ వత్తిడి కారణంగానే డీలర్ల నియామకాల జోలికి అధికారులు వెళ్లటం లేదని తెలుస్తోంది. ఖాళీల విషయాన్ని అధికారుల వద్ద ప్రస్తావిస్తే ఎక్కడా ఇబ్బందులు లేకుండా పొదుపు మహిళల ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుంది కదా అని చెబుతున్నారు. కానీ, పొదుపు సంఘాల పేరుతో రికార్డుల్లో షాపులు ఉంటున్నప్పటికీ గ్రామాల్లో దుకాణాలు మాత్రం కొందరి చేతుల్లో ఉంచుకుని బినామీలుగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో వివిధ కారణాలతో ఖాళీ ఏర్పడిన దుకాణాలను పరిశీలిస్తే ఒంగోలు రెవెన్యూ డివిజన్‌లో 298, కందుకూరు డివిజన్‌లో 115, మార్కాపురం డివిజన్‌లో 67 దుకాణాలు ఉన్నాయి. మొత్తం 480 దుకాణాలకు తాత్కాలికంగా పొదుపు సంఘాల మహిళలను నియమించినట్లు రెవెన్యూ అధికారులు తమ నివేదికల్లో చూపుతున్నారు. మార్కాపురం డివిజన్‌లోని 12 మండలాల్లో అర్ధవీడు మినహా మిగిలిన 11 మండలాల్లో ఖాళీలు ఉన్నాయి. బేస్తవారిపేటలో 1, కంభం మండలంలో 4, దోర్నాల మండలంలో 9, గిద్దలూరు మండలంలో 3, కొమరోలు మండలంలో 1, మార్కాపురం మండలంలో 10, పెద్దారవీడు మండలంలో 4, పుల్లలచెరువు మండలంలో 6, రాచర్ల మండలంలో 1, త్రిపురాంతకం మండలంలో అత్యధికంగా 21, ఎర్రగొండపాలెం మండలంలో 8 చొప్పున మొత్తం 67 షాపులకు డీలర్లు లేకపోవటంతో ఆయా షాపులకు పొదుపు సంఘాల మహిళలను తాత్కాలికంగా కేటాయించి సరుకులు పంపిణీ చేయిస్తున్నారు. అయితే గ్రామాలలో ఏర్పడిన రాజకీయాల కారణంగా మహిళ పేరుతో ఉన్న దుకాణాలను అనధికారికంగా బినామీ వ్యక్తులు డీలర్లుగా వ్యవహరిస్తున్నారు.

డివిజన్ పరిధిలో చౌకధరల దుకాణాల డీలర్లను ఎంపిక చేసే బాధ్యత ఆర్డీవోపై ఉంది. డీలర్ల భర్తీ కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు ప్రయత్నించినప్పటికీ రాజకీయ ఒత్తిళ్లతో ఇబ్బందులు ఎదురవుతాయనే కారణంగా వాటి విషయాన్ని పట్టించుకోవటం లేదు. ఫైగా కొన్ని చోట్ల డీలర్లను తొలగించి కొత్త వారిని నియమించుకోవాలని భావించిన తరుణంలో ఆయా దుకాణాలపై ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు దాడులు చేసి తేడాలను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ కేసులు కూడా త్వరితగతిన తేలకపోవటంతో పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. గతంలో ఒక షాపు డీలరుపై కేసు నమోదు అయి సస్పెండ్ చేస్తే పక్క షాపు డీలరుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పేవారు. కానీ, బయోమెట్రిక్ విధానం వచ్చిన తరువాత ప్రతి షాపునకు ఒకరు తప్పనిసరిగా డీలరుగా ఉండాలనే కారణంతో పొదుపు మహిళలను ఖాళీగా ఉన్న అన్ని షాపులకు నియమించినట్లు అధికారులు చెబుతున్నారు. త్వరితగతిన అన్ని షాపులకు రెగ్యులర్ డీలర్లను నియమించేందుకు చర్యలు తీసుకుని ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చక్రపాణిరెడ్డిపై దాడి అమానుషం

గిద్దలూరు టౌన్ : నంద్యాలలో గురువారం వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిపై టీడీపీకి చెందిన అభిరుచి మధు దాడికి పాల్పడడం అమానుషమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఐ.వి.రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో జరిగిన పోలింగ్ తీరును గమనించి వైసీపీ గెలుస్తుందన్న ఉద్దేశంతో తట్టుకోలేక టీడీపీ నాయకులు భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సి.హెచ్.రంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి విజయభాస్కరరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు పల్లె పాల్‌ప్రతాప్, జిల్లా ఐటి ప్రధాన కార్యదర్శి చల్లా అశోక్‌రెడ్డి, వైసీపీ నాయకులు కమలపాటి వెంకటేశ్వర్లు, చక్కర బాలనాగిరెడ్డి, యనపగుడ్ల పీరయ్య, బండారు నిర్మలాదేవి, స్వర్ణ వెంకటరెడ్డి, బొప్పూరి మత్తయ్య, షేక్ నబీ పాల్గొన్నారు.

అనుమలవీడును పంచాయతీగా ఏర్పాటు చేయాలి

రాచర్ల : మండలంలోని పాలకవీడు పంచాయతీ పరిధిలో అతిపెద్ద గ్రామమైన అనుమలవీడు గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని మండల మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ వల్లాటి మహబూబ్‌పీరా జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం అందచేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రిటీష్ కాలం నుంచి పాలకవీడు పంచాయతీగా ఉన్నప్పటికీ దాని పరిధిలో అనుమలవీడు, ఓబులరెడ్డిపల్లి, శీలంవెంకటాంపల్లి గ్రామాలు ఉన్నాయి. అయితే జనాభా పరంగా అనుమలవీడు గ్రామం పెద్దగా ఉండడమే కాకుండా దాదాపు 600 కుటుంబాలు, 1600 ఓట్లు కలిగి ఉందన్నారు. దీంతో అనుమలవీడు గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని తెలిపారు.

ప్రమాదకరంగా మారిన బోరు గుంతలు

మండలంలో 150 గుంతలు ఉన్నట్లు గుర్తింపు

రాచర్ల : బోరు గుంతల్లో పడి చిన్నారులు మృతిచెందుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో బోరు గుంతలను పూడ్చాలని ప్రభుత్వ యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో మండలంలో రెవెన్యూ యంత్రాంగంలో కదలిక వచ్చింది. గత రెండుమూడు సంవత్సరాల నుంచి భూగర్భజలాలు అడుగంటి పోవడంతో రైతులు తమ పంటలను సాగు చేసుకునేందుకు, కాపాడుకునేందుకు యథేచ్ఛగా బోర్లను వేశారు. ఇటు రెవెన్యూ, అటు విద్యుత్‌శాఖ అధికారుల అనుమతులు లేకుండానే వేల సంఖ్యల్లో బోర్లను వేయడం జరిగింది. ఈ క్రమంలో కేవలం 20 శాతం మాత్రమే బోర్లను నీరు రాగా మిగతా 80 శాతం నీరు పడకపోవడంతో నిర్లక్ష్యంగా వాటిని అలానే వదిలివేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బోరు గుంతలను పూడ్చాలని ఆదేశాలు రావడంతో అధికారులు కదిలారు. ఈ క్రమంలో చినగానిపల్లెలో 30, చోళ్లవీడులో 12, రాచర్లలో 15, ఆకవీడులో 23, యడవల్లిలో 9, గుడిమెట్ట 12, అనుమలవీడు 4, సోమిదేవిపల్లి 2, అనంపల్లె 6, జెపిచెరువు 23, కాలువపల్లె 15 బోరు గుంతలు ఉన్నట్లు వీఆర్వోలు గుర్తించారు. దీంతో వీఆర్వోలు, వీఆర్‌ఏల సహాయంతో గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. అయితే గ్రామాలలో ఇంకా బోరు గుంతలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ కోన చెన్నకేశవులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం లో బోరు గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, రేపటి లోపు అన్ని బోరు గుంతలను పూడ్చి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



బోరు గుంతపై అడ్డుగా పెట్టిన రాళ్లు

ప్రమాదకర పరిశ్రమల్లో గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల్లో గట్టి భద్రతా ఏర్పాట్లతో పాటు నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో గురువారం జిల్లా విపత్తు బృంద సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కర్మాగారాల సంచాలకులు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పరిశ్రమల్లో అన్ని జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా జిల్లా కర్మాగారాల ఉప చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో మూడు అపాయకర రసాయనాలు కలిగిన కర్మాగారాలు గుర్తించడం జరిగిందని, అందులో భగీరథ కెమికల్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇంటి రాఘవ పెట్రో కెమ్ ప్రైవేటు లిమిటెడ్, టీ మెక్ క్లోరేట్స్ లిమిటెడ్ పరిశ్రమలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. భగీరథ కెమికల్స్‌లో అక్రిలోనైట్రిల్ అనే అపాయకర రసాయనం 20 మెట్రిక్ టన్నుల పరిమితికి 50 మెట్రిక్ టన్నులు ఉంటుందని, ఇంటి రాఘవ పెట్రో కెమ్‌లో 15 మెట్రిక్ టన్నుల బల్క్ ఎల్‌పీజీ పరిమితికి గాను 65 మెట్రిక్ టన్నులు, టీ మెక్ క్లోరేట్స్ లిమిటెడ్‌లో సోడియం క్లోరేట్ క్రిస్టల్స్ 25 మెట్రిక్ టన్నుల పరిమితికి గాను 200 మెట్రిక్ టన్నులు ఉంటుందని తెలిపారు. మూడు పరిశ్రమల్లో ఆన్‌సైట్ ప్రణాళిక సిద్ధంగా ఉందని, భద్రతా ఆడిట్‌లు చేశామని, మాక్ డ్రిల్ నిర్వహించామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. భగీరథ కెమికల్స్‌లో 2011లో ఒక సారి, 2017లో మరోసారి ప్రమాదం జరిగిందని, సోడియం మిథాక్సైడ్ వల్ల రెండవ సారి ప్రమాదం జరిగిందని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ పరిమితులకు మించి నిల్వలు ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు. ప్రమాదం ఉన్నపుడు తనిఖీలు ఏడాదికి ఒకసారి కాకుండా ఇంకా తనిఖీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు సార్లు భగీరథ కెమిక్స్‌లో ప్రమాదాలు జరిగినందున దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇకపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ మూడు పరిశ్రమలను మరోసారి తనిఖీ చేసి మాక్‌డ్రిల్ నిర్వహించాలన్నారు. మరో 15 రోజుల్లో జరిగే సమావేశానికి ఆ పరిశ్రమల్లో గుర్తించిన వివరాలను తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ సమీక్షించేందుకు కమిటీలోని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్, అగ్నిమాపక అధికారి, డీఎస్పీ, ఐటీసీఎల్ ప్రతినిధులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ఆఫ్‌సైట్ ఎమర్జెన్సీ ప్రణాళిక రూపొందించేందుకు కేంద్రం పర్యావరణ మంత్రిత్వ శాఖ సంచాలకులకు లేఖను సిద్ధం చేయాలని ఆదేశించారు. భగీరథ కెమికల్స్‌లో మే 20న గాయపడి మృతి చెందిన వ్యక్తికి పరిహారం ఇచ్చారా అని కలెక్టర్ ప్రశ్నించారు.

సంబంధిత అధికారి మెడికల్ బిల్లుతో పాటు రూ.15 లక్షలు నష్టపరిహారం చెల్లించారని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉదయరాణి, ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుబ్బరాజు, డీఎంహెచ్‌వో డాక్టర్ యాస్మిన్, అగ్నిమాపక సహాయ అధికారి వీరభద్రరావు, ప్రజారోగ్యశాఖ ఈఈ రామ్మోహన్, ఎంపీఎ గోపీనాయక్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాసరావు, కర్మాగారాల ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, అనధికార సభ్యులు బి.వి.సుబ్రహ్మణ్యం, వినోద్‌చంద్ర బోస్, శేఖర్ రంగనాథం, మోహన్‌బాబు, హరిబాబు, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కంభం: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి కందులాపురం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన స్వామిరెడ్డి (40) అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. భార్య పనులకు వెళుతూ కుటుంబాన్ని పోషిస్తున్నది. మృతునికి భార్య, కుమారుడు ఉన్నాడు. కంభం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఏఈవోలకు ఏవోలుగా పదోన్నతులు

గుంటూరు, ఆంధ్రజ్యోతి: గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జోన్‌లోని వ్యవసాయశాఖలో పని చేస్తున్న ఏఈవోలకు ఏవోలుగా పదోన్నతులు కల్పిస్తూ ఆ శాఖ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ గురువారం రాత్రి ఆదేశాలు ఇచ్చారు. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం తంగెడలో పని చేస్తున్న కాసరగడ్డ రామమ్మకు పదోన్నతి కల్పించి వలేటివారిపాలెం మండల వ్యవసాయశాఖాధికారిగా నియమించారు. గుంటూరు జిల్లా మాచవరం మండలం మల్లవోలులో పని చేస్తున్న ఎం.అరుణను హనుమంతునిపాడు మండలం వ్యవసాయశాఖాధికారిగా, పెదకాకానిలో పనిచేస్తున్న చిర్రావూరు సత్యానందంను తర్లుబాడు మండల వ్యవసాయశాఖాధికారిగా, ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెంలో పనిచేస్తున్న మునగపాటి చంద్రశేఖర్‌ను అర్ధవీడు మండల వ్యవసాయశాఖాధికారిగా నియమించారు.. వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో పని చేస్తున్న వేమూరి రమేష్‌బాబును యర్రగొండపాలెం ఏవోగా నియమించారు. ఒంగోలు ఏడీ పరిధిలోని గోనుగుంటలో పనిచేస్తున్న పి.సుమతిని డీడీ కార్యాలయానికి బదిలీ చేశారు. చీరాలలో పనిచేస్తున్న ఎం.సరితను ఒంగోలు భూసార పరీక్షా కేంద్రానికి బదిలీ చేశారు. నెల్లూరు ఏడీ కార్యాలయంలో పని చేస్తున్న పి.శ్రీధర్‌రెడ్డిని మద్దిపాడు ఏవోగా నియమించారు. పదోన్నతులు పొందిన వారు వెంటనే ఆయా కేంద్రాల్లో బాధ్యతలు స్వీకరించాలని గుంటూరు నుంచి కమిషనర్ హరి జవహర్‌లాల్ స్పష్టం చేశారు.

గూడ్స్ ఢీకొని వివాహితకు తీవ్రగాయాలు

గిద్దలూరు : పట్టణంలోని పాములపల్లి రైల్వేగేటు వద్ద గురువారం సాయంత్రం పట్టాలు దాటుతున్న నల్లబోతుల సైదమ్మ అనే వివాహితను గూడ్స్‌రైలు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికంగా ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో గుంటూరుకు తరలించారు. గూడ్స్ రైలు వస్తుండగా గమనించకుండా పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

న్యాయవాదుల సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన

అద్దంకిటౌన్ : న్యాయవాదుల సవరణ చట్టం-2017కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం అద్దంకి కోర్టు సమీపంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యడవల్లి రమేష్ మాట్లాడుతు నూతన చట్టం వల్ల న్యాయవాదుల స్వాతంత్రం దెబ్బతింటుందన్నారు. 2012 సంవత్సరంలోపు ఉన్న కేసులు అన్నింటిని విచారణ చేసి ముగించేయాలని తీర్పును వ్యతిరేకిస్తున్నామని, జనాభా పెరుగుదలను అనుసరించి కోర్టులను, న్యాయమూర్తులను పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బడుగు రూపేష్, యర్రమోతు రమేష్, వి.అంజిరెడ్డి, ఉదయభాస్కర్, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, మహ్మద్‌రఫీ, నాగిరెడ్డి, రాంబాబు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

హైస్కూలుకు ప్రింటర్ వితరణ

సంతమాగులూరు: సంతమాగులూరు జడ్పీ హైస్కూలుకు నర్సరావుపేటకు చెందిన గ్రానైట్ వ్యాపారి రాజా గురువారం రూ.17వేల విలువగల ప్రింటర్‌ను గురువారం బహూకరించారు. హెచ్ఎం శాంతకుమారి, ఉపాధ్యాయుడు పుల్లారావు పాల్గొన్నారు.

రైతువారి కుంటలు పూడ్చిన వారిపై చర్యలు : ఏపీడీ

బల్లికురవ: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా లక్షలు వెచ్చించి రైతువారి కుంటలను ఏర్పాటు చేసిందని, బిల్లులు పొందిన వెంటనే వాటిని పూడ్చివేయడం సరైన పద్ధతి కాదని డ్వామా ఏపీడీ రమేష్‌బాబు పేర్కొన్నారు. గురువారం బల్లికురవ ప్ర జాపరిషత్ కార్యాలయం వద్ద ఉపాధి హామి సామాజిక తనిఖీ సభ జరిగింది. కొ న్ని గ్రామాల్లో రైతులే రైతు వారి కుంటలను పూడ్చినట్లు తనిఖీలో వెల్లడి కాగా దీనిపై ఏపీడీ మాట్లాడుతూ వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులకు సంబంధించిన గడ్డపారలు అందలేదని కూలీలు ఇచ్చిన ఫిర్యాదును సభలో వెల్లడించారు. కూలీలకు రావాల్సిన నగదు కూడా రాలేదని తనిఖీ బృందాలు ప్రజావేదిక దృష్టికి తెచ్చాయి. కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామ్‌ప్రసాద్, ఎస్ ఆర్‌పీ రవి, ఏపీవో మురళీ పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

బల్లికురవ: పొదుపు సంఘాల మహిళలు డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటరావు కోరారు. గురువారం బల్లికురవలో మండల మహిళా సమాఖ్య సమావేశం జరిగింది. సమావేశంలో ఏపీఎం సుబ్బారావు, మండల సమాఖ్య అధ్యక్షరాలు సువార్త తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్‌కు ముందస్తు సహాయం అందజేత

బల్లికురవ: కొమ్మినేనివారిపాలెంకు చెందిన ఎస్.చెన్నయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆపరేషన్ కోసం ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి ముందస్తుగా రూ.85 వేల చెక్కును పంపించారు. గురువారం చెన్నయ్యకు గ్రామానికి చెందిన డీసీ వైస్ ఛైర్మన్ వెల్లలచెరువు ఆదిశేషయ్య, సొసైటీ అధ్యక్షుడు చింతల శ్రీనివాసరావు చెక్కును అందజేశారు. ఏల్చూరి లక్ష్మీనారాయణ, చింతల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

వేటపాలెం: వివిధ కార్పొరేషన్‌ల ద్వారా అందిస్తున్న రుణాలను లబ్ధిదారులు సద్వినియోగపర్చుకోవాలని ఎంపీపీ తిరుమలాదేవి కోరారు. గురువారం వేటపాలెం మండల పరిషత్ సమావేశం హాల్లో కాపు కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఈవోఆర్‌డీ, సర్పంచ్ లేళ్ల శ్రీధర్, కర్పూరపు రమాదేవి పాల్గొన్నారు.

మూడు బైకుల ఢీ- ఒకరికి తీవ్రగాయాలు

చీరాలటౌన్ : వేగంగా పోతున్న మూడు బైకులు పరస్పరం ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన వేటపాలెం మండలపరిషత్ కార్యాలయం ముందు గురువారం ఉదయం జరిగింది. ఒంగోలు పాతపాడుకు చెందిన ఎం.రవి బైకుపై పాపాయిపాలెంకు వెళుతుండగా ఎదురుగా ఒక బైక్, తన పక్కనే మరో వస్తూ ఢీకొన్నాయి. దీంతో రవి కిందపడితలకు తీవ్ర గాయమైంది. మిగతా వారికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రుడిని 108 వాహనంలో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

రుణాల మంజూరుకు కమిటీసభ్యుల సంతకాలెందుకు? : ఎంపీపీ

చీరాలఅర్బన్ : కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు కమిటీ సభ్యులతో సంతకాలు పెట్టించుకురావాలని అధికారులు, బ్యాంకర్లు దరఖాస్తుదారులకు పొరాలు ఇవ్వటం ఎంతవరకు సమంజసమని ఎంపీపీ గవిని శ్రీనివాసరావు అన్నారు. చీరాల మండల కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ దరఖాస్తుదారులను సంతకాల పేరుతో ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. తక్షణం అర్హులైన వారిని గుర్తించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో మండల కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్, టీడీపీ నాయకులు పృథ్వి ధనుంజయ, నారాయణ, శంకర్, గోపీ తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో నిలిచిన హమ్‌సఫర్ స్పెషల్‌ట్రైన్

చీరాలఅర్బన్ : చీరాల రైల్వేస్టేషన్ రెండో నెంబరు ప్లాట్‌ఫారంపై స్టాపింగ్ లేక పోయినా సాంకేతిక సమస్యల కారణంగా హమ్‌సఫర్ స్పెషల్‌ట్రైన్ చాలాసేపు నిలిచింది. దీనికి తోడు ఒకటో నెంబరు ప్లాట్‌ఫారంపై గూడ్స్‌రైలు నిలిచి ఉండటం, పలు రైళ్ళ ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు. ఒంగోలు-తెనాలి ప్యాసింజర్ గంటన్నర ఆలస్యంగా, నవజీవన్, కృష్ణాఎక్స్‌ప్రెస్‌లు ఆలస్యంగాను నడిచాయి. పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యంగా నడవటంతో ప్యాసింజర్లు మరింత లేటయ్యాయి. దీంతో ప్రయాణికులు అగచాట్లు పడాల్సి వచ్చింది.

ఆర్టీసీలో కార్గో పార్శిల్ సర్వీసు పూర్తిస్థాయిలో నిర్వహణ

చీరాలఅర్బన్ : కార్గో పార్శిల్ సర్వీస్ పూర్తిస్థాయి నిర్వహణ బాధ్యత ఇక నుంచి ఆర్టీసీదేనని, ఈ నెల 26వ తేదీ అర్ధరాత్రితో ఏఎన్ఎల్ పార్శిల్ సర్వీసు ఆపివేయటం జరుగుతుందని ప్రకాశం రీజియన్ డిప్యూటీ సీటీఎం ఎం.మురళీబాబు అన్నారు. చీరాల ఆర్టీసీ బస్టాండ్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. తదుపరి బస్టాండ్ ఆవరణలోని ట్రాఫిక్ సెల్ కార్యాలయంలో ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లుతో సమీక్షా సమావేశం నిర్వహించి పలు అంశాలపై పలు సూచనలు చేశారు. ఇక కార్గో పార్శిల్‌సర్వీసు ద్వారా డిపో ఆదాయాన్ని పెంచేందుకు, ఆర్టీసీ సంస్థ ఆర్థికంగా బలోపేతం చేసేందుకు డిపో అధికారులు, సిబ్బంది సమన్వయంతో సమష్టిగా కృషి చేయాలన్నారు. ఆర్టీసీని లాభాలబాటలో నడపటమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ విధులను సమయపాలన పాటిస్తూ అంకితభావంతో నిర్వహించాలని ఆయన చెప్పారు. సమావేశంలో డిపో మేనేజర్ డి.శ్రీనివాసరెడ్డి, టీఐ ధనలక్ష్మిర కంట్రోలర్స్, సూపర్‌వైజర్లు తదితర ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

అద్దంకిలో పెరిగిన భిక్షాటన!

- చంటి పిల్లలతో వాలిపోతున్న పలువురు మహిళలు
- వీధివీధినా దర్శనమిస్తున్న యాచకులు



బస్టాండ్‌లో భిక్షాటన చేస్తున్న మహిళలు

అద్దంకి: అద్దంకి పట్టణంలో ఇటీవల కాలంలో భిక్షాటన పెరిగిపోయింది. ఏ వీధిలో చూసినా పలువురు మహిళలు చంటి పిల్లలను చంకలో పెట్టుకుని భిక్షాటన చేస్తున్నారు. దీంతో పట్టణవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పనిచేయకుండా సంపాదన చేయాలన్న తలంపుతో పలువురు మహిళలు భిక్షాటనను ఎంచుకుంటున్నారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో ఈ సంఖ్య మరింత పెరిగింది. పనిలో పనిగా కొంతమంది యువతులు, మధ్య వయస్సు మహిళలు కూడా కుటుంబంలోని చంటి పిల్లలను, చిన్నారులను జోలెలో వేసుకొని వీధుల వెంట తిరుగుతున్నారు. ఉదయం ఉంచి సాయంత్రం వరకు ఇదే వ్యాపకంగా ఉంటున్నారు. చంటి పిల్ల పాలకు డబ్బులు లేవంటూ ప్రాధేయపడుతున్నారు. పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు బంగ్లా రోడ్డు, మెయిన్ రోడ్డు, భవానీసెంటర్‌లలో యాచిక మహిళలు ఎక్కువగా తారసపడుతున్నారు. గతంలో శివారు కాలనీల మహిళలు మాత్రమే యాచకులుగా ఉంటుండగా ప్రస్తుతం పలు గ్రామాల ఉంచి కూడా పేద మహిళలు ఈ వృత్తిని ఎంచుకొని ప్రతిరోజు ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఉంటున్నారు. ఇక దేవాలయాల వద్ద అయితే భక్తులు గుడిలో నుంచి బయటకు వచ్చేరాకముందే చిన్నారులు మొదలు వృద్ధుల వరకు చుట్టుముడుతున్నారు. శింగరకొండ దేవాలయం వద్ద పదుల సంఖ్యలో యాచకులు తయారయ్యారు. అదే సమయంలో పట్టణంలోని పాత శివాలయం,సాయిబాబా గుడి, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున యాచకులు దర్శనమిస్తున్నారు. నలుగురైదుగురు కలిసి ఉంటే వెంటనే భిక్షాటకులు వాలిపోయి విసిగిస్తుండటంతో పలువురు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కుటుంబ పోషణ సరిగ్గా లేని వృద్ధులు, అనాధలు యాచకులుగా మారడంలో అర్థముంది కాని పనిచేసే శక్తి ఉన్న యువతులు, మహిళలు కూడా ఇదే వృత్తిగా ఎంచుకోవడం పట్ల సమాజంలో వారి పట్ల యావగింపు కలుగుతోంది. మరికొందరైతే కొత్తగా దేవాలయాల నిర్మాణాలు, అన్నదానాల కోసమంటూ రశీదు పుస్తకాలు తీసుకొని ఇంటింటికి తిరిగి వసూళ్లకు పాల్పడుతుండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. చోరీలకు పాల్పడే వ్యక్తులు కూడా పగటి సమయంలో ఇలా తిరుగుతుంటారన్న అనుమానాలు కూడా పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

లారీ బోల్తా

అద్దంకిటౌన్ : రోడ్డు పనులకు సంబంధించిన యంత్రాన్ని లారీలో తీసుకుపోతుండగా అద్దంకి రామ్‌నగర్‌లోని పెట్రోల్ బంకు సమీపంలో పొలంలోకి వెళ్లేందుకు మలుపు వద్ద గురువారం లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు.

ఆర్వో ప్లాంట్ బహూకరణ

అద్దంకిటౌన్ : పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మనుమడు పంకజ్ పార్థు జన్మదినం సందర్భంగా గురువారం అద్దంకి మధురానగర్ సమీపంలోని సోదరి నివేదిత ఆశ్రమంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో శ్రీరామచంద్రమూర్తి ఆశ్రమానికి రూ.10 వేల విలువచేసే ఆర్వో ప్లాంట్ అందజేయగా వీరవల్లి రఘురామయ్య ప్రారంభించారు. రెండు సీలింగ్ ఫ్యానలను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు నర్రా శ్రీలక్ష్మి, వై.రమేష్‌బాబు అసిస్టెంట్ గవర్నర్ కొల్లా వెంకటరామాంజనేయులు, దివాకర్‌దత్తు, నిర్వాహకులు తదితరులు మాదవి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

చీరాల : చీరాల ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులకు గురువారం కళాశాలలో స్వచ్ఛభారతావని-నా వంతు కర్తవ్యం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం లఘునాటిక ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ సయ్యద్ కమాలుద్దీన్, శ్రీధర్‌కుమార్ పాల్గొన్నారు.

అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

చీరాలఅర్బన్ : చీరాల మున్సిపల్‌పరిధిలో అంబేద్కర్‌భవన్‌లో గురువారం బీసీ, కాపు కార్పొరేషన్‌ల ద్వారా రుణాల మంజూరు కోసం లబ్ధిదారుల ఎంపిక ఇంటర్వ్యూలు నిర్వహించారు. మైనార్టీ రుణాలకు 258మంది, ఎస్సీ రుణాలకు 127 మంది, బీసీ రుణాలకు 361మంది, కాపు కార్పొరేషన్ రుణాలకు 324మంది, ఎస్టీ రుణాలకు 864మంది దరఖాస్తు చేసుకున్నారని మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 28వ తేదీ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు.

విషజ్వరాలు విజృంభించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

- ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ సురేష్‌కుమార్

అద్దంకి: విషజ్వరాలు విజృంభించకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సురేష్‌కుమార్ సూచించారు. అద్దంకి వాసవినగర్‌లో చిన్నారి రోవిన్, శంకవరప్పాడులో 9 సంవత్సరాల చిన్నారి బిజ్జం పూజిత విషజ్వరాలతో మృతి చెందిన నేపథ్యంలో గురువారం సురేష్‌కుమార్ పరిశీలించారు. ఇరువురుచిన్నారులు మృతికి డెంగ్యూ కారణం కాదని, విష జ్వరాలకు తోడు శ్వాశ సంబంధ వ్యాధులు కారణమని తమ పరిశీలనలో తేలినట్లు తెలిపారు. అయితే శంకవరప్పాడులో విషజ్వరాలు ఎక్కువగా ఉన్నందున సిబ్బంది ద్వారా ప్రత్యేక వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా విష జ్వరాలు, డెంగ్యూ జ్వరాలపై ప్రత్యేక దృష్టి సారించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. వైద్యాధికారులు డాక్టర్ జయచందర్, డాక్టర్ అవినాష్, షాలేహ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అద్దంకి వాసవి నగర్ చిన్నారి రోవిన్ మృతికి గల కారణాలను తహసీల్దార్ బ్రహ్మయ్య, నగర పంచాయతీ కమిషనర్ నారాయణరావులు ఫోన్‌లో రోవిన్ చికిత్స పొందిన ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. విషజ్వరంతో మృతి చెందినట్లు నిర్ధారణకు వచ్చారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. వాసవి నగర్ ప్రాంతంలో ఫాగింగ్ చేపట్టారు.

27న వైసీపీ నియోజకవర్గ ప్లీనరీ : గరటయ్య

అద్దంకి: వైసీపీ ఆధ్వర్యంలో ఈ నెల 27న అద్దంకిలో జరిగే నియోజకవర్గ స్థాయి ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బాచిన చెంచు గరటయ్య కోరారు. గురువారం స్థానిక శ్రీనగర్‌లోని వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో గరటయ్య మాట్లాడుతూ 27న ఉదయం మేదరమెట్లలో వైసీపీ కార్యాలయాన్ని ఎంపీ వైవీ.సుబ్బారెడ్డి ప్రారంభిస్తారన్నారు. అనంతరం శింగరకొండలో సీసీరోడ్డును ప్రారంభిస్తారని తెలిపారు. శింగరకొండలో ప్రత్యేక పూజలు అనంతరం 3 గంటలకు ర్యాలీగా బయలుదేరి అద్దంకికి ప్లీనరీ సమావేశానికి చేరుకుంటారన్నారు. నంద్యాలలో మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిపై హత్యాయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నాయకులు జ్యోతి హనుమంతరావు, మద్దినేని గోపి, ప్రసాద్, వెంకటరావు, నాగూర్‌వలి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

అద్దంకి: అద్దంకి నియోజకవర్గంలోని ఏడుగురికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీలను ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, కరణం వెంకటేష్‌లు గురువారం ఒంగోలులోని తమ నివాసంలో అందజేశారు. పంగులూరు మండలం రామకూరుకు చెందిన చిరుమామిళ్ల సాయిబాబాకు రూ.2.50 లక్షలు, వెంపరాలకు చెందిన మాదాల శ్రీనివాసరావుకు రూ.75 వేలు, గోవాడకు చెందిన పుట్టా స్వాములుకు రూ.15వేల చెక్కులు అందజేశారు. ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం రేణింగవరం గ్రామానికి చెందిన కాటూరి పాపారావుకు రూ2,50,200, వీర్ల శారదకు రూ.2,50,200, కొమ్మినేనివారిపాలెంకు చెందిన నెరుకుల చెన్నయ్యకు రూ.85 వేలు, చెన్నుపల్లికి చెందిన షేక్ రజియాకు రూ1,09,000 ఎల్‌వోసీ పత్రాలను వారు అందజేశారు.

బీసీ కార్పొరేషన్ రుణాల కోసం 289 మంది హాజరు

అద్దంకిటౌన్ : అద్దంకి నగర పంచాయతీ కార్యాలయం వద్ద సబ్సిడీ రుణాలకు సంబంధించిన లబ్ధిదారులు ఎంపిక ప్రక్రియ గురువారం జరిగింది. బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి 38 యూనిట్‌లకు గాను 289 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని కమిషనర్ నారాయణరావు తెలిపారు. కాపు కార్పొరేషన్ కు సంబంధించి 48 యూనిట్‌లకు గాను 83 మంది వచ్చారన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ పరిమి దయామణి, వైస్ ఛైర్మన్ చిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి రూరల్: అద్దంకి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కరి అరుణ ఆధ్వర్యంలో కార్పొరేషన్ రుణాల కోసం అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమాద్రినాయుడు, కమిటీ సభ్యులు ఎంపీటీసీ ఇస్తర్ల వెంపటేశ్వర్లు, సర్పంచ్‌లు కాలువ వకీల, గరికల యాకోబు తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు లేని చౌక ధరల దుకాణాలు

- జిల్లాలో 480 దుకాణాలు పొదుపు మహిళలకు...
- మార్కాపురం డివిజన్‌లో 67 చోట్ల వారే
- మహిళల పేర్లతో డీలర్లుగా బినామీలు

మార్కాపురం టౌన్: రేషన్ బియ్యం, ఇతర సరుకులను పేదలకు అందించే చౌకధరల దుకాణాలు వివిధ కారణాలతో ఖాళీ అయిన తరువాత భర్తీ కావటం లేదు. ఈ క్రమంలో జిల్లాలో 480 దుకాణాల్లో ఉన్న ఖాళీలకు డీలర్లను నియమించకుండా ఆయా షాపులను పొదుపు సంఘాలకు కేటాయించి వారి ద్వారా అమ్మకాలు జరిపే ఏర్పాట్లను రెవెన్యూ అధికారులు చేపట్టారు. కానీ, కొత్త వారిని ఎంపిక చేయటంలో గ్రామాల్లో ఎదురవుతున్న రాజకీయ వత్తిడి కారణంగానే డీలర్ల నియామకాల జోలికి అధికారులు వెళ్లటం లేదని తెలుస్తోంది. ఖాళీల విషయాన్ని అధికారుల వద్ద ప్రస్తావిస్తే ఎక్కడా ఇబ్బందులు లేకుండా పొదుపు మహిళల ద్వారా సరుకులు పంపిణీ జరుగుతుంది కదా అని చెబుతున్నారు. కానీ, పొదుపు సంఘాల పేరుతో రికార్డుల్లో షాపులు ఉంటున్నప్పటికీ గ్రామాల్లో దుకాణాలు మాత్రం కొందరి చేతుల్లో ఉంచుకుని బినామీలుగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో వివిధ కారణాలతో ఖాళీ ఏర్పడిన దుకాణాలను పరిశీలిస్తే ఒంగోలు రెవెన్యూ డివిజన్‌లో 298, కందుకూరు డివిజన్‌లో 115, మార్కాపురం డివిజన్‌లో 67 దుకాణాలు ఉన్నాయి. మొత్తం 480 దుకాణాలకు తాత్కాలికంగా పొదుపు సంఘాల మహిళలను నియమించినట్లు రెవెన్యూ అధికారులు తమ నివేదికల్లో చూపుతున్నారు. మార్కాపురం డివిజన్‌లోని 12 మండలాల్లో అర్ధవీడు మినహా మిగిలిన 11 మండలాల్లో ఖాళీలు ఉన్నాయి. బేస్తవారిపేటలో 1, కంభం మండలంలో 4, దోర్నాల మండలంలో 9, గిద్దలూరు మండలంలో 3, కొమరోలు మండలంలో 1, మార్కాపురం మండలంలో 10, పెద్దారవీడు మండలంలో 4, పుల్లలచెరువు మండలంలో 6, రాచర్ల మండలంలో 1, త్రిపురాంతకం మండలంలో అత్యధికంగా 21, ఎర్రగొండపాలెం మండలంలో 8 చొప్పున మొత్తం 67 షాపులకు డీలర్లు లేకపోవటంతో ఆయా షాపులకు పొదుపు సంఘాల మహిళలను తాత్కాలికంగా కేటాయించి సరుకులు పంపిణీ చేయిస్తున్నారు. అయితే గ్రామాలలో ఏర్పడిన రాజకీయాల కారణంగా మహిళ పేరుతో ఉన్న దుకాణాలను అనధికారికంగా బినామీ వ్యక్తులు డీలర్లుగా వ్యవహరిస్తున్నారు.

డివిజన్ పరిధిలో చౌకధరల దుకాణాల డీలర్లను ఎంపిక చేసే బాధ్యత ఆర్డీవోపై ఉంది. డీలర్ల భర్తీ కార్యక్రమాన్ని నిర్వహించాలని వారు ప్రయత్నించినప్పటికీ రాజకీయ ఒతిళ్లతో ఇబ్బందులు ఎదురవుతాయనే కారణంగా వాటి విషయాన్ని పట్టించుకోవటం లేదు. పైగా కొన్ని చోట్ల డీలర్లను తొలగించి కొత్త వారిని నియమించుకోవాలని భావించిన తరుణంలో ఆయా దుకాణాలపై ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు దాడులు చేసి తేడాలను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ కేసులు కూడా త్వరితగతిన తేలకపోవటంతో పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. గతంలో ఒక షాపు డీలరుపై కేసు నమోదు అయి సస్పెండ్ చేస్తే పక్క షాపు డీలరుకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పజెప్పేవారు. కానీ, బయోమెట్రిక్ విధానం వచ్చిన తరువాత ప్రతి షాపునకు ఒకరు తప్పనిసరిగా డీలరుగా ఉండాలనే కారణంతో పొదుపు మహిళలను ఖాళీగా ఉన్న అన్ని షాపులకు నియమించినట్లు అధికారులు చెబుతున్నారు. త్వరితగతిన అన్ని షాపులకు రెగ్యులర్ డీలర్లను నియమించేందుకు చర్యలు తీసుకుని ప్రజా పంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చక్రపాణిరెడ్డిపై దాడి అమానుషం

గిద్దలూరు టౌన్ : నంద్యాలలో గురువారం వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డిపై టీడీపీకి చెందిన అభిరుచి మధు దాడికి పాల్పడడం అమానుషమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఐ.వి.రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాలలో జరిగిన పోలింగ్ తీరును గమనించి వైసీపీ గెలుస్తుందన్న ఉద్దేశంతో తట్టుకోలేక టీడీపీ నాయకులు భౌతిక దాడులకు దిగడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సి.హెచ్.రంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు పల్లె పాల్‌ప్రతాప్, జిల్లా ఐటి ప్రధాన కార్యదర్శి చల్లా అశోక్‌రెడ్డి, వైసీపీ నాయకులు కమలపాటి వెంకటేశ్వర్లు, చక్కర బాలనాగిరెడ్డి, యనపగండ్ల పీరయ్య, బండారు నిర్మలా దేవి, స్వర్ణ వెంకటరెడ్డి, బొప్పూరి మత్తయ్య, షేక్ నబీ పాల్గొన్నారు.

అనుమలవీడును పంచాయతీగా ఏర్పాటు చేయాలి

రాచర్ల : మండలంలోని పాలకవీడు పంచాయతీ పరిధిలో అతిపెద్ద గ్రామమైన అనుమలవీడు గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని మండల మాజీ కోఆప్షన్ మెంబర్ షేక్ పల్నాటి మహబూబ్‌పీరా జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం అందచేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రిటీష్ కాలం నుంచి పాలకవీడు పంచాయతీగా ఉన్నప్పటికీ దాని పరిధిలో అనుమలవీడు, ఓబులరెడ్డిపల్లి, శీలంవెంకటాంపల్లి గ్రామాలు ఉన్నాయి. అయితే జనాభా పరంగా అనుమలవీడు గ్రామం పెద్దగా ఉండడమే కాకుండా దాదాపు 600 కుటుంబాలు, 1600 ఓట్లు కలిగి ఉందన్నారు. దీంతో అనుమలవీడు గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని తెలిపారు.

ప్రమాదకరంగా మారిన బోరు గుంతలు

మండలంలో 150 గుంతలు ఉన్నట్లు గుర్తింపు

రాచర్ల : బోరు గుంతల్లో పడి చిన్నారులు మృతిచెందుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో బోరు గుంతలను పూడ్చాలని ప్రభుత్వ యంత్రాంగం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో మండలంలో రెవెన్యూ యంత్రాంగంలో కదలిక వచ్చింది. గత రెండుమూడు సంవత్సరాల నుంచి భూగర్భజలాలు అడుగంటి పోవడంతో రైతులు తమ పంటలను సాగు చేసుకునేందుకు, కాపాడుకునేందుకు యథేచ్ఛగా బోర్లను వేశారు. ఇటు రెవెన్యూ, అటు విద్యుత్‌శాఖ అధికారుల అనుమతులు లేకుండానే వేల సంఖ్యలో బోర్లను వేయడం జరిగింది. ఈ క్రమంలో కేవలం 20 శాతం మాత్రమే బోర్లను నీరు రాగా మిగతా 80 శాతం నీరు పడకపోవడంతో నిర్లక్ష్యంగా వాటిని అలానే వదిలివేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బోరు గుంతలను పూడ్చాలని ఆదేశాలు రావడంతో అధికారులు కదిలారు. ఈ క్రమంలో చినగానిపల్లెలో 30, చోళ్ళవీడులో 12, రాచర్లలో 15, ఆకవీడులో 23, యడవల్లిలో 9, గుడిమెట్ట 12, అనుమలవీడు 4, సోమిదేవిపల్లి 2, అనంపల్లె 6, జెపిచెరువు 23, కాలువపల్లె 15 బోరు గుంతలు ఉన్నట్లు వీఆర్వోలు గుర్తించారు. దీంతో వీఆర్వోలు, వీఆర్‌ఏల సహాయంతో గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టారు. అయితే గ్రామాలలో ఇంకా బోరు గుంతలు ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దార్ కోన చెన్నకేశవులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామం లో బోరు గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, రేపటి లోపు అన్ని బోరు గుంతలను పూడ్చి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.



బోరు గుంతపై అడ్డుగా పెట్టిన రాళ్లు

ప్రమాదకర పరిశ్రమల్లో గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలోని ప్రమాదకర పరిశ్రమల్లో గట్టి భద్రతా ఏర్పాట్లతో పాటు నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో గురువారం జిల్లా విపత్తు బృంద సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. కర్మాగారాల సంచాలకులు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పరిశ్రమల్లో అన్ని జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా జిల్లా కర్మాగారాల ఉప చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో మూడు అపాయకర రసాయనాలు కలిగిన కర్మాగారాలు గుర్తించడం జరిగిందని, అందులో భగీరథ కెమికల్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇంటి రాఘవ పెట్రో కెమ్ ప్రైవేటు లిమిటెడ్, టీ మెక్ క్లోరేట్స్ లిమిటెడ్ పరిశ్రమలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. భగీరథ కెమికల్స్‌లో అక్రిల్‌నైట్రెల్ అనే అపాయకర రసాయనం 20 మెట్రిక్ టన్నుల పరిమితికి 50 మెట్రిక్ టన్నులు ఉంటుందని, ఇంటి రాఘవ పెట్రో కెమ్‌లో 15 మెట్రిక్ టన్నుల బల్క్ ఎల్‌పీజీ పరిమితికి గాను 65 మెట్రిక్ టన్నులు, టీ మెక్ క్లోరేట్స్ లిమిటెడ్‌లో సోడియం క్లోరేట్ క్రిస్టల్స్ 25 మెట్రిక్ టన్నుల పరిమితికి గాను 200 మెట్రిక్ టన్నులు ఉంటుందని తెలిపా రు. మూడు పరిశ్రమల్లో ఆన్‌సైట్ ప్రణాళిక సిద్ధంగా ఉందని, భద్రతా ఆడిట్‌లు చేశామని, మాక్ డ్రిల్ నిర్వహించామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. భగీరథ కెమికల్స్‌లో 2011లో ఒక సారి, 2017లో మరోసారి ప్రమాదం జరిగిందని, సోడియం మిథాక్సైడ్ వల్ల రెండవ సారి ప్రమాదం జరిగిందని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడుతూ పరిమితులకు మించి నిల్వలు ఎందుకు పెట్టుకున్నారని ప్రశ్నించారు. ప్రమాదం ఉన్నపుడు తనిఖీలు ఏడాదికి ఒకసారి కాకుండా ఇంకా తనిఖీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు సార్లు భగీరథ కెమిక్స్‌లో ప్రమాదాలు జరిగినందున దానిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇకపై ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ మూడు పరిశ్రమలను మరోసారి తనిఖీ చేసి మాక్‌డ్రిల్ నిర్వహించాలన్నారు. మరో 15 రోజుల్లో జరిగే సమావేశానికి ఆ పరిశ్రమల్లో గుర్తించిన వివరాలను తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ సమీక్షించేందుకు కమిటీలోని డిప్యూటీ చీఫ్ ఇనస్పెక్టర్, ఇన్‌స్పెక్టర్, అగ్రిమాపక అధికారి, డీఎస్పీ, ఐఓసీఎల్ ప్రతినిధులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా ఆఫ్‌సెట్ ఎమర్జెన్సీ ప్రణాళిక రూపొందించేందుకు కేంద్రం పర్యావరణ మంత్రిత్వ శాఖ సంచాలకులకు లేఖను సిద్ధం చేయాలని అదేశించారు. భగీరథ కెమికల్స్‌లో మే 20న గాయపడి మృతి చెందిన వ్యక్తికి పరిహారం ఇచ్చారా అని కలెక్టర్ పశ్నించారు.

సంబంధిత అధికారి మెడికల్ బిల్లుతో పాటు రూ.15 లక్షలు నష్టపరిహా రం చెల్లించారని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో అదనపు ఏఎస్పీ ఉదయరాణి, ఒంగోలు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుబ్బరాజు, డీఎంహెచ్‌వో డాక్టర్ యాస్మిన్, అగ్నిమాపక సహాయ అధికారి వీరభద్రరావు, ప్రజారోగ్యశాఖ ఈఈ రామ్మోహన్, ఎంవీఐ గోపీనాయక్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శ్రీనివాసరావు, కర్మాగారాల ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, అనధికార సభ్యులు బి.వి.సుబ్రహ్మణ్యం, వినోద్‌చంద్రబోస్, శేఖర్ రంగనాథం, మోహన్‌బాబు, హరిబాబు, కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

కంభం: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి కందులాపురం గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన స్వామిరెడ్డి (40) అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉంటున్నాడు. భార్య పనులకు వెళుతూ కుటుంబాన్ని పోషిస్తున్నది. మృతునికి భార్య, కుమారుడు ఉన్నాడు. కంభం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఏఈవోలకు ఏవోలుగా పదోన్నతులు

గుంటూరు, ఆంధ్రజ్యోతి: గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జోన్‌లోని వ్యవసాయశాఖలో పని చేస్తున్న ఏఈవోలకు ఏవోలుగా పదోన్నతులు కల్పిస్తూ ఆ శాఖ రాష్ట్ర కమిషనర్ డాక్టర్ హరి జవహర్‌లాల్ గురువారం రాత్రి ఆదేశాలు ఇచ్చారు. గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం తంగెడలో పని చేస్తున్న కాసరగడ్డ రామమ్మకు పదోన్నతి కల్పించి వలేటివారిపాలెం మండల వ్యవసాయశాఖాధికారిగా నియమించారు. గుంటూరు జిల్లా మాచవరం మండలం మల్లవోలులో పని చేస్తున్న ఎం.అరుణను హనుమంతునిపాడు మండలం వ్యవసాయశాఖాధికారిగా, పెదకాకానిలో పనిచేస్తున్న చిర్రావూరు సత్యానందంను తర్లుబాడు మండల వ్యవసాయశాఖాధికారిగా, ప్రత్తిపాడు మండలం పాతమల్లాయపాలెంలో పనిచేస్తున్న మునగపాటి చంద్రశేఖర్‌ను అర్ధవీడు మండలం వ్యవసాయశాఖాధికారిగా నియమించారు.. వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడులో పని చేస్తున్న వేమూరి రమేష్‌బాబును యర్రగొండపాలెం ఏవోగా నియమించారు. ఒంగోలు ఏడీ పరిధిలోని

గోనుగుంటలో పనిచేస్తున్న పి.సుమతిని డీడీ కార్యాలయానికి బదిలీ చేశారు. చీరాలలో పనిచేస్తున్న ఎం.సరితను ఒంగోలు భూసార పరీక్షా కేంద్రానికి బదిలీ చేశారు. నెల్లూరు ఏడీ కార్యాలయంలో పని చేస్తున్న పి.శ్రీధర్‌రెడ్డిని మద్రిపూడి ఏవోగా నియమించారు. పదోన్నతులు పొందిన వారు వెంటనే ఆయా కేంద్రాల్లో బాధ్యతలు స్వీకరించాలని గుంటూరు నుంచి కమిషనర్ హరి జవహర్‌లాల్ స్పష్టం చేశారు.

గూడ్స్ ఢీకొని వివాహితకు తీవ్రగాయాలు

గిద్దలూరు : పట్టణంలోని పాములపల్లి రైల్వేగేటు వద్ద గురువారం సాయంత్రం పట్టాలు దాటుతున్న నల్లబోతుల సైదమ్మ అనే వివాహితను గూడ్స్‌రైలు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికంగా ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో గుంటూరుకు తరలించారు. గూడ్స్ రైలు వస్తుండగా గమనించకుండా పట్టాలు దాటుతుండగా ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు.

జిల్లాలో 8.9మి.మీ. వర్షపాతం

ఒంగోలు కలెక్టరేట్: జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గురువారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 8.9 మీ.మీ. వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కారంచేడు మండలంలో 45.0 మి.మీ. వర్షపాతం నమోదు కాగా, అత్యల్పంగా కొమరోలు మండలంలో 2.2. మి.మీ. నమోదైంది. ఇంకొల్లులో 44.2 మీ.మీ., చీరాలలో 39.4, వేటపాలెంలో 36.4, అద్దంకిలో 31.2, కందుకూరులో 22.4, వలేటివారిపాలెంలో 21.4, చినగంజాంలో 19.0మీ.మీ., వర్షపాతం నమోదైంది. అలాగే, పీసీపల్లిలో 19.0, మార్టూరులో 16.8, లింగసముద్రంలో 16.2, తాళ్ళూరులో 16.2, గుడ్లూరులో 15.0, సింగరాయకొండలో 15.0, యద్దనపూడిలో 13.0, హనుమంతునిపాడులో 11.8, జరుగుమల్లిలో 10.6, సంతనూతలపాడులో 10.4 మి.మీ. వర్షం కురిసింది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఒంగోలు క్రైం: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం రిమ్స్ ఆవరణలో జరిగింది. సుమారు 45 సంవత్సరాల వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. వన్‌టౌన్ ఎస్సై దేవకుమార్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడురోజులు బ్యాంకుల మూత

ఏటీఎంలలో నగదు పెట్టకపోతే ఇక్కట్లే!

ఒంగోలు, ఆంధ్రజ్యోతి: మరోసారి బ్యాంకులకు వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి. ఈనెల 25 నుంచి 27 వరకు బ్యాంకులు మూత పడనున్నాయి. 25న వినాయకచవితి పర్వదినం కాగా, 26న నాల్గవ శనివారం, 27న ఆదివారం కావడంతో వరుసగా సెలవులు వచ్చాయి. దీంతో ఖాతాదారులు ఇక్కట్లు పడే పరిస్థితి కలగనుంది. బ్యాంకర్ల నిర్లక్ష్యం వల్ల సెలవు రోజుల్లో ఏటీఎం కేంద్రాలలో నగదు నిల్వ సక్రమంగా ఉండక ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నెలలో 12 నుంచి 15వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రాగా, ఆ సమయంలోను బ్యాంకర్లు అలాగే వ్యవహరించారు. ఒంగోలు నగరంలో 80 వరకు వివిధ బ్యాంకులకు చెందిన ఏటీఎం కేంద్రాలు ఉండగా అందులో పదినుంచి 15 కేంద్రాలలో కూడా నగదు నిల్వలు ఉండడంలేదు. ఇతర ప్రాంతాలలోను ఇలాంటి పరిస్థితి ఉంటున్నది. ఖాతాదారులు అధికంగా ఉండే ప్రధాన బ్యాంకుల ఏటీఎం కేంద్రాలలో అవసరమేర నగదును ఎప్పటికప్పుడు ఉంచడంలో చేస్తున్న నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి ఏర్పడుతున్నది. ఈసారి వరుస సెలవుల సమయంలోనైనా బ్యాంకర్లు తగు చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

విద్యార్థి గణన 31వరకు పొడిగింపు

ఒంగోలు విద్య: జిల్లాలో బడి బయట ఉన్న పిల్లల సంఖ్యను నిర్ధారించేందుకు చేపట్టిన విద్యార్థి గణనను ప్రభుత్వం ఈనెల 31వరకు పొడిగించినట్లు సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు అధికారి ఎంవీ.సుధాకర్ తెలిపారు. విద్యార్థి గణన ప్రగతిని సమీక్షించేందుకు గురువారం స్థానిక ఎస్ఎస్ఏ జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో ఒంగోలు డివిజన్ సీఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, ఆపరేటర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 31 లోపు విద్యార్థి గణనను నూరుశాతం పూర్తిచేసి జిల్లాను రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో అభ్యసన ఫలితాలు, అధ్యయనానికి సంబంధించిన వివరాలతో సీఆర్పీలు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో ఏఎస్‌వో ఎం.నాగేశ్వరరావు, వి.సత్యసాగర్ తదితరులు పాల్గొన్నారు.

టీచర్ల జీతాల సమస్య పరిష్కారం

ఒంగోలు విద్య: జిల్లాలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో కొత్త పాఠశాలలు కోరుకొని పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతాల సమస్య పరిషారమైందని జిల్లా విద్యాశాఖాధికారి బి.వి జయభాస్కర్ తెలిపారు. కొత్తగా పాఠశాలలకు కేటాయించిన పోస్టుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలంటే ఆయాపాఠశాలల తాజా కేడర్ స్ట్రెంత్‌ను డి.ఇఓ నిర్ధారించాలి. జీతాల చెల్లింపు సమస్య రాకుండా ఉ ండేందుకు కొత్త కేడర్ స్ట్రెంత్ వివరాలను గురువారం జిల్లా ఖజానాదికారి కార్యాలయంలో సమర్పించినట్లు విజయభాస్కర్ తెలిపారు.

పాఠశాలల గ్యాస్ కనెక్షన్లలో జిల్లా రెండో స్థానం

ఒంగోలు విద్య: పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లు సరఫరాలో రాష్ట్రంలో మన జిల్లా ద్వితీయ స్థానంలో ఉందని డీఈవో బి.విజయబాస్కర్ తెలిపారు. పశ్చిమగోదారి జిల్లా ప్రథమ స్థానంలో ఉండగా, మనజిల్లా తరువాతి స్థానంలో నిలిచింది. జిల్లాలో మొత్తం 3315 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు, సిలిండర్లు సరఫరా గురువారంతో పూర్తయిందని ఆయన తెలిపారు. వీటి కొనుగోలుకు వ్యయంచేసిన మొత్తాలను ప్రభుత్వం పాఠశాల గ్రాంటుతో కలిపి పాఠశాలల ఎస్ఎంసీ ఖాతాలకు జమచేస్తుందని విజయభాస్కర్ తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు రూ.ఆరు వేలు చొప్పున, ఉన్నతపాఠశాలకు రూ.ఎనిమిది వేలు చొప్పున జమ చేస్తారని ఆయన తెలిపారు.

ఆర్ఐల రీ కౌన్సెలింగ్

ఒంగోలు కలెక్టరేట్: రెవెన్యూ శాఖలో పనిచేస్తూ పదోన్నతులు పొందిన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లకు రీ కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. గురువారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మీ, డిఆర్వో డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ రాజ్యలక్ష్మీలు ఏపీఆర్ఎస్ఏ సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు.

బుధవారం రాత్రి నిర్వహించిన కౌన్సెలింగ్‌పై తీవ్ర విమర్శలు రావడంతో దానిని రద్దు చేసి గురువారం సాయంత్రం రీ కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్‌లు ఇచ్చారు. జిల్లాలో 39 మంది జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతులు పొందారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేఎల్ నరసింహరావు, కార్యదర్శి ఆర్‌వీఎస్ కృష్ణమోహన్, ఇతర సభ్యుల సమక్షంలో ఈ బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్నచోట్ల 12 మందికి రెవెన్యూ ఇనస్పెక్టర్లుగా పోస్టింగ్‌లు ఇచ్చారు. మిగిలిన 27 మందికి సీనియర్ అసిస్టెంట్లుగా నియమించారు. కౌన్సెలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించి పదోన్నతులు పొందినవారు కోరినచోట నియమించడం పట్ల ఏపీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడు కేఎల్ నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు డానియేలు, ఊతకోలు శ్రీనివాసులు, పదోన్నతులు పొందిన ఆర్ఐలు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,సమావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19 మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వృత్తిపట్ల అంకిత భావంతో పనిచేయాలి

● **కానిస్టేబేళ్ళ శిక్షణ ప్రారంభంలో ఐజీ సంజయ్**

ఒంగోలు క్రైం : పోలీసు శాఖలో పనిచేసే ప్రతి కానిస్టేబులు వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేయాలని పోలీసు శాఖ శిక్షణ ఐజీ ఎన్.సంజయ్ పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక పోలీసుశిక్షణా కళాశాలలో 672 మంది స్టైఫండరీ కానిస్టేబుళ్ళకు శిక్షణ ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ జి.రామాంజనేయులు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఐజీ మాట్లాడారు. పోలీసు శాఖలో కానిస్టేబుల్ ముఖ్యమైన పాత్ర పోషించాలని సమయస్ఫూర్తి, ధైర్యసాహసం అవసరమన్నారు. శిక్షణ పొందిన తరువాత ఆత్మస్థైర్యంతో కానిస్టేబుల్‌గా పనిచేసి పోలీసు శాఖకు మంచిపేరు తేవాలన్నారు. ఎస్పీ భూసారపు సత్యఏసుబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్ళు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. నూతనంగా కానిస్టేబుళ్ళకు ఈలెర్నింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయడంజరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.డిల్లీ, జిల్లా అదనపు ఎస్పీ ఎబిటిఎస్ ఉదయరాణి, ఎ.ఆర్. అదనపు ఎస్పీ శివారెడ్డి, ఒంగోలు టౌన్ డీఎస్పీ జి.శ్రీనివాసరావు, కళాశాల సిబ్బంది వై.వీరాజంనేయరెడ్డి, సుబ్బన్న, మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ఐజీ సంజయ్, పక్కన ఎస్పీ సత్యఏసుబాబు

కళాశాల సిబ్బందికి ఐజీ క్లాస్

వ్యక్తి పూజ చేయడానికి నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్ళకు శిక్షణ ఇవ్వవద్దని శిక్షణ ఐజి ఎన్.సంజయ్ కళాశాల సిబ్బందికి క్లాస్ పీకారు. గురువారం స్థానిక పోలీసు శిక్షణా కళాశాలలో స్టైఫండరీ కానిస్టేబుళ్ళ శిక్షణ ప్రారంభించేందుకు విచ్చేసిన ఐజి ఎన్.సంజయ్ అక్కడ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బందిపై మండిపడ్డారు. ఎవరి పాట వారు పాడి పోతున్నట్లుగా వ్యవహరించ కూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిక్షణ ప్రారంభించేదుకు విచ్చేసిన ఐజీ ఎన్.సంజయ్‌ను వైస్ ప్రిన్సిపల్ బి.డిల్లీ వేదిక మీదకు పిలుస్తుండగా మరో ఇన్‌స్పెక్టర్ కింద నుంచి కానిస్టే బుల్ వివరాలను రిపోర్టు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురిపై ఐజి అగ్రహం వ్యక్తం చేసి ఇద్దరు సీనియర్ ఆదికారులు అంత అవగాహన లేకుండా పనిచేయడం తగదన్నారు. కనీసం శిక్షణకు విచ్చేసిన కానిస్టేబుళ్ళను టోపీలు తీయమని చెప్పడం కూడా నేర్పించాలని సీరియస్ ఆయ్యారు.

ఇసుక రవాణాకు ఆటంకాలు లేకుండా చూడాలి : కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలో గుర్తించిన ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తవ్వకాలు, ఇసుక రవాణాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం సాయంత్రం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గుర్తించిన ఇసుక రీచ్‌ల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల పనులకు అవసరమైన ఇసుక ఏ మండలాలనికి ఎంత అవసరం అవుతుందో తెలుసుకొని అందుబా టులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మైన్స్ ఏడీలు రామచంద్రరావు, నరసింహారెడ్డి, ఒంగోలు ఆర్డీవో కే.శ్రీనివాసరావు, ఎఎస్పీ ఉదయరాణి తదితరులు పాల్గొన్నారు.



సూచనలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

సెప్టెంబరు 25 నాటికి ఓడీఎఫ్‌గా ప్రకటించాలి

జిల్లాలో సెప్టెంబరు 25వతేదీ నాటికి నూరుశాతం గ్రామ పంచాయతీలను బహిరంగ మలవిసర్జన లేని(ఓడిఎఫ్) గ్రామాలుగా ప్రకటించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ అదేశించారు. కలెక్టరేట్ నుంచి గురువారం రాత్రి ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్, డ్వామా అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో వందలోపు నిర్మించాల్సినవి 330 గ్రామాలున్నాయని వీటిని యుద్ధప్రాతిపదికన ఈనెలాఖరులోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 100నుంచి 200లోపు మరుగుదొడ్లు నిర్మించాల్సిన గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన వెటనే కేంద్ర ప్రభుత్వ వెబ్‌సైట్‌లో నమోదు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ సంజివరెడ్డి, డ్వామా పీడీ పోలప్ప, డిపిఓ ప్రసాద్, డిఆర్‌డీఎ పీడీ ఎంఎస్ మురళీ, జడ్పీ సిఇఓ సాయికుమారి తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు

ఒంగోలు కలెక్టరేట్ : కర్నూలులో ప్రైవేటు విద్యా సంస్థ ప్రతినిధులపై దాడి చేయడాన్ని నిరసిస్తూ ప్రైవేటు విద్యా సంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం ఒంగోలులో కదం తొక్కారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రైవేటు పాఠశాలల భద్రకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఒంగోలులో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక డీఆర్‌ఆర్‌ఎం స్కూలు నుంచి నెల్లూరు బస్టాం డు మీదుగా చర్చిసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి చర్చి సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఏపీటీసీఏ రాష్ట్ర అధ్యక్షుడు మాంటిస్సోరి ప్రకాష్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు కల్పించిన విధంగా ప్రైవేటు విద్యా సంస్థలపై దాడుల నుంచి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రైవేటు సంస్థలపై దాడులు అధికమయ్యాయన్నారు. గతంలో ప్రైవేటు వైద్యశాలలపై దాడులు జరగ్గా, ప్రభుత్వం స్పందించి ప్రత్యేక చట్టం అమలు చేసిందని ఆ విధంగా ప్రైవేటు విద్యా సంస్థలకు కూడా రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్మా జిల్లా అధ్యక్షుడు విశ్వభారతి హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు భౌతిక దాడులకు పాల్పడటం దారుణంగా ఉంద న్నారు. దాడులకు పాల్పడిన అనంతరం జిల్లా అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీసీఏ జిల్లా అధ్యక్షుడు జయకుమార్, అపుస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగార్జున సు బ్బారావు, శ్రీనివాస్ చౌదరి, వివి. రమణ, బి.శ్రీనివాసరావు, సురేష్‌బాబు, జాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రదర్శనలో పాల్గొన్న విద్యాసంస్థల యాజమాన్యాలు

మంత్రి శిద్దా వినాయకచవితి శుభాకాంక్షలు

ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్ర అటవీశాఖ మంత్రి శిద్దా రాఘవరావు రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరూ వినాయక చవితి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి కోరారు. ఒంగోలు లోక్‌సభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి సభ్యుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు మాగంట శ్రీనివాసులురెడ్డి జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

నీటి పారుదల శాఖ ఎస్‌ఈకి నోటీసులు జారీ

ఒంగోలులీగల్: చెరువు పైపులైన్‌ల పాడైపోయిన పట్టించుకోలేదని దానిపై స్వయంగా హాజరైన వివరణ ఇవ్వాలని జిల్లా నీటిపారుదల శాఖ ఎస్.ఇ. సంజీవయ్యకు, ఎఇ మర్దన్‌అలీ, పర్చూరు మండల డీఈ ప్రకార్‌రావులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.జి. ప్రియదర్శిని నోటీసులు జారీ చేశారు. పర్చూరు మండలం లోని చెరుకూరు, బూషాయపాలెం, తిక్కరాజుపాలెం ,గొల్లపాడి గ్రామాలకు చెందిన 20వేల మంది ప్రజలకు తాగునీటికి అదారంఅయిన నిర్లక్ష్యం వల్ల ఎండిపోయి. పైపులైను అద్వాన్నస్థితికి చెరుకొని ప్రజలు ఇబ్బందులు పదుతున్నారని ఆగ్రామం కొమ్మనబోయిన శ్రీనివాసులు, కొప్పోలు భరత్‌మూర్తిని కలిసి వినతి పత్రం సమర్పించారు. దీనిపై జిల్లా జడ్జి స్పందిస్తూ వచ్చేనెల 7న పైశాఖ ఇంజనీర్లు జిల్లాన్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి టి.రాజావెంకటాద్రి వద్ద స్వయంగా హాజరై తమ వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేశారు.

అండర్‌గౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి భారీగా నిధులు

ఒంగోలుకర్నూల్‌రోడ్డు:జిల్లాలో 12 నియోజకవర్గాలలో మొత్తం 170.60 కి.మీ మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.42.46 కోట్లు కేటాయింపు జరిగింది. మంజూరు జరిగిన నిధులలో మొదటిగా పంచాయతీరాజ్ అధికారులు గుర్తించిన మేజర్ పంచాయితీలకు నగరానికి, పట్టణానికి చేరువలో ఉన్న పంచాయితీలకు నిధులు కేటాయింపు జరిగాయి. మిగిలిన ప్రాంతాలలో కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణాలు జరగనున్నాయి. ప్రస్తుతం మంజూరు జరిగిన నిధులలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద 70శాతం, 14వ ఆర్థిక సంఘం నుంచి 10శాతం అలాగే సిపిఆర్ (కన్వెరెజ్) నిధుల నుంచి 20శాతం నిదులు కేటాయింపుతో వీటి నిర్మాణాలు చేపట్టాలని ఉత్తర్వులలో సూచించారు. అద్దంకి నియోజకవర్గం సంతమాగు లూరు మండలంలో ఏల్చూరుకు రూ3.75కోట్లు, చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలం కొత్తపేటకు రూ.3.75 కోట్లు, దర్శి నియోజకవర్గం దొనకొండ మండలం బాధపురానికి 2.86కోట్లు, గిద్దలూరు నియోజకవర్గం కొమరోలుకు రూ.45 కోట్లు, కందుకూరు నియోజకవర్గం గుడ్లూరుకు రూ.3కోట్లు, కనిగిరి నియోజకవర్గం సి.ఎస్.పురానికి రూ.4.50కోట్లు, ఒంగోలు నియోజకవర్గంకరవదికిరూ.3.75కోట్లు, సంతనూతలపాడుకు రూ.3.75 కోట్లు, ఎర్రగొండపాలేనికి రూ.3.75 కోట్లు మంజూరయ్యాయి.

బొజ్జగణపయ్యకు పసందైన ప్రసాదాలు

విఘ్నేశ్వరుడు భోజన ప్రియుడు.. ఆయన సుష్టుగా భుజించి అరగక యాతన పడుతున్నాడు.. అది చూసి శివుని తలపై ఉన్న చంద్రుడు నవ్వాడని, దాంతో దిష్టి తగిలి వినాయకుని పొట్ట చెక్కలయ్యిందని, అందుకు కోపించిన పార్వతిదేవి వినాయక చవితి రోజున చంద్రుని చూడరాదని శాపం ఇచ్చిందని వినాయక వ్రతకల్పంలో చెబుతారు. దీనిని బట్టి విఘ్నేశ్వరుడు ఎంత భోజన ప్రియుడో అర్థమవుతుంది. అందునా పురాణాలలో విఘ్నేశ్వరుడు చిన్న పిల్లవాడిగానే మనకు కనిపిస్తాడు. అటువంటి బాలగణపతికి ఇష్టమైన, పసందైన ప్రసాదాలను సమర్పిస్తే ఆయనకు అంతకంటే కావాల్సిందేముంది. అటువంటి గణనాధునికి వినాయకచవితి రోజున ఏయే పదార్థాలను ప్రసాదాలుగా సమర్పించాలో చూద్దాం

ఉండ్రాళ్లు

'ఉండ్రాళ్లంటే వినాయకునికి మహాప్రీతికరం. ఓ బొజ్జగణపయ్య నీ బంటు నేనయ్య ఉండ్రాళ్ల మీదికి దండు బంపు' అంటూ చిన్నా పెద్దా అందరూ ప్రార్థిస్తూ విఘ్నేశ్వరునికి ఉండ్రాళ్లను వినాయక చవితి రోజున నివేదించి మనం తినటం పరిపాటి. బియ్యపు రవ్వను ఉడికించటం ద్వారా ఉండ్రాళ్లను తయారుచేస్తారు. అందువల్ల తేలికగా జీర్ణమవుతాయి. ఇందులోని పిండిపదార్థాలు మనకు శక్తినిస్తాయి కూడా. బియ్యపు రవ్వను ప్రెషర్ కుక్కర్‌లో 10 నిమిషాలు ఉడికించి ఒక పాత్రలో తీసుకోవాలి. ఆ తర్వాత పచ్చిసెనగపప్పును తేలికగా ఉడికించుకోవాలి. ఈ రెండింటిని కలిపి అందులో ఉప్పు, నేతిలో వేయించిన జీలకర్ర వేసి చేతిలో సమానమైన ఉండలుగా తయారుచేసుకోవాలి. ఆ తర్వాత అలా తయారైన ఉండలను మళ్లీ ఒక గిన్నెలో ఉంచి కుక్కర్‌లో పెట్టి నాలుగు నిమిషాలు ఉడికించుకుంటే ఉండ్రాళ్లు తయారవుతాయి. వీటి మీద కొంచెం నెయ్యివేసుకుని, అల్లం పచ్చడితో తింటే బొజ్జగణపయ్య అయినా మనమైనా ఆహా ఏమి రుచి అనాల్సిందే..



గోక్షీరాన్నం

పిల్లలకు పరమాన్నం కంటే పరమానందం ఏముంటుంది. అందుకే గణపయ్యకు పరమాన్నం లేదా పొంగలి అంటే మహా ఇష్టం. ఈ పొంగలిని గేదె పాలకు బదులు ఆవుపాలతో తయారుచేయటం శాస్త్రరీత్యా, ఆరోగ్యరీత్యా ఎంతో శ్రేష్ఠం. దీనికి బియ్యం, పెసరపప్పు, చక్కెర, ఆవుపాలు, నీళ్లు, యాలకులు, పచ్చకర్పూరం, జీడిపప్పు, బాదంపప్పు, నెయ్యి మొదలైన పదార్థాలు అవసరం. ఇందులో యాలకులు, పచ్చకర్పూరాలను ముందుగా పొడి చేసుకోవాలి. కడిగిన బియ్యంలో పెసరపప్పు వేసి ఆవుపాలు, నీళ్లుకలిపి ఉడికించిన తర్వాత అందులో చక్కెరవేసి కలపాలి. తర్వాత యాలకులు, పచ్చకర్పూరం పొడి, నేతిలో వేయించిన జీడిపప్పు, బాదంపప్పులను కలిపితే అద్భుతమైన పరమాన్నం తయారవుతుంది. ఇందులో ఉపయోగించే పెసరపప్పు, యాలకులు, పచ్చకర్పూరం, ఆవుపాలు వంటి పదార్థాలన్నీ కూడా మన ఆరోగ్యానికి మేలు చేసేవే.





అటుకులు చిటి బెల్లం

వినాయకునికి అత్యంత ఇష్టమైన నివేదనం అటుకులు, పటిక బెల్లం(కలకండ). అందుకే 'అటుకులు కొబ్బరి పలుకులు చిటి బెల్లం, నాను బ్రాలు చెరకురసమ్ము నిటలాక్షునగ్రసుతునకు బటుతరముగ విందుచేసి' అంటు మనం వినాయక చవితి పూజలో శ్లోకాన్ని చదువుతాం. వినాయకునికి అటుకులు, కలకండతోపాటు, చెరకురసం, నానబెట్టిన బియ్యం వంటివి ఎంతో ఇష్టమైనవి. వీటిని తప్పనిసరిగా నైవేద్యంలో ఉండేవిధంగా చూసుకోవాలి. ఇక వీటితోబాటు వడపప్పు, పానకం కూడా వినాయకునికి నివేదన చేయొచ్చు.



- -ఊరూవాడా వినాయక విగ్రహాల ఏర్పాటు
- -పర్యావరణ పరిరక్షణలో యువత
- -పేపరుతో గణనాథుల తయారీ
- -డ్రైఫ్రూట్స్, రకరకాల పదార్థాలతో ప్రతిమలు

వివిధ రకాల పండ్లు

వినాయకునికి వివిధ రకాల పళ్లు నివేదన చేయటం మంచిది. ముఖ్యంగా విఘ్నేశ్వరుడు గజముఖుడు. అందువల్ల వెలగపండు తప్పనిసరిగా నివేదించాలి. దాంతోబాటు అరటిపళ్లు, జామపళ్లు వంటివాటిని కూడా సమర్పించవచ్చు. ఈ విధంగా వినాయకచవితికి పూజ తర్వాత చేసే నివేదనలు విఘ్నేశ్వరునికి ఇష్టమైనవే కాకుండా తర్వాత తిన్నపుడు మనకు కూడా ఆరోగ్యపరంగా ఎంతో మేలుచేసేవిగా మన పెద్దలు వాటిని పేర్కొన్నారు.

జిల్లాలోని ప్రతి పల్లె, పట్టణంలో వినాయక విగ్రహాలు కొలువుదీరాయి. ఏటా భాద్రపద మాసం శుక్ల చవితిని వినాయకచవితిగా జరుపుకుంటాం. వినాయక చవితి రోజు నుంచి వివిధ ప్రదేశాల్లో తొమ్మిది రోజుల వరకు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల సందర్భంగా వివిధ సాహిత్య, సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు భక్తులను అలరిస్తాయి.

వినాయక చవితిని ప్రతి ఇంటిలో జరుపుకుంటారు. పూజకు కావలసిన చిన్న వినాయక ప్రతిమలు, పత్రి అమ్మకం దార్లతో వివిధ కూడళ్లు గురువారం సాయంత్రం నుంచే రద్దీగా కనిపించాయి. పూలు, పళ్ల దుకాణాలు కూడా రద్దీగా మారాయి.

వివిధ స్వచ్ఛంద సంస్థలు శుక్రవారం ఉదయం నుంచి మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంచేవిధంగా ఏర్పాట్లు చేశాయి. ముఖ్యంగా ప్రజలలో పర్యావరణం పట్ల అవగాహన పెంచటం లక్ష్యంగా ఈ సంస్థలు వేలాది వినాయక ప్రతిమల పంపిణీని చేపట్టాయి.

వినాయకచవితి పూజను ఇంటిలో ఎవరికివారు సులభంగా చేసుకునే విధంగా వినాయక వ్రత కల్పం పుస్తకాలు లభిస్తున్నాయి. వీటిని కూడా కొన్ని సంస్థలు ఉచితంగా పంపిణీ చేస్తున్నాయి.

కొన్నేళ్లుగా క్రమం తప్పకుండా ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేలాది మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నారు. ఈ ఏడాది కూడా శుక్రవారం ఉదయం పంపిణీ చేయనున్నట్లు క్లబ్ ప్రతినిధి తాతా బదరీనాథ్ తెలిపారు. బీసీ సంఘ నాయకుడు జి.వీరభద్రాచారి ఆధ్వర్యంలో, సంతపేట సాయిబాబా మందిర కమిటీ ఆధ్వర్యంలో, ఉమెన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు ఆధ్వర్యంలో ఇలా వివిధ స్వచ్ఛంద సంస్థలు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీకి సిద్ధం చేశాయి. ఈ ఏడాది పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ తాము చేసిన ప్రచారానికి ప్రజలలో మంచి స్పందన వచ్చిందని, వివిధ పందిళ్ల వారు, అపార్టుమెంట్ల వారు తాము తయారు చేయించిన ఐదు అడుగుల మట్టి వినాయక విగ్రహాలను ఆదరించారని ఉమెన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు అధ్యక్షురాలు యం.రచన తెలిపారు. తాము 150 విగ్రహాలను తయారు చేయిస్తే అవి మొత్తం అమ్ముడుపోవటమే కాకుండా ఇంకా తయారుచేయాల్సిన పరిస్థితి చూస్తే ప్రజలలో మట్టి విగ్రహాలపట్ల ఆదరణ ఏవిధంగా పెరిగిందో అర్థమవుతోందన్నారు. నవరాత్రుల సందర్భంగా వివిధ వినాయక మండపాలను విద్యుద్దీపాలతో చక్కగా అలంకరించారు.

– ఒంగోలు కల్చరల్



సుజాతనగర్‌లో డ్రైఫ్రూట్స్ వినాయకుడు

నేడు వినాయకచవితి

-వినాయక ప్రతిమలు - పత్రి అమ్మకందార్లతో కిటకిటలాడుతున్న మార్కెట్లు



మార్కాపురంలో చిల్లర నాణేలతో వినాయకుడు



అమ్మకానికి సిద్ధంగా పత్రి, వివిధ రకాల పండ్లు



వివిధ రూపాల, వివిధ రంగుల్లో గణనాథులు

భవనాసిలో నిమజ్జనం.. తాగునీరు కలుషితం

అద్దంకి : వినాయకుని విగ్రహం ఏర్పాటు, నవరాత్రులు ఒక ఎత్తైతే.. నిమజ్జనం ఘనంగా నిర్వహించటం మరో ఎత్తు... రెండేళ్లుగా వినాయక విగ్రహాల నిమజ్జనానికి నీటి కొరత ఉన్నా.. గుండ్లకమ్మ నదిలో కొంత మేర నీరు ఉండటంతో ఏదో విధంగా నిమజ్జనం పూర్తి చేసే వారు. ఈ ఏడాది నదిలో నీరు లేకపోవటంతో నిమజ్జనం ఎక్కడ చేయాలనే ఆలోచనలో భక్తులు ఉన్నారు.

భవనాసి చెరువులో కొద్ది మేర నీరున్నా అద్దంకి పట్టణంతో పాటు పలు గ్రామాలకు ఆ నీరే ఆధారం. ఆ అరకొర నీటిలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తే కలుషితం అయ్యే అవకాశం ఉంది. గుండ్లకమ్మ రిజర్వాయర్‌లో నీరు మరింత అడుగంటి తమ్మవరం సమీపం వరకు మాత్రమే ఉన్నాయి. అక్కడకు వెళ్లి నిమజ్జనం చేయటం కూడా ఇబ్బందే. ప్రధానంగా అద్దంకి, బల్లికురవ, ముండ్లమూరు మండలాల నుంచి అత్యధిక శాతం ఏటా గుండ్లకమ్మ నదిలో నిమజ్జనం చేస్తుంటారు. ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు. గుండ్లకమ్మ బ్రిడ్జి, ఊట బావుల వద్ద మాత్రమే కొద్ది మేర నీరు ఉండడంతో అక్కడ నిమజ్జనానికి ఎక్కువ మంది సిద్ధమయ్యే పరిస్థితి ఉంది. ఊట బావుల ప్రాంతంలో నిమజ్జనం చేస్తే నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది. ప్రజలకు కలుషిత నీటిని సరఫరా చేస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో భవనాసి చెరువు, గుండ్లకమ్మ నదిలో ఎట్టి పరిస్థితుల్లో నిమజ్జనానికి అను మతించేది లేదని నగరపంచాయతీ అధికారులు ప్రకటించారు. సముద్ర తీరానికి వెళ్లాలంటే దూరంతోపాటు ఎక్కువ ఖర్చు అవుతుంది. దీంతో వినాయక విగ్రహాల నిమజ్జనం ఎక్కడ చేయాలో అర్థం కాక భక్తులు ఇబ్బంది పడుతున్నారు. వినాయక చవితి రోజు ప్రతిష్ఠించిన విగ్రహాలను మూడో రోజు అంటే ఆదివారం నుంచి నిమజ్జన కార్యక్రమాలు ప్రారంభించి అత్యధికశాతం 9వ రోజు లేదంటే 11వ రోజుతో పూర్తి చేస్తుంటారు. ఈలోపు వర్షాలు పడి గుండ్లకమ్మ నదికి భారీగా నీరు చేరితే మినహా వినాయక నిమజ్జనాలకు కష్టాలు తప్పే పరిస్థితి లేదని భక్తులు ఆందోళన చెందుతున్నారు.



గుండ్లకమ్మలో అరకొరగా నీరు

ఆ విగ్రహాలను నిమజ్జనం చేయొద్దు

నారాయణరావు, నగరపంచాయతీ కమిషనర్, అద్దంకి

భవనాసి చెరువు, గుండ్లకమ్మ నదిలో ఊట బావుల వద్ద ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాల రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయటం ద్వారా నీరు కలుషితం అయ్యే అవకాశం ఉంది. దీంతో ఆయా ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం.

వెరైటి విఘ్నేశా వందనం

'ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ ధీమహి' అంటూ మనం వినాయకుని కొలుస్తాం. ఎందుకంటే ఆయనకు ఒక దంతమే ఉండి ఏకదంతుడిగా పూజలందుకుంటున్నాడు. ఇప్పుడు ఏకదంతుడు 'ఏకో'దంతునిగా మారుతున్నాడు. అడుగడుగునా ప్రతి ఒక్కరిలో పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా యువతలో వస్తున్న ఈ మార్పు హర్షించదగినది. ఒంగోలులో ఇంజనీరింగ్ పట్టభద్రులు తయారు చేసిన 'పేపర్ వినాయకుడు'. కేవలం వినాయకుడినే కాకుండా ఆయన చుట్టూ వివిధ రకాల దేవగణాలను పేపరుతో కనులవిందుగా తయారు చేశారీ విద్యార్థులు.

సృజనాత్మకత ఉండాలేకానీ కాదేది కళకనర్హం అంటూ చదివేసిన న్యూస్ పేపర్లు, వాడేసిన గోతాలు, కొన్ని చెక్కముక్కలు తదితర వాటిని ఉపయోగించి ఎంతో కళాత్మకంగా వినాయకుని తీర్చిదిద్దారు. గోతాలలో పేపర్లను నింపి, బైండింగు వైరును ఉపయోగించి వినాయకుని పొట్ట, తొండం, కాళ్లు, చేతులు, చెవులు మొదలైన వాటిని తయారుచేశారు. చెక్కతో వినాయకుని ఆకారానికి తగినట్లుగా చట్రాన్ని తయరుచేసి దానికి ఆయా భాగాలను అందంగా బిగిస్తారు. అలా తయారైన భాగాలకు వివిధ రంగు కాగితాలను ఆయా అవయవాలకు సరిపోయేటట్లు అతికించి అందమైన వినాయకుని తయారుచేశారు. ఇందులో పర్యావరణానికి హానిచేసే ఎటువంటి పదార్థాలను వీరు ఉపయోగించలేదు. దాదాపు ఏడు అడుగుల ఎత్తున్న ఈ విగ్రహం మొత్తం పేపర్లతో తయారుచేయటం వలన కేవలం ఇద్దరు మోయగలిగినంత తేలికగా కూడా ఉంది. అన్నవరప్పాడులోని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ఇంటి సమీపంలో ఏర్పాటుచేసిన ఈ విగ్రహం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇంజనీరింగ్ పట్టభద్రులైన భరత్, గంగాధర్, గిరికొండ, ఉదయ్, నారాయణ, కృష్ణతేజలు దాదాపు 20 రోజులనుంచి ఎంతో శ్రమించి ఈ 'పేపర్ గణపతి'ని తయారుచేశారు.

ఒంగోలులోని వివిధ ప్రాంతాలలో చాక్లెట్ వినాయకుడు, సబ్బులతో వినాయకుడు, సుజాతనగర్‌లో 100కిలోల డ్రైఫ్రూట్స్‌తో, జక్రయ్య హాస్పిటల్ సెంటర్‌లో ఇగ్లూలతో, రంగారాయుడు చెరువు వద్ద ఇసుకతో సైకత వినాయకుడు ఈ విధంగా వివిధ రకాల వెరైటి వినాయకుళ్లు ఈ ఏడాది కనువిందు చేయనున్నారు.

– ఒంగోలు కల్చరల్

నిమజ్జనానికి నీటి గండం

- పశ్చిమ ప్రాంతంలో అధిక సమస్య
- సముద్రతీరానికి పెరగనున్న రద్దీ

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : జిల్లాలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు ప్రజానీకానికే కాక దేవుడికి ప్రతికూలంగానే ఉన్నాయి. ప్రత్యేకించి అన్ని కార్యక్రమాలకు విఘ్నాలు కలుగకుండా చేసే విఘ్నేశ్వరునికి ప్రస్తుత వాతావరణ పరిస్థితి ప్రతికూలంగా ఉంది. వినాయక చవితి వేడుకలు అనంతరం విఘ్నేశ్వరుని విగ్రహాల నిమజ్జనాలకు నీటి గండం ఏర్పడింది. అత్యధిక ప్రాంతాలలో కనీస స్థాయిల్లో కూడా నీరు లేదు. పశ్చిమలో ఈ పరిస్థితి అధికంగా ఉంది.

జిల్లాలో వినాయక చవితి వేడుకలు పెద్ద ఎత్తునే జరుగుతాయి. అన్ని గ్రామాల్లోనూ భారీ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి వేడుకలను నిర్వహిస్తారు. ఇక పట్టణాలు, మండల కేంద్రాలు, కాస్తంత పెద్ద స్థాయి గ్రామాల్లో వీధికి ఒకటి, పేటకు పది దర్శనమిస్తుంటాయి. ఇంచుమించు పదివేల విగ్రహాల వరకు ఏర్పాటు చేస్తారు. అలా ఈ ఏడాది కూడా విగ్రహాల ఏర్పాటుకు స్థానికంగా ఎక్కడిక్కడే భక్తులు, వివిధ సంస్థల వారు సన్నాహాలలో ఉన్నారు. ఈసారి నిర్వాహకులకు నిమజ్జనాలు ఎలా అన్న ప్రశ్న వేధిస్తోంది. సాధారణంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే విగ్రహాల వద్ద వినాయక చవితి పండుగ రోజునే కాకుండా ఆ తర్వాత మూడు నుంచి 15 రోజుల పాటు పూజలు నిర్వహించిన అనంతరం దగ్గరలోని నీటి వనరులలో నిమజ్జనం చేస్తారు. సాదారణంగా జిల్లాలో సముద్రతీర ప్రాంతానికి చెందిన గ్రామాల వారు సముద్రంలో నిమజ్జనాలు అధికంగా చేస్తారు. ఇతర ప్రాంతాల వారు ఆయా ప్రాంతాలలో చేస్తారు. అందులో గుండ్లకమ్మ, పాలేరు, ముసి, మన్నేరు వంటి నదులు, వాగులు, కంభం చెరువు, సాగర్ కాలువలు ప్రధానమైనవి. గిద్దలూరు, కంభం ప్రాంతాల వారు కంభం చెరువులో భారీగా నిమజ్జనాలు చేస్తుంటారు. మార్కాపురం, వైపాలెం ప్రాంతాల వారు స్థానికంగా ఉండే పెద్ద చెరువులతో పాటు గుండ్లకమ్మ, సాగర్ కాలువల్లో చేస్తారు. కొంత మంది శ్రీశైలం కూడా వెళ్తుంటారు. దర్శి, పొదిలి ప్రాంతాల వారు గుండ్లకమ్మ, ముసి, స్థానిక చెరువులలో చేస్తుండగా కనిగిరి, పామూరు ప్రాంతాల వారు గొల్లపల్లి రిజర్వాయర్, పాలేరులలో కందుకూరుకు పశ్చిమ ప్రాంతం అలాగే కొండపి ప్రాంతాల వారు పాలేరు, ముసి, మన్నేరులతో పాటు స్థానికంగా ఉండే చెరువుల లో చేస్తారు. చీమకుర్తి ప్రాంతాల వారు సాగర్ కాలువల్లోనవా, అద్దంకి వారు భవనాశి చెరువు, గుండ్లకమ్మ, సాగర్ కాలువల్లో చేస్తుంటారు. పర్చూరు, ఇంకొల్లు ప్రాంతం వారు స్థానిక వనరులలోనే ఎక్కువ చేస్తారు. చీరాల, ఒంగోలు ప్రాంతాలతో పాటు కందుకూరు తూర్పు ప్రాంతం వారు సముద్రంలో నిమజ్జనం చేస్తుంటారు.

వినాయక చవితికి జిల్లాలో మంచి వర్షాలు పడి వాగులు, వంకలలో, చెరువులలో పుష్కలంగా నీరు ఉంటుంది. సాగర్ కాలువల్లోనూ నిమ్మజ్జనాలకు పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఈ ఏడాది భారీ వర్షాలు లేవు. ఈ నెలలో ఒక మోస్తారు వర్షం కురిసిన్నా ఇంకా కొన్ని ప్రాంతాల్లో లోటు ఉంది. ఈ నేపథ్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనం ఏలా అన్నది పెద్ద సమస్యగా మారింది. వినాయక చవితి పర్వదినం శుక్రవారం కాగా ఈనెలాఖరులోపుగానే ఎక్కువ నిమజ్జనాలు ఉంటాయి. ఈ లోపు భారీ వర్షాలు కురిసి ఆయా నీటి వనరుల్లోకి నీరు రావడం అంటే కష్టం కావచ్చు. ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాల కోసం వివిధ ప్రాంతాల వారు పరిశీలిస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో కంభంలో చెరువులో సాధారణంగా నిమజ్జనాలు చేసే వారంతా రాచర్ల మండలంలో నిర్మాణంలో ఉన్న రామన్న కత్తువ రిజర్వాయర్ వైపు చూస్తుండగా కనిగిరి, మార్కాపురం, వైపాలెం ప్రాంతాల వారు ఇటీవల వర్షాలకు కొద్దిపాటి నీరు వచ్చిన చెరువులు, చెక్‌డ్యామ్‌ల వద్ద నిమజ్జనం చేసే అవకాశం ఉంది. ఇతర ప్రాంతాల్లో ఒకే చోట ఎక్కువ మంది చేయకుండా ఎక్కడ నీటి వనరులు ఉంటే అక్కడ ఆ పరిసర ప్రాంతాల గ్రామాల వారు నిమజ్జనాలకు పరిశీలిస్తున్నారు.

జిల్లాలో నెలకొన్న నీటి కొరత పరిస్థితితో ఈసారి సముద్రానికి నిమజ్జనానికి వినాయక విగ్రహాలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాధారణంగా సముద్రానికి 25నుంచి 35 కి.మీ. దూరంలోపు గ్రామాల వారు తెస్తుంటారు. అలాంటిది ఈసారి 50నుంచి 60 కి.మీ. దూరం ఉండే ప్రాంతాల వారు కూడా సముద్రానికే తమ గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను తెచ్చే అవకాశం ఉంది. గతం కన్నా ఈ విడత సముద్రత ఈర ప్రాంతంలో రద్దీ పెరగనుంది. ప్రధానంగా కొత్తపట్నం, వాడరేవు, కనపర్తి, పాకల, కరేడు, రామాయపట్నం, ఈతముక్కల తదితర తీర ప్రాంత గ్రామాల వద్ద ఈ రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉంది.



గతేదాడి నిమజ్జనంలో విగ్రహాలు మునగని వైనం

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between __________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;

BANK PO/ CLERKS EXAM SPECIAL

b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (EoIs) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. **When Asset Quality Review (AQR) exercisew as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d	4) b	7) b	12) a	17) a	22) d
2) b	5) c	8) c	13) d	18) b	23) d
3) c	6) d	9) a	14) b	19) b	24) b
		10) a	15) c	20) b	25) c
		11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్స్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అస్సాం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అస్సాం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	20) డి	27) ఎ	34) సి
1) డి	7) ఎ	14) సి	21) బి	28) సి	35) సి
2) సి	8) బి	15) బి	22) ఎ	29) బి	36) డి
3) బి	9) ఎ	16) ఎ	23) డి	30) సి	37) డి
4) సి	10) బి	17) బి	24) సి	31) సి	38) సి
5) బి	11) ఎ	18) డి	25) సి	32) డి	39) ఎ
6) ఎ	12) సి	19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఎ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

రుణాల ఎంపికకు 531 మంది హాజరు

త్రిపురాంతకం: ప్రభుత్వం నుంచి వివిధ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపికలు జరిగాయి. ఎంపీడీవో కె.మాణిక్యరావు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపికకు మొత్తం 531 మంది హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు. బీసీ కార్పొరేషన్‌కు 50 యూనిట్లు లక్ష్యంకాగా 770 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసి 225 మంది ఎంపికకు హాజరయ్యారు. కాపు కార్పొరేషన్‌కు 150 యూనిట్లు లక్ష్యంకాగా 692 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసి, 306 మంది ఎంపికకు హాజరయినట్లు తెలిపారు.

కదిలిన గణనాథులు

- ఊరూవాడా వినాయక సంబరాలు
- సర్వం సిద్ధం
- చిన్నాపెద్దలో ఉత్సాహం

ఎర్రగొండపాలెం : వినాయక చవితి నవ రాత్రి ఉత్సవాలకు పట్టణంతోపాటు ఊరూ వాడా సిద్ధమయ్యారు. శుక్రవారం నుంచి వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కావడంతో రెండ్రోజుల ముందు నుంచే ఏర్పాట్లలో తలమునకలయ్యారు. గురువారం పెద్ద ఎత్తున వినాయక ప్రతిమలు కదిలాయి. ఇప్పటికే చలువపందిళ్లు, మండపాలను సిద్ధం చేశారు. మండపాల వద్ద విద్యుత్ దీపాలంకరణ పూర్తి చేశారు. గురువారం చిన్న వినాయకులు, భారీ గణనాథులను ట్రాక్టర్, ఆటోలపై తరలించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది విగ్రహాల ధరలు పెరిగాయని ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. రంగు విగ్రహాలు రూ.6 నుంచి రూ.20వేల దాకా పెరిగాయని అంటున్నారు. పలు మండలాల నుంచి ఉత్సవ కమిటీ ఎర్రగొండపాలెం మండల కేంద్రానికి వచ్చి విగ్రహాలను కొనుగోలు చేసి తీసుకెళ్లారు.

స్థానిక కొలుకుల సెంటరులో 16 అడుగుల ఎత్తుగల గణేశ్ విగ్రహాలు హైదరాబాద్ నుంచి గురువారం మధ్యాహ్నానికి ఇక్కడకు చేరాయి. క్రేన్ సహాయంతో వాటిని మండపాలపై కొలువుంచారు. పుల్లలచెరువు బస్టాండు, స్టేట్ బ్యాంక్ వీధి, అమ్మవారిశాల, పడమట వీధి, కొత్తపల్లి గ్రామాలలోని ప్రతిమలు మండపాలపై ఉంచారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం తెల్లవారే దాకా వినాయక విగ్రహాల తరలింపు సాగింది.


గ్రామాలకు తరలుతున్న భారీ గణనాథులు

మట్టి వినాయకుడే మేలు

త్రిపురాంతకం: వినాయక చవితి ఉత్సవాలలో మట్టి వినాయకుడినే వాడాలని కోరుతూ మండలంలోని డీవీఎన్ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మట్టితోనే విగ్రహాలను తయారు చేయాలని, రంగులు దిద్దిన విగ్రహాలను వాడకూడదని తెలిపారు. రంగు విగ్రహాలు నీటిని కలుషితం చేస్తాయని, దాని ద్వారా నీటిలోని జీవరాసులు చనిపోయి పర్యావరణం కలుషితమవుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎస్ఎంసీ చైర్మన్, ఏపీ మహిళా సమతా సొసైటీ మండల సమన్వయకర్త నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు : వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి, వాటిని నీటిలో నిమజ్జనం చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని మహిళ సమత కార్యకర్తలు సూచించారు. గురువారం మండలంలోని శతకోడు పాఠశాలలో విద్యార్థులకు మట్టి విగ్రహాల ప్రాధాన్యను వివరించారు. కార్యక్రమంలో మహిళ సమత కార్యకర్త మోగిలక్ష్మి, హెచ్ఎం సుబ్బయ్య, ఉపాధ్యాయులు సుప్రియ,, అనిల్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

30న ఉచిత కంటి వైద్య శిబిరం

త్రిపురాంతకం: ఎన్ఎస్‌పీ కాలనీలోని నూరాని మసీదు వద్ద ఈనెల 30న కర్నూలు సుశీల నేత్రాలయ, మెటర్నిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో హెల్త్ కార్డుల ద్వారా శుక్లం ఆపరేషన్లు, ఇతర శస్త్రచికిత్సలు నిర్వహిస్తామన్నారు. శుక్లం ఆపరేషన్లకు అవసరమైన వారిని వెంటనే వైద్యశాలకు తరలిస్తామన్నారు. ఉచిత సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

గర్భిణులు, బాలింతలకు అన్న అమృత హస్తం

పెద్దారవీడు: దేవరాజుగట్టు గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ఎత్తు, ఎత్తుకుతగ్గ బరువు, వయస్సుకు తగ్గ ఎత్తు గుర్తించటం, గర్భిణులకు బరువు చూడడం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో రమిజాభాను మాట్లాడుతూ రక్తహీనత ఉన్న పిల్లలను, తల్లులను గుర్తించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్భిణులు అన్న అమృతహస్తం పథకాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు మేరీకుమారి, రాజ్యం పాల్గొన్నారు.

వైద్యశాలలో ప్రసవం జరగాలి

పెద్ద దోర్నాల: ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు తల్లీబిడ్డకు క్షేమమని అంగన్‌వాడీ కార్యకర్త ఉమామహేశ్వరి అన్నారు. మండలంలోని చింతల అగ్రహారం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతాలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి నెలా తల్లులు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, కేంద్రంలో అందించే పౌష్టికాహారం తోపాటు ఆకు కూరలు తినాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు బి.వెంకటలక్ష్మమ్మ పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా సహస్ర ఘటాభిషేకం


ఘటాభిషేకం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మార్కాపురంవన్‌టౌన్: తీవ్ర నీటి ఎద్దడి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొని వర్షాలు కురవాలని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సంకల్పంతో స్థానిక మార్కండేశ్వర స్వామి ఆలయం (శివాలయం)లో గురువారం శాస్త్రోక్తంగా సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి కడవల జలాలతో శివ లింగాన్ని శాస్త్రోక్తంగా అభిషేకించారు. అర్చకులు వేలూరి ఆంజనేయశర్మ, జొన్నాభట్ల రాముశర్మల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవాచనం, వస్త్ర ధారణ, ప్రంచగ్రవ్య ప్రాషణ, మంటప దేవతాహ్వానం, రుత్విక్‌కరణం, మహన్యాస పారాయణాలు నిర్వహించారు. రుష్యశృంగ మహాముని, అ మ్మవారి ఆ వాహన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగదాంబకు దుర్గాసూక్త, శ్రీ సూక్త అభిషేకాలు, వ రుణ పారాయణం, రుద్రహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కా ర్యక్రమంలో కమిటీ చైర్మన్ కాళంరాజు శ్యాంసుందరరావు, ధర్మకర్తలు, ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సురేష్

ఓటమి భయంతోనే దాడులు

ఎమ్మెల్యే సురేష్

ఎర్రగొండపాలెం : నంద్యాలలో మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణి రెడ్డిపై తెలుగు దేశం పార్టీ కౌన్సిలర్ అమానుషంగా దాడికి ప్రయత్నించటం దారుణమని ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సురేష్ మాట్లాడుతూ ఓటమి భయంతోనే టీడీపీ వారు ఇలా దాడులకు దిగుతున్నారని అన్నారు. నంద్యాలలో వైసీపీ అభ్యర్థి శిల్పా విజయం ఖాయమన్నారు. సమావేశంలో ఎంపీపీ చేదూరి విజయభాష్కర్, కన్వీనర్లు కిరణ్ గౌడ్, శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ బాలగురవయ్య, వైసీపీ నాయకులు బీవీ సుబ్బారెడ్డి, గురుప్రసాదు పాల్గొన్నారు.

అనంతరం ఆయన ఇటీవల ప్రమాదంలో గాయపడిన ఎర్రగొండపాలెం మాజీ సర్పంచ్ ఒంగోలు మూర్తిని ఎమ్మెల్యే సురేష్, నాయకులు పరామర్శించారు.

వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలి

పెద్ద దోర్నాల: వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎస్ఐ జె. రామకోటయ్య అన్నారు. పోలీసు స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవరాత్రుల సందర్భంగా ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని, తపాసులు కాల్చటం, మైకు శబ్దం పెద్దగా ఏర్పాటు చేయరాదని, అ సాంఘీక చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిమజ్జనం రోజున కుంకుమ చల్లుకోవటం, బాణా సంచ పేల్చటం కార్యక్రమాలు నిర్వహించకూడదని భక్తి శ్రద్దలతో ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన సూ చించారు. ప్రజలు సహకరించాలని కోరారు.

రైతుల్లో వర్షానందం

పుల్లలచెరువు : వర్షం కోసం ఎదురు చూస్తున్న రైతులకు స్వల్ప ఊరట లభించింది. కొద్ది రోజులుగా స్వల్ప వర్షపాతం నమోదవుతుండగా, గురువారం కురిసిన వానతో చెరువులు, కుంటల్లో నీరుచేరింది. కవలకుంట్ల, వెంకటరెడ్డిపల్లె, రచకొండ గ్రామాల్లో పడిన వానతో కంది, పత్తి, మిరప పంటలకు ఊరట కలిగింది. కవలకుంట్ల చెరువు, వెంకటరెడ్డిపల్లె, బురఖారెడ్డి చెరువులకు నీరు చేరింది. సకాలంలో వర్షం పడటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మోడల్ పాఠశాల తనిఖీ

మార్కాపురంవన్‌టౌన్ : మండలంలోని మిట్టమీదిపల్లి మోడల్ పాఠశాలను ఎంఈవో వెంకయ్య, ఉపవిద్యాశాఖాధికారి కాశీశ్వరరావు, ఏవో శ్రీనివాసరావ తనిఖీ చేశారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు.

తెగిన చెరువు కట్ట.. ఆందోళనలో రైతులు


వానలకు తెగిపోయిన కట్ట

పెద్దారవీడు: తోకపల్లి గ్రామానికి చెందిన చెరువు కట్ట గత 6 నెలల ముందు వాటర్ షెడ్ పనుల కింద రూ.7లక్షలతో నిర్మించిన కట్ట తెగింది. దీంతో నీరు వృథాగా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రూ.7లక్షల నిధులు వెచ్చించి నిర్మించిన చెరువు కట్ట నాణ్యతా లోపం కారణంగా ఇటీవల కురిసిన వానలకు తెగిపోయిందని రైతులు ఆరోపిస్తున్నారు. కట్టను చౌడు మట్టితో నిర్మించడమే కొట్టుకుపోయిందని, వానలు పడినా నీటిని నిలువ చేసే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు అంటున్నారు. నిత్యం మూగ జీవాలకు నీరు అందించే తోకపల్లి చెరువులో చుక్క నీరు లేకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువుల్లో నీరు చేరడంతో ఎంతో ఆశతో సాగుకు సిద్ధమైన రైతులు కట్ట తెగి నీరు పోవడంతో ఆందోళనలో పడ్డారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పొదిలి : రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటన గురువారం రాత్రి మాదిరెడ్డిపాలెం సమీపంలో జరిగింది. కొనకనమిట్ల మండలం ఉమ్మడివెలిగండ్ల గ్రామానికి చెందిన ప్రసంగి, మరియమ్మ, కోటేశ్వరమ్మ ద్విచక్రవాహనంపై వివాహ కార్యక్రమానికి పొదిలి మండలం ఓబులక్కపల్లి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నారు. మాదిరెడ్డిపాలెం సమీపానికి వచ్చేసరికి మరో ద్విచక్రవాహనదారుడు ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో రెండు వాహనాలు ఢీకొన్నాయి. వెనుక వస్తున్న పై ముగ్గురికీ గాయాలయ్యాయి. 108కి సిబ్బంది ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యాధికారి చక్రవర్తి పరీక్షలు నిర్వహించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యా సంస్థల బంద్ విజయవంతం

మార్కాపురంవన్‌టౌన్ : పట్టణంలో ప్రైవేటు విద్యా సంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. ఏపీటీసీప పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జి.మల్లికార్జునరెడ్డి, కె. రంగయ్య మాట్లాడారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పట్టణ శాఖ గౌరవాధ్యక్షుడు కేజీ ప్రకాశరావు, కోశాధికారి మహేష్, కృష్ణ, వెంకటరావు, రమణయ్య, పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠశాలల, జూనియర్ డిగ్రీ కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు

- ఒకటి నుంచి కఠినతరం
- డీఎస్పీ రామాంజనేయులు

మార్కాపురంటౌన్: మోటారు వెహికల్ చట్ట ప్రకారం నిబంధనలు పాటించకుండా వాహనాలు తిప్పే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎన్‌వీ రామాంజనేయులు తెలిపారు. ఇప్పటికే సబ్ డివిజన్ పరిధిలో తాము తీసుకుంటున్న చర్యల కారణంగా మెరుగైన ఫలితాలు వస్తున్నాయని, దీని వల్ల వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరుకోవటానికి ఈ చర్యలు దోహదపడుతున్నాయన్నారు. ఇప్పటి వరకు ఎక్కువగా ద్విచక్ర వాహనాలపై పరిమితికి మించి ఎక్కువ మంది ప్రయాణిస్తున్న వారిపై కేసులు నమోదు చేయటం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై దృష్టి పెట్టామన్నారు. రిమాండ్‌కు పంపుతుండడంవల్ల అదుపులోకి వచ్చిందన్నారు. వచ్చే నెల 1వ తేదీ నుంచి డ్రైవింగ్ లైసెన్స్‌లపై దృష్టి పెడుతున్నామని ప్రతి ఒక్కరూ ఎల్‌ఎల్‌ఆర్ తీసుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు. దళారులతో సంబంధం లేకుండా నేరుగా లైసెన్స్‌లు పొందేందుకు డ్రైవర్లకు అవగాహన కల్పించామని, ఇందు కోసం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌తో కలిసి ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎల్‌ఎల్ ఆర్ పొందేందుకు దరఖాస్తులు తీసుకొని నేరుగా ఆర్డీ వో కార్యాలయంలో సంప్రదించాలని లేదా పోలీసు స్టేషన్‌లలో తమ సిబ్బందికి దరఖాస్తులు అందజేసినా వాటిని ఆర్డీవో వారికి అందజేసి తిరిగి వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఫిర్యాదులన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ రామాంజనేయులు వివరించారు.



డీఎస్పీ రామాంజనేయులు

శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత ప్రభుత్వానిదే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి

మార్కాపురం : నంద్యాలలో మాజీ ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణి రెడ్డిపై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అమానుషంగా దాడికి ప్రయత్నించటం దారుణమని, రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని మార్కాపురం ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి అన్నారు. స్థానిక జవహర్ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం వి లేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో శాంతియుతంగా ఎన్నికలు ముగిసిన ప్పటికి బాధ్యతారాహిత్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతూ బహిరంగంగా కత్తులు, తుపాకులతో హల్‌చల్ చేయటం ప్రజా స్వామ్యానికే తీరని మచ్చన్నారు. ఎన్నికలలో నిబంధనలకు వి రుద్ధంగా వ్యవహరిస్తూ ప్రతి పక్షనాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధికార పార్టీ నాయకుల దుర్మార్గాలపై పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. రౌడీలకు గన్‌మెన్‌లు ఇచ్చి అశాంతికి కారకులవుతున్నారన్నారు. మంత్రులు ఎన్నికల సందర్భంగా కోడ్‌ను అతిక్రమించి ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తూ బహిరంగంగా తిరుగుతున్నా అధికారులు స్పందించలేదన్నారు. చక్రపాణి రెడ్డి స్థానికుడైనా పోలీసులు ఉద్దేశపూర్వకంగా ఊరి నుంచి విడిచి వెళ్లాలంటూ దౌర్జన్యానికి పాల్పడటం వెనుక ఆంతర్యమేమిటన్నారు. సమావేశంలో వైసీపీ నాయకులు ఉడుముల కోటిరెడ్డి, చిర్లంచెర్ల కృష్ణ, జవ్వాజి రంగారెడ్డి, కొండయ్య, మహేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

కొలువుతీరనున్న బొజ్జ గణపయ్యలు

మార్కాపురంవన్‌టౌన్: విఘ్న నాయకుడు, వినాయకుని పూజించడానికి ఊరూవాడా సిద్ధమయ్యాయి. పట్టణంలోని వడ్డె బజారులో బొందిలి బాలాజీ సింగ్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసి న 5, 10 రూపాయల నాణాలతో వినాయకుని విగ్రహం ఆకట్టుకుంటున్నది. నెల్లూరుకు చెందిన షఫీ అనే కళాకారుడు ఈ వినాయకుని తీర్చిదిద్దాడు. ఇప్పటికే పలు చోట్ల చలువపందిళ్లు, మండపాలను అలంకరించారు. కూరగాయల మా ర్కెట్ వీధిలో శుక్రవారం జరగనున్న వినాయక చవితి సందర్భంగా పత్రి, పండ్లు, అరటి ఆకులు, మామిడి ఆకులు, పూలు తదితరాలన్నీ అమ్మకాలు సాగించారు. గాంధీ బజారులో మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

మిలియన్ మార్చ్ విజయవంతం చేయాలి

మార్కాపురంవన్‌టౌన్ : ఏపీసీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబరు 1న తలపెట్టిన మిలియన్ మార్చ్-2 విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్ నాయకులు కోరారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం కరపత్రాలను తహసీల్దార్ ఉమారాణి ఆవిష్కరించారు. వీఆర్వోలు, ట్రెజరీ ఉద్యోగులు, సీపీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఐటీఐలో ప్రవేశాలు

మార్కాపురంవన్‌టౌన్ : ప్రభుత్వ ఐటీఐలో మూడవవిడత ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ దేవదానం ఒక ప్రకటనలో కోరారు.

వైభవంగా వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు

పొదిలి : బాలాజీనగర్‌లోని వెంకయ్య స్వామి దేవాలయంలో 35వ ఆరాధనోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. వెంకయ్య స్వామి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అష్టోత్తర పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. వెంకయ్య స్వామికి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

వైభవంగా రాఘవేంద్రునికి పూజలు

మార్కాపురంవన్‌టౌన్: శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ఆలయంలో గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. స్థానిక రాఘవేంద్ర స్వామి మఠంలో వెలసిన రాఘవేంద్రునికి అర్చకులు బిళిగిరి రాఘవేంద్రాచార్యులు రాఘవేంద్ర స్వామి మూల విరాట్‌ను సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం సుప్రభాతం, నిర్మల్య విసర్జన, ఉత్సవ రాయుల పాద పూజ, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకారం నిర్వహించారు. రాఘవేంద్ర స్వామి మహిళా మండలి ఆధ్వర్యంలో విష్ణు సహస్ర నామం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహామంగళ హారతి, సాయంత్రం భజన, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

విద్యార్థులకు బ్యాగులు పెన్నుల పంపిణీ

తర్లుపాడు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ ఫర్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ సహకారంతో కొనుగోలు చేసిన బ్యాగులు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు, కలర్ పెన్నులు గురువారం ప్రధానోపాధ్యాయులు కె. అనిల్ లాసిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుంచి బిగ్ హెల్ప్ నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బిగ్ హెల్ప్ ప్రాజెక్టు డైరెక్టర్ బట్టు రామకృష్ణ, స్టాఫ్ సెక్రటరీ మేకల వెలుగొండారెడ్డి, ఆడిటర్ రామారావు, ఉపాధ్యాయులు రసూల్, రంగారెడ్డి, హెబ్షావలి, బాల కాశిరెడ్డి పాల్గొన్నారు.

సినిమాలు

మార్కాపురం

జగదీశ్వరి	- జయజానకి నాయక
విజయా	- పిడా
శ్రీనివాస	- నేనేరాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	- ఆనందోబ్రహ్మ
సాయిబాలాజి	- వివేకం
విశ్వేశ్వర	- అర్జున్‌రెడ్డి

పొదిలి

వెంకటేశ్వర	- లై
హరికృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
రామవేంద్ర	- జయ జానకి నాయక

దళితులకు భూములు అప్పగించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి అరుణ

ఎర్రగొండపాలెం : అన్యాక్రాంతమైన భూములను పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.అరుణ అన్నారు. త్రిపురాంతకం మండలకార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షతన గురువారం ఎర్రగొండపాలెంలో జరిగిన సీపీఐ నియోజకవర్గ సమితి సమావేశంలో ఆమె మాట్లాడారు. అనంతరం వారు పెద్దదోర్నాల మండలంలోని తిమ్మాపురం బంజరు భూములను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి కేవీ కృష్ణ గౌడ్, రైతు సంఘం అధ్యక్షులు డి.శ్రీనివాసులు, ఏఐటీ యూ సీ నాయకులు రామయ్య పాల్గొన్నారు. విషయం తెల్సుకున్న ఎస్‌ఐ జే.రామకోటయ్య సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

నష్టాలను అధికమించాలి

ఆర్టీసీ రీజనల్ మేనేజర్

పొదిలి : పొదిలి డిపో రూ.90లక్షల నష్టంతో ఉందని మెరుగుపరిచేందుకు కృషి చేయాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఆదాం సాహెబ్ చెప్పారు. గురువారం డిపో గ్యారేజ్ ఆవరణలో సిబ్బందికి గేట్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 28 నుం కార్గో సర్వీసులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రైవేట్‌సర్వీస్ కంటే ఆర్టీసీ ద్వారా మెరుగైన సౌకర్యాలు అందించడం జరుగుతుందన్నారు. పొదిలి డిపోకు సంబంధించి 13వేల వనిత కార్డులు లక్ష్యం అన్నారు. లీజు షాపదారులు ఎంఆర్‌పీ ధరలకే వస్తువులు విక్రయించాలని షాపు యాజమానులకు సూచించారు. ఈ సందర్భంగా డిపోలో పలు సమస్యలను కార్మికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంట డిపో మేనేజర్ శివప్రసాద్, కార్గో ఆఫీసర్ శ్రీమన్నారాయణ ఉన్నారు.

జార్జిలో ఎన్‌సీసీ ఎంపిక

మార్కాపురం: జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో 2017-18 విద్యా సంవత్సరానికి గాను 34వ బెటాలియన్ కమాండింగ్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ ఎంపికలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండిన్ ఆఫీసర్ అబ్దుల్ రహీం, మేజర్ సుబేదార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు రన్నింగ్, దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ రాజబాబు, డీన్ ప్రొఫెసర్ మస్తానయ్య, ఎన్‌సీసీ నిర్వాహకులు అనిల్, ఖాదర్‌ఖాన్, పిచ్చయ్య, పీడీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను జార్జి విద్యాసంస్థల సాంకేతిక సలహాదారులు డా.ఆదిమూలపు సురేష్, కార్యదర్శి సతీష్ అభినందించారు.

అంగన్‌వాడీలో గోరుముద్దలు

మార్కాపురంవన్‌టౌన్: తక్కువ బరువు ఉండే చిన్నారుల కోసం అంగన్‌వాడీ కేంద్రాల్లో గోరుముద్దల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రూరల్ సీడీపీవో రమిజాబాను అన్నారు. గురువారం ఆరేళ్లలోపు పిల్లల ఎత్తు, బరువు చూశారు. బరువు తక్కువ ఉండే పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తామ న్నారు. సూపర్‌వైజర్ హారతి పాల్గొన్నారు.

ఉన్నతమైనది ఉపాధ్యాయ వృత్తి

మార్కాపురంవన్‌టౌన్ : ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయుడు వై. సత్యనారాయణరెడ్డి, 22 మంది ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉత్తమమైన పౌరులను తయారు చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు.



టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.



మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.





మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.

మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.






ఔనా!

ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచ ముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



విలేజ్‌మాల్స్‌గా చౌకదుకాణాలు

ఒంగోలు నగరం: జిల్లాలోని అన్ని దుకాణాలను విడతల వారీగా విలేజ్ మాల్స్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. తొలి విడతగా ఆరు వేల దుకాణాలను మార్చాలనేది ప్రభుత్వం లక్ష్యం. ప్రస్తుతం డీలర్లు దుకాణం నిర్వహిస్తున్నది బిల్డింగా లేక రేకుల షెడ్డా, పెంకుటిల్లా అనే వివరాలతో పాటు దుకాణం ఎంత పొడవు, వెడల్పు ఉంది..ఈ కొలతల వివరాలను పంపించాలని ప్రభుత్వం పౌరసరఫరాలశాఖ అధికారులను వారం రోజుల క్రితం కోరింది. వీటితో పాటు దుకాణం మారుమూల ప్రాంతంలో ఉందా లేక రోడ్డు పక్కన ఉందా అనే వివరాలను కూడా పంపించాలని కోరింది. విలేజ్ మాల్స్‌గా ఏర్పాటు చేస్తే వినియోగదారులకు అందుబాటులో ఉంటుందా అనే దిశగా కూడా సమాచారం సేకరిస్తోంది.

తక్కువ ధరకే సరుకులు

గతంలో చౌకధరల దుకాణాల్లో కంది పప్పు, చక్కెర, బియ్యం, కిరోసిన్, ఇతర వస్తువులను కూడా పంపిణీ చేసే వారు. అయితే ప్రస్తుతం కేవలం బియ్యం మాత్రమే ఈ దుకాణాల నుంచి పేదలకు కిలోరూపాయి చొప్పున పంపిణీ చేస్తున్నారు. ఇక నుంచి అన్ని వస్తువులను బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరకే వినియోగదారులకు అందించేందుకు చౌకధరల దుకాణాలను ప్రభుత్వం విలేజ్ మాల్స్‌గా మార్చేందుకు నిర్ణయించింది. బహిరంగ మార్కెట్ కంటే 20 శాతం తక్కువ ధరకు వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు రూపాయి కిలో బియ్యం కూడా ఈ విలేజ్ మాల్స్ ద్వారానే అందించనున్నారు. విలేజ్ మాల్స్‌గా దుకాణాలను మార్చేందుకు ప్రత్యేకంగా దుకాణాన్ని తీర్చిదిద్దనున్నారు. మినీ సూపర్ బజార్ రూపాన్ని దుకాణాలకు తేనున్నారు. ఇందు కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం డిజైన్‌కూడా తయారు చేసింది.

కార్డుదారులకే కాదు అందరికీ

ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేస్తున్న విలేజ్ మాల్స్ ద్వారా వినియోగదారులందరికీ తక్కువ ధరకే సరుకులను అందుబాటులోకి తేనుంది. ఇప్పటి వరకు సబ్సిడీ సరుకులను జిల్లాలోని తెలుపురంగు రేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే అందజేసేవారు. ఇక నుంచి చౌకధరల దుకాణాలలో వినియోగదారులందరికీ తక్కువ ధరకే సరుకులను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఎక్కువ సబ్సిడీ ఇచ్చే బియ్యాన్ని మాత్రం తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్న వారికే పంపిణీ చేయనున్నారు.

సరుకుల సరఫరాపై రాని స్పష్టత

కొత్తగా ఏర్పాటు చేస్తున్న విలేజ్ మాల్స్‌కు తక్కువ ధరకే సరుకులు ఎలా సరఫరా చేయాలనే విషయంలో ఇంత వరకు స్పష్టత రాలేదు. నేరుగా తయారీదారుల నుంచి సరుకులు సేకరించి విలేజ్ మాల్స్‌కు అందజేయాలా లేక పంపిణీ దారుల నుంచి కొనుగోలు చేసి పంపించాలా అనే విషయంలో మాత్రం ఇంత వరకు స్పష్టత రాలేదు. రాజస్థాన్ రాష్ట్రంలో మాత్రం పంపిణీదారుల నుంచే సరుకులు అన్నపూర్ణ భాండార్‌లకు సరఫరా చేస్తున్నారు. అయితే పంపిణీదారులు సరఫరా చేస్తే ప్రభుత్వం అనుకున్న మేర తక్కువ ధరకే వినియోగదారులకు అందించే అవకాశం ఉంటుందా అనేది ఇక్కడ ప్రశ్న. అదే తయారీదారుల నుంచి కొనుగోలు చేస్తే ఇంకా తక్కువ ధరకే కొనుగోలు చేసి వినియోగదారులకు బహిరంగ మార్కెట్ కంటే తక్కువ ధరకు అందించే అవకాశం ఉంటుంది.

డీలర్లకు నెల వారీ రూ.15 వేల ఆదాయం

తమ కుటుంబాలు గడవటానికి సరిపడా ఆదాయం ఉండటం లేదంటూ ఇటీవల కాలంలో రేషన్ షాపు డీలర్లు పలు మార్లు ఆందోళనకు దిగారు. నెల వారీ కనీసం రూ.15 వేలయినా లేక పోతే ఎలా బతికేది అంటూ ప్రదర్శనలు చేశారు. ఇటీవల కాలంలో దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరుకులు కూడా తగ్గిపోవటంతో డీలర్లకు కమీషన్ పూర్తిగా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో తమకు నెల వారీ వేతనాలు ఇవ్వాలనే డిమాండ్ కూడా డీలర్ల సంఘాల నుంచి ప్రభుత్వానికి చేరింది. ఈ కారణంగా విలేజ్‌మాల్స్‌ను ఏర్పాటు చేసి వాటి ద్వారా డీలర్లకు నెల వారీ రూ.15 వేలు ఆదాయం సమకూరే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తక్కువ ధరకే సరుకులు విలేజ్ మాల్స్‌కు చేర్చి అందులో కొంత శాతం కమీషన్‌గా డీలర్‌కు ఇవ్వటం, కొంత శాతం తక్కువతో వినియోగదారుడికి అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం విలేజ్ మాల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది.

పెదవి విరుస్తున్న డీలర్లు

విలేజ్ మాల్స్ ఏర్పాటుపై జిల్లాలో రేషన్ డీలర్లు, డీలర్‌ల సంఘాల నాయకులు పెదవి విరుస్తున్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న అన్నపూర్ణ భాండార్ దుకాణాలను ఇటీవల జిల్లా నుంచి డీలర్లు వెళ్లి పరిశీలించి వచ్చారు. ప్రభుత్వమే వీరిని తీసుకుని పోయి చూపించింది. అయితే ప్రభుత్వం మాత్రం అన్నపూర్ణ భాండార్ పేరుతో రాజస్థాన్‌లో ఇవి విజయవంతంగా నడుస్తున్నాయని ప్రభుత్వం అంటుండగా అక్కడకెళ్లి పరిశీలించి వచ్చిన డీలర్లు ఇప్పటికే ఆ దుకాణాలు రాజస్థాన్‌లో మూత పడ్డాయని అంటున్నారు. విలేజ్ మాల్స్‌కు సరుకులను తక్కువ ధరకు సరఫరా చేసి ఆ తర్వాత మేము ఇవ్వలేమంటూ తయారీదారులు చేతులెత్తేస్తే మా పరిస్థితి ఏంటని డీలర్లు ప్రశ్నిస్తున్నారు. రాజస్థాన్‌లో కూడా ఇదే జరిగిందని వారు అంటున్నారు. అక్కడ నేరుగా తయారీదారుల నుంచి కాకుండా పంపిణీదారుల నుంచి సరుకులను భాండార్‌లకు సరఫరా చేశారని, కొద్ది నెలలకే వారు సరఫరా చేయలేమని చేతులెత్తేశారని వారు అంటున్నారు. పైగా విలేజ్‌మాల్స్‌గా దుకాణాన్ని మార్చేందుకు డీలర్లనే పెట్టుబడి పెట్టమని ప్రభుత్వం అంటుందని అంత పెట్టుబడిపెట్టే స్తోమత తమకు లేదంటున్నారు. ఇలా డీలర్లు నిర్లిప్తత వ్యక్తం చేస్తుండగా ప్రభుత్వం మాత్రం విలేజ్ మాల్స్ ఏర్పాటుపై వేగంగా అడుగులు వేస్తున్నది.

ఆశల సాగు

(మొదటిపేజీ తరువాయి)

అవుతాయి. అందులో జూన్‌లో సుమారు 50వేల హెక్టార్లలో తొలకరి పైర్లను సాగు చేస్తారు. ఇక జూలై, ఆగస్టు నెలలు ఖరీఫ్ సీజన్ పంటల సాగులో అత్యంత కీలకమైనవి. ఇంచుమించు లక్షన్నర హెక్టార్లలో ఈ రెండు నెలల్లోనే సాగు చేస్తారు. అందులోనూ ఖరీఫ్ సీజన్‌లో ప్రధాన మెట్ట పంటలైన కంది, పత్తి విస్తారంగా సాగు చేస్తారు. అలాంటిది ఈ ఏడాది వర్షాలు సరిలేక తొలకరి నుంచే ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. జూలై నెలలో అయితే దాదాపు 30శాతానికి పైగా లోటు వర్షపాతం నమోదు అయింది. ఈనెల 10 వరకు కూడా ఇంచుమించు అలాంటి పరిస్థితే ఉంది. దీంతో ఆ సమయంలో పంటల సాగు ముందుకు సాగు లేదు. జూలై 19 నాటికి జిల్లాలో కేవలం 21వేల హెక్టార్లలో పంటలు సాగు కాగా ఆగస్టు తొలివారానికి 45వేల హెక్టార్లకు చేరింది. అది కూడా మొత్తం సాగు కావాల్సిన ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణంలో 19శాతం మాత్రమే కాగా వర్షాలు సరిలేక తొలకరిలో వేసిన పైర్లు ఎండిపోయే స్థితికి చేరాయి. దీంతో ఇక ఈ ఏడాది ఖరీఫ్‌కు కూడా కరువు కాటు తప్పదన్న ఆందోళన రైతులలో వ్యక్తం అయింది. ఈ పరిస్థితుల్లో జిల్లాలో నెల రెండవ వారం నుంచి కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ సీజన్‌కు జీవం పోశాయి. ఆగస్టు నెల సాధారణ వర్షపాతం 107 మి.మీ. కాగా ఆ సమయానికి సుమారు 73 మి.మీ. కురియాలి. అలాంటిది 101 మి.మీ. కురిసింది. చినగంజాం, వేటపాలెం, అద్దంకి, యద్దనపూడి, వైపాలెం వంటి మండలాల్లో ఏకంగా 200 మి.మీ. కన్నా అధిక వర్షపాతం నమోదు కాగా దొనకొండ, పర్చూరు,. కారంచేడు, ఇంకొల్లు, దర్శి, చీరాల, మార్టూరు, పంగులూరు, ఒంగోలు తదితర మండలాల్లో 150 నుంచి 200 మి.మీ, అలాగే మరో 22 మండలాల్లో 100 నుంచి 150 మి.మీ. మేర వర్షపాతం కురిసింది. కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట, వెలిగండ్ల, పొన్నలూరు, గుడ్లూరు వంటి మండలాలు మినహా ఇతర ప్రాంతాల్లో ఒక మోస్తారు వర్షాలు కురిశాయి. దీంతో ఖరీఫ్ సాగు ఒక్కసారిగా ఊపందుకుంది. గడిచిన పక్షం రోజులుగా జిల్లాలో ముమ్మరంగా పంటల సాగు జరుగుతున్నది. ఈ నెల తొలివారానికి జిల్లాలో 45వేల హెక్టార్లలో మాత్రమే పంటల సాగు కాగా ఈనెల 17 నాటికి 96 వేల హెక్టార్లు సాగై 24 నాటికి లక్షా 18వేల హెక్టార్లకు చేరింది. అంటే గత పదిహేను, ఇరువై రోజుల్లోనే దాదాపు 70వేలకు పైగా హెక్టార్లలో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. అందులో ప్రధానంగా కంది సాగు విస్తీర్ణం పెరగ్గా, పత్తి , సజ్జ, ఇతర పశుగ్రాస పంటల సాగు కూడా పెరిగింది.

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో కంది అత్యంత ప్రధానమైన పంట కాగా సాధారణంగా 64,544హెక్టార్లలో సాగు అవుతుంది. అలాంటిది ఇప్పటి వరకు 54,449 హెక్టార్లలో సాగు చేశారు. అందులో ఈ పక్షంలోనే సుమారు 40వేల హెక్టార్లలో సాగు చేశారు. మరో ప్రధానమైన పత్తి సాగు విస్తీర్ణం సుమారు 58వేల హెక్టార్లు కాగా ఇప్పటి వరకు 22,732 హెక్టార్లలో సాగు చేశారు. సాధారణ విస్తీర్ణంతో పోల్చితే 39 శాతమే సాగు జరిగినప్పటికి గత ఏడాదితో పోల్చితే అధికంగా సాగైంది. గత ఏడాది జిల్లాలో కేవలం ఎనిమిదివేల హెక్టార్లలోపుగానే పత్తి సాగు కాగా ఈ ఏడాది ఇంచుమించు 23వేల హెక్టార్లలో సాగు చేశారు. సజ్జ కూడా అధికంగానే సాగైంది. జిల్లాలో సజ్జ పంట సాధారణ విస్తీర్ణం 18,362 హెక్టార్లు కాగా ఈనెల తొలివారానికి కేవలం 4వేల హెక్టార్లలో మాత్రమే సాగైంది.

పలు ప్రాంతాల్లో సజ్జ సాగు

ఇక ఈ పంట సాగు కష్టంగానే భావించగా తాజా వర్షాలతో పలు ప్రాంతాల రైతులు సజ్జ సాగుకు మొగ్గు చూపారు. అలా ప్రస్తుతానికి సజ్జ విస్తీర్ణం 14,820 హెక్టార్లకు చేరింది. ఇక ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన పంటలలో వరి, మిర్చి ప్రధానమైనవి కాగా మిర్చి వచ్చే నెలలో ఎక్కువగా సాగు చేసే అవకాశం ఉంది. అయితే ఒక వైపు సాగర్ నీరు రాక మరోవైపు ఎత్తిపోతల పథకాలకు నీరు అందించే వాగులు, వంకలలో నీరు లేక వరి సాగు జరిగే సూచనలు కనిపించడం లేదు. కాస్త ఆలస్యంగానైనా కొమ్మమూరు కాలువ ఆయకట్టులో మాత్రం వరిసాగుపై ఆ ప్రాంతం రైతాంగం నమ్మకంతో కనిపిస్తున్నది. మొత్తం మీద ఈ సీజన్‌కు కూడా కరువు కాటు తప్పదని భావిస్తున్న తరుణంలో కురిసిన వర్షాలు ఖరీఫ్ సీజన్‌కు జీవం పోయడంతో తిరిగి పంటల సాగు కాస్తంత ఆశాజనకంగా కనిపిస్తున్నది.

లగడపాటి వర్సెస్ పీకే

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక నేపథ్యంలో ఈ అంశం కూడా ప్రధానాంశంగా రావడం విశేషం. టీడీపీ అభ్యర్థి మంచి ఆధిక్యతతో గెలుస్తారని ఫ్లాష్ టీం సర్వేను ఉటంకిస్తూ లగడపాటి రాజగోపాల్ బహి రంగంగా చెప్పిన విషయం తెలిసిందే. మరోవైపు వైసీపీ వ్యూహకర్త పీకే ఆ పార్టీ అభ్యర్థి ఏడు శాతం ఓట్ల ఆధిక్యతను పొందనున్నారని రమారమి 12 వేల ఓట్ల ఆధిక్యతతో గెలుస్తారని వైసీపీ నేతలకు చెప్పినట్లు తెలిసింది. ఆ మేరకు తన సర్వేలో వెల్లడైందంటూ సవివరంగా నివేదిక ఇచ్చినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. దీంతో వీరిద్దరిలో ఎవరి సర్వే నిజం అవుతుందన్న అంశానికి ప్రాధాన్యం ఏర్పడింది. నిజానికి లగడపాటి ఎన్నికల ఫలితాలపై ఇప్పటివరకు చెప్పిన సర్వేలన్నీ నిజమయ్యాయి. తొలిసారిగా ఆయన 2009 ఎన్నికల అనంతరం అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్‌పార్టీ గెలు పొందు తుందని తెలిపారు. ఆ తర్వాత కొన్ని ఇతర రాష్ట్రాల ఎన్నికల ఫలితాల సందర్భంలోనూ, 2014 మన రాష్ట్ర ఎన్నికల ఫలితాల సందర్భంలోనూ ఆయన చెప్పిన అంచనాకు అనుగుణంగానే ఫలితాలొచ్చాయి. ఆయన ఏర్పాటు చేసిన ఫ్లాష్ టీంకు శ్రీనివాస్ నాయకత్వం వహిస్తున్నారు. తద్వారా ఆ బృంద సర్వేకు కూడా విశ్వసనీయత పెరిగింది. ప్రస్తుత నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు ఖాయమని బుధవారమే రాజగోపాల్ చెప్పారు. గురువారం వాటి వివరాలను వెల్లడిస్తూ 20 వేల వరకు ఆధిక్యత రావచ్చని కూడా వెల్లడించారు. మరోవైపు పీకే ఉత్తరాది రాష్ట్రాల్లో పలు పార్టీలకు వ్యూహకర్తలుగా వ్యవహరించి తన బృందంతో సర్వేలూ చేయిస్తుంటారు. గత పార్లమెట్ ఎన్నికల్లో మోదీ గెలుపు, బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు విషయాన్నిముందే చెప్పారు. బిహార్‌లో కూడా ఆయన వ్యూహం ఫలించిందంటున్నారు. అయితే ఉత్తరప్రదేశ్‌లో ఆయన వ్యూహం వికటించింది. కాగా, వైసీపీ పీకే బృందాన్ని ఇటీవల తమపార్టీ వ్యూహకర్తగా నియమించుకున్న విషయం తెలిసిందే. పార్టీప్లీనరీలో జగన్ ఆయన్ను నేతలకు, కార్యకర్తలకు పరిచయం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పీకే బృందం అటు ప్రభుత్వంపైనా, ఇటు వైసీపీపైనా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునే ప్రయత్నం కూడా చేస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చిన నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ వ్యూహానికి అతనే కర్త, కర్మ, క్రియ అయ్యారు కూడా. ఎగ్జిట్ పోల్ ఆధారంగా ఆయన వైసీపీ గెలుస్తుందని జగన్‌కు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఏడు శాతం ఆధిక్యత ఉందని, తదనుగుణంగా 12 వేల ఆధిక్యత వస్తుందని తన సర్వేను ఉటంకిస్తూ నివేదిక ఇచ్చారు. అటు లగడపాటి సర్వే టీడీపీ వర్గీయులకు అమితానందాన్ని కలిగించగా, ఇటు పీకే సర్వే ఆధారంగా వైసీపీ నేతలు గెలుపుపై సంతోషంగా ఉన్నారు. రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు మాత్రం లగడపాటి, పీకేల సర్వే బృందాల్లో దేని సత్తా ఎంతో 28వ తేదీ తేలిపోతుందని వ్యాఖ్యానిస్తున్నారు.

జన్‌కో భూములకు విముక్తి

సంస్థ ఎండీతో విజయ్‌కుమార్ చర్చలు

త్వరలో భూసేకరణ అవార్డు ఉపసంహరణ

ఒంగోలు ఆంధ్రజ్యోతి ప్రతినిధి : నాగులుప్పలపాడు మండలం కనపర్తి ప్రాంతంలో జెన్‌కో సంస్థకు ఇచ్చిన భూముల సమస్య పరిష్కారం కానుంది. ఆ మేరకు గురువారం ఆ సంస్థ ఎండీ విజయానంద్, సీఎం కార్యదర్శి సాయిప్రసాద్‌లతో సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడగా హామీ లభించింది. రమారమి తొమ్మిదేళ్ల క్రితం పవర్‌ప్లాంట్ నిర్మాణానికి జన్‌కో సంస్థకు సమారు 2400 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే. భూసేకరణ చట్టం కింద భూమిని సేకరించి నష్టపరిహారం ఇచ్చేందుకు అవసరమైన ప్రభుత్వ ఉత్తర్వులను సిద్ధం చేశారు. ఆ మేరకు ఆ భూముల క్రయవిక్రయాలను నిలిపేస్తూ రిజిస్టర్ ఆఫీసులకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. అయితే టీడీపీ అధికారంలోకి వచ్చాక అక్కడ పవర్ ప్లాంట్ నిర్మాణానికి బ్రేక్ వేశారు. దాంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నా రైతుల భూముల క్రయవిక్రయాలకు అనుమతి లభించలేదు. ఈ విషయమై విజయకుమార్‌తో మాట్లాడుతూ సంస్థ ఎండీ విజయానంద్ తాము పవర్‌ప్లాంట్ నిర్మాణ ప్రతిపాదనలను ఉపసంహరించుకున్నట్లుగా అధికారికంగా ప్రభుత్వానికి తెలియ జేస్తామని, తదనుగుణంగా తదుపరి ప్రభుత్వపరంగా జరగాల్సిన ఇతర అంశాలను మీరు పరిశీలించుకోవచ్చని చెప్పినట్లు తెలిసింది. జెన్‌కో సంస్థ నుంచి ఉత్తర్వులు వస్తే తదనుగుణంగా కలెక్టర్ ఆ భూములకు సంబంధించి భూసేకరణకు ఇచ్చిన అవార్డును ఉపసంహరించుకుంటారు. ఈవిషయంపై ఎప్పటికప్పుడు పరిశీలించి ఆ ఉత్తర్వులు త్వరగా వచ్చేందుకు కృషి చేస్తానని విజయకుమార్ చెప్పారు.

2019 వరల్డ్ కప్ సాధించడమే బీసీసీఐ లక్ష్యం

జిల్లా క్రికెట్ అసోసియేషన్ పనితీరు భేష్ • బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ • ప్రతిభావంతులను ప్రోత్సాహిస్తామని వెల్లడి

ఒంగోలు కార్పొరేషన్: టీమిండియా 2019 వరల్డ్‌కప్ సాధించడమే లక్ష్యంగా భారత క్రికెట్ బోర్డు ముందుకు సాగుతోందని బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే.ప్రసాద్ తెలిపారు. గురువారం ఒంగోలు విచ్చేసిన ఆయన స్థానిక శర్మాకళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న అండర్-16 గ్రూప్ బి మ్యాచ్‌లను తిలకించారు. ఈ సందర్భంగా పీడీసీఏ పర్యవేక్షణలో జరుగుతున్న క్రికెట్ పోటీల నిర్వహణ, ఇక్కడ గ్రౌండ్ అభివృద్ధి, వివిధ అంశాలపై ఆయన కొద్దిసేపు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెస్కే విలేఖరులతో మాట్లాడుతూ తాను ఒంగోలుకు రెండు అంశాలపై విచ్చేసినట్లు తెలిపారు. మొదటిగా పీడీసీఏ అభివృద్ధి, అవసరమైన చర్యలకు తగిన ప్రోత్సాహం, ఇక్కడ నిర్వహణ తీరును నేరుగా పరిశీలన చేయనున్నట్లు తెలిపారు. రెండవ అంశంగా నగరంలోని భాగ్యనగర్‌లో గల ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు క్రీడా ప్రోత్సాహానికి అవసరమైన సహకారం, క్రీడా సామగ్రి, స్కాలర్‌షిప్ అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి వారిని మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన



ఎమ్మెస్కే ప్రసాద్‌ను సత్కరిస్తున్న బధిరుల పాఠశాల నిర్వాహకులు, పక్కన పీడీసీఏ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెస్కే ప్రసాద్ తదితరులు

చెప్పారు. ప్రతి ఏటా తాను వ్యక్తిగతంగా రూ.10వేలు అందజేయనున్నట్లు తెలిపారు. గతంలో క్రికెట్ సెలక్షన్ డైరెక్టర్‌గా అనేక సార్లు ఒంగోలు విచ్చేసినా, బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్‌గా తొలిసారిరావడం సొంత ఇంటికి వచ్చినంత ఆనందంగా ఉందన్నారు. ఒంగోలులో టాప్ క్వాలిటీ క్రికెట్ మ్యాచ్‌లు త్వరలోనే జరగుతాయన్నారు. ఇప్పటికే రంజిట్రోఫీ, అండర్-19, సీనియర్స్ మ్యాచ్‌లు జరగాయని, ఇక్కడ పిచ్ ఫాస్ట్‌పిచ్ కావడంతో అనేక విజయాలను పొందగలిగామన్నారు. అందువల్లే కేఎస్.భరత్ ట్రిపుల్ సెంచరీ చేశారని గుర్తుచేశారు. హోమ్ అండ్ అవే మ్యాచ్‌ల్లో ఈ సంవత్సరం ఆరు పూల్ మ్యాచ్‌లు ఉండగా, మూడు మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉందని తెలిపారు. 2019లో వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఎంఎస్ ధోనీ జట్టులో ఆడుతారా ? అని విలేఖరుల అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం నో కామెంట్ అన్నారు. వరల్డ్‌కప్ గెలుపే లక్ష్యంగా ఆటగాళ్ల ఫిట్‌నెస్‌పైనే దృష్టి సారించామని, ప్రాంతాలు, రాష్ట్రాలకు అతీతంగా భారత జట్టు ఎంపిక ఉంటుందని తెలిపారు. ప్రతిభ కలిగిన ప్రతి క్రీడాకారుడిని ప్రోత్సహిస్తామని, బౌలింగ్, ఫీల్డింగ్, బ్యాటింగ్‌లో క్రీడాకారుల ప్రావీణ్యతను గుర్తించడం జరుగుతుందన్నారు. ఎవరినీ తొలగించాలన్న ఆలోచనే బీసీసీఐకు ఉండదని ఎమ్మెస్కే ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా క్రికెట్ గురించి ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాల క్రితం జిల్లా క్రికెట్‌లో ఒక్క స్టేట్ ప్లేయర్ లేకపోగా, ప్రస్తుతం 12మంది ఉండటం సంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న పీడీసీఏకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అంతకముందు ఎమ్మెస్కే భాగ్యనగర్‌లోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రతాప్‌కుమార్, పీడీసీఏ అభివృద్ధి నివేదిక, అవసరమైన వనరులు, ఇతర అంశాలను ఎమ్మెస్కేకు వివరించారు. పీడీసీఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నామినేని కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు గాజుల రాము, ఇతర కమిటీ ప్రతినిధులు ఎమ్మెస్కేకు బొకేలు అందజేసి సాదర స్వాగతం పలికారు.

తడబడిన శ్రీకాకుళం బ్యాట్స్‌మెన్

ఒంగోలు కార్పొరేషన్ : ఒంగోలులోని శర్మకళాశాల మైదానంలో జరుగుతున్న అంతర్‌జిల్లాల అండర్ 16 గ్రూప్ మ్యాచ్‌లో విజయనగరం ఆధిక్యత వైపు దూసుకెళుతోంది. గురువారం వర్షం కారణంగా ఆలస్యంగా బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం మ్యాచ్ ముగిసే సమయానికి 6 వికెట్లు నష్టపోయి 87 పరుగులు మాత్రమే సాధించింది. కె.అమిత్ 17, ఎం.సూర్యకిరణ్ 30 పరుగులు చేయగా సాయికుమార్ 10, ఎస్‌డీఎన్‌వీ.ప్రసాద్ 8 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. కాగా విజయనగరం బౌలర్లలో వై.వాసు 3, టి.దీపుభార్గవ్ 2 వికెట్లు పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్‌లో విజయనగరం 196 పరుగులకు ఆలౌట్ కాగా శ్రీకాకుళం ఇంకా 109 పరుగులు వెనుకబడి ఉంది.



బ్యాటింగ్ చేస్తున్న శ్రీకాకుళం జట్టు

పాలప్యాకెట్లలో నీరు !

• ఒంగోలు డెయిరీ నిర్వాహకం

• విస్తుపోయిన వినియోగదారులు

ఒంగోలు ఆంధ్రజ్యోతి: తీవ్ర నష్టాలు, కష్టాల్లో ఉన్న ఒంగోలు డెయిరీ వాటి నుంచి గట్టేక్కే మార్గాల వైపు ఏమాత్రం ప్రయత్నిస్తున్న పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటికే అటు పాడి రైతులు, ఇటు వినియోగదారుల్లో సంస్థ పేరు ప్రతిష్టలు దెబ్బతినగా, తిరిగి వారిలో నమ్మకం పెంచుకొని సంస్థను గాడిలో పెట్టేందుకు ఇటు యాజమాన్యం కానీ, అటు అధికారులు కానీ ప్రయత్న చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. అందుకు తాజా ఉదాహరణ గురువారం డెయిరీ నుంచి వినియోగదారులకు అందించే పాల ప్యాకేట్లలో నీళ్లు సరఫరా చేయడమే..! సుమారు 1400 లీటర్ల పాలకు బదులు ప్యాకేట్లలో నీళ్లు సరఫరా అయ్యాయి. ఒంగోలు నగరంలో గురువారం ఉదయం పంపిణీ చేసిన పాల ప్యాకేట్లలో నీళ్లు ఉండటం పట్ల వినియోగదారులు తీవ్ర అభ్యంతరం, ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ నిర్వహణ లోపాన్ని ఈ సంఘటన స్పష్టం చేస్తున్నది. నష్టాల్లోకి డెయిరీ వచ్చి పాడిరైతులకు చెల్లింపులు నిలిచిపోయిన నేపథ్యంలో రోజువారీ డెయిరీకి వచ్చే పాలు ఘననీయంగా తగ్గిపోయాయి. సుమారు 70నుంచి 80వేల లీటర్లు ఈ సమయంలో రావాల్సి ఉండగా కేవలం 10వేలు మాత్రమే ప్రస్తుతం వస్తున్నాయి. అయితే డెయిరీ ద్వారా జిల్లాలో వినియోగదారులకు సుమారు 30వేల లీటర్ల పాలు రోజువారీ అమ్మకం జరుగుతున్నది. వస్తున్నది 10 వేల లీటర్లు కాగా మార్కెటింగ్ 30వేల లీటర్లకు ఉండటంతో గత రెండు నెలలుగా మార్కెటింగ్ నిర్వహిస్తున్న ఏజెన్సీ వారు ఇతర ప్రాంతాల నుంచి పాలు కొనుగోలు చేసి డెయిరీ లేబుల్‌తో సరఫరా చేస్తున్నారు. అలా చేయడం వల్ల సంస్థకు మరింత నష్టం వాటిల్లితున్నదని గుర్తించిన కొంత మంది పాలక మండలి సభ్యులు ఆ విధానానికి స్వస్తి చెప్పించి కర్ణాటక నుంచి పాలు తెప్పించి నాలుగైదు రోజులుగా ఏజెన్సీకి అందజేస్తున్నారు. ఈక్రమంలో గురువారం పాలప్యాకేట్లలో నీళ్లు సరఫరా కావడం పెద్ద చర్చనీయాంశమైంది. ప్లాంట్లో ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల ఇదీ జరిగిందా.. లేక ఏజెన్సీకి అనుకూలంగా వ్యవహరించేందుకు కొందరు ఉద్యోగులు అలా ఉద్దేశపూర్వకంగా చేశారా అనేదానిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కాగా నాలుగైదు రోజులుగా హైదరాబాద్‌లో ఉన్న చల్లా శ్రీనివాసరావు ఈ విషయం తెలిసి గురువారం సాయంత్రానికి డెయిరీకి వచ్చారు. అలాగే పాలకమండలి నుంచి సేల్స్ కమిటీ సభ్యులుగా ఉన్న డెయిరీ డైరెక్టర్లు గుండవరపు శ్రీనివాసరావు, అబ్బూరి శ్రీనివాసరావు, కంచర్ల ప్రసాద్ తదితరులు చైర్మన్‌ను కలిసి ఈ విషయమై చర్చించినట్లు తెలిసింది. మొత్తం మీద డెయిరీ రోజువారీ నిర్వహణలో పర్యవేక్షణ లోపం వల్లనే ఈ పరిస్థితి తలెత్తగా, ఇప్పటికే ప్రజల్లో అంతంత మాత్రంగా ఉన్న డెయిరీ ప్రతిష్ట ఈ ఘటనతో మరింతగా దిగజారినట్లు అయ్యింది.

దొనకొండ విమానాశ్రయం పరిశీలన





అధికారులతో ఎయిర్‌ఫోర్స్ అధికార బృందం, విమానాశ్రయంలో దిగిన ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్

• వివరాలు సేకరించిన ఎయిర్‌ఫోర్స్ బృందం

దొనకొండ : దొనకొండలో బ్రిటీష్ కాలంలో నిర్మించిన విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్ ఎయిర్‌ఫోర్స్ అధికార బృందం గురువారం పరిశీలిచింది. ఎయిర్‌ఫోర్స్ అధికారులు వికాస్‌వాహి, మల్‌హోత్రాల బృందం హెలికాప్టర్‌లో దొనకొండ విమానాశ్రయానికి చేరుకున్నారు. భారతీయ విమానయాన సంస్థకు చెందిన విమానాశ్రయ భవనంలోని ప్రతి కార్యాలయ గదులను తనిఖీ చేసి ప్రస్తుతం వాటి పరిస్థితి పరిశీలించి పోటోలు తీసుకున్నారు. వారి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో విమానాశ్రయానికి చెందిన 136 ఎకరాల చుట్టూ హద్దులను, ప్రధాన ద్వారం వద్ద గల వాచ్‌మన్‌గది, ఫెన్సింగ్‌లను పరిశీలించారు. విమానాశ్రయానికి విద్యుత్, నీటి సౌకర్యం గూర్చి అటెండర్ రామకృష్ణను ప్రశ్నించగా పెన్సింగ్ సమీపంలోని ఎలక్ట్రికల్, నీటి పైప్‌లైన్ చూపించారు. దొనకొండ విమానాశ్రయం ప్రస్తుత స్థితిగతులు, ఏవిధంగా వినియోగ పడుతుందో పరిశీలించి నివేదించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశించడంతో పరిశీలించటం జరిగిందని తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లుకు ఎయిర్‌ఫోర్స్ అధికారులు వివరించారు. స్థానిక ఎస్ఐ కె.అజయ్‌కుమార్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

దొనకొండ ప్రజల ఆనందం

1949లో ఇటు హైదరాబాద్, అటు మద్రాస్‌కు మధ్యలో ఉన్న దొనకొండలో విమానాశ్రయం ఏర్పాటుకు బ్రిటీష్ దొరలు కార్యరూపం దాల్చి 1955లో పూర్తిచేసి 17మంది సిబ్బందితో ప్రారంభించారు. ఇంధనం నింపుకునేందుకు విమానాలు, హెలికాప్టర్లు తరచూ ఇక్కడకు వస్తూ 1983 నాటికి కనుమరుగయ్యాయి. దొనకొండ విమానాశ్రయంలో హెలికాప్టర్ దిగటం ప్రత్యక్ష్యంగా చూసిన ప్రజలు తండోపతండాలుగా విమానాశ్రయం వద్దకు చేరుకొని ఎంతో ఆసక్తిగా తిలకించారు. దాదాపు 60 ఏళ్ల క్రితం ఇక్కడ విమానాలు విరివిగా వస్తుండేవని పెద్దలు చెబుతుంటారు. నేడు ప్రత్యక్షంగా హెలికాప్టర్ దిగటంతో దొనకొండ విమానాశ్రయానికి మంచి రోజులు వచ్చాయని ప్రజలు చర్చించుకుంటూ హెలికాప్టర్ తిరిగి వెళ్లేవరకు అక్కడే ఉండి వెనుతిరిగారు.

మద్యం షాపు వద్ద వీరంగం.. అదుపులో రౌడీషీటర్

ఒంగోలు క్రైం : మద్యం దుకాణం వద్ద రౌడీషీటరు దండే అశోక్ వీరంగం వేస్తుండగా వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం రాత్రి లాయర్‌పేటలోని మద్యం దుకాణం వద్ద మద్యం సేవించిన అశోక్ నానా హైరానా చేస్తుండగా రక్షక్ పోలీసులు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకొని వన్‌టౌన్‌కు తరలించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.

వక్రతుండాయా..!

నగరంలో వీధివీధినా వినాయక విగ్రహాల ఏర్పాటు



బంగారు వర్ణంలో వినాయకుడు



ఇగ్లూ ఆకారంలో వినాయక మందిరం



పండగ సామగ్రి కొనుగోలుదారులతో ట్రంకురోడ్డులో రద్దీ



పేపర్లతో వినాయకుడు



వినాయకునికి మెరుగులద్దుతున్న దృశ్యం

జిల్లా ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకోనున్నారు. ప్రతి పల్లె, పట్టణంలో గణనాథుని విగ్రహాలు కొలువుదీరాయి. ఏటా భాద్రపద మాసం శుక్ల చవితిని వినాయకచవితిగా జరుపుకుంటాం. వినాయక చవితి రోజు నుంచి వివిధ ప్రదేశాల్లో తొమ్మిది రోజుల వరకు నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల సందర్భంగా వివిధ సాహిత్య, సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు భక్తులను అలరిస్తారు.



సైకత వినాయకుడు



సిద్ధంగా పత్రి

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ఒంగోలు కార్పొరేషన్ : భారత కాలుష్య నియంత్రణ మండలి, ఒంగోలు నగరపాలక సంస్థ సంయుక్త నిర్వహణలో మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను గురువారం పంపిణీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ నగర ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వినియోగించాలన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి విగ్రహాలు వాడటం ద్వారా అవి నీటిలో కరగడానికి అనేక రోజులు సమయం పడుతుందని, పర్యావరణానికి హాని కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈఈ శ్రీనివాస్, ప్రొటక్టర్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి చంద్రారెడ్డి పాల్గొన్నారు.



విగ్రహాలు పంపిణీ చేస్తున్న కమిషనర్ వెంకటకృష్ణ

ట్రాన్స్‌జండర్స్‌కూ పెన్షన్లు!



ట్రాన్స్ జండర్స్‌తో మాట్లాడుతున్న అరుణ

ఒంగోలు కలెక్టరేట్ : రాష్ట్రంలో ట్రాన్స్ జండర్స్‌కూ పెన్షన్లు ఇచ్చే యోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారని ఆంధ్రప్రదేశ్ మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ చెప్పారు. స్థానిక సమితి కార్యాలయంలో గురువారం ట్రాన్స్ జెండర్ ప్రతినిధులు అభినందనలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అరుణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15వేల మంది ట్రాన్స్ జండర్స్ ఉంటారని, వారందరికీ సమాజంలో గుర్తింపు ఇచ్చే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ట్రాన్స్‌జెండర్ నాయకురాలు దుర్గ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ట్రాన్స్ జెండర్ బోర్డు లేదన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఉందని, ఆ విధంగా రాష్ట్రంలో కూడా బోర్డునే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి. దుర్గా, కే. ప్రియాంక, ఎం. స్వీటీ, పూజ, షర్మిలా, షేక్ బేగం, బి. అంకిత పాల్గొన్నారు.

విద్యార్థి సంఘాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్ : విద్యార్థుల సమస్యలపై ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. సుధాకర్, ఏఐఎస్ఎఫ్ కో కన్వీనర్ పి. పృధ్వీకుమార్‌లు కోరారు. స్థానిక పీడీఎస్‌యూ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు విద్యార్థుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహించామనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. కర్నూలు సంఘటనపై వాస్తవాలు తెలుసుకోకుండా జిల్లాలో ప్రైవేటు విద్యా సంస్థల ఐక్యవేదిక నాయకులు బంద్ చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. వినోద్, సిహెచ్. విక్రమ్, ఎం. సింగ్, వి. జీవన్ పాల్గొన్నారు.

29న ఒంగోలులో క్రీడా పోటీలు

ఒంగోలు కార్పొరేషన్ : జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 29వ తేదీ ఉదయం నగరంలోని డీఆర్ఆర్ఎం హైస్కూలులో 19 ఏళ్ల లోపు బాల, బాలికల విభాగంలో వాలీబాల్, కబడ్డీ, హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఆర్కే యతిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలలో విజేతలకు అదే రోజు సాయంత్రం 4గంటలకు బహుమతి ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు వివిధ జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులకు అతిథుల చేతులమీదుగా సన్మానిస్తామని తెలిపారు.

సంధ్యారాణి సేవలు ప్రశంసనీయం

ఒంగోలు వ్యవసాయం : డాట్ కో-ఆర్డినేటర్ పి.సంధ్యారాణి సకాలంలో రైతులకు ఉచిత సలహాలు ఇచ్చి వారికి ఎంతో మేలు చేశారని, ఆమె చేసిన సేవలను అధికారులు పలువురు కొనియాడారు. స్థానిక ఏరువాక కేంద్రంలో కో-ఆర్డినేటర్, సీనియర్ సైంటిస్టుగా పనిచేస్తున్న సంధ్యారాణి ప్రిన్సిపల్ సైంటిస్టుగా తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీకి ఉద్యోగోన్నతిపై వెళుతున్న సందర్భంగా ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ కె.సుబ్బారావు, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ సత్తార్, డాట్ శాస్త్రవేత్త రమేష్, రమణయ్యలు వ్యవసాయశాఖాధికారులు యుగంధర్‌రెడ్డి, హరికృష్ణ, రమేష్‌బాబు, కాంచన, కిషోర్‌బాబు, ఆదర్శ రైతులు మండవ శ్రీనివాసరావు, బొల్లాపల్లి కృష్ణ మూర్తి, హరిశ్చంద్రా రెడ్డి పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళను ఢీకొట్టిన వాహనం

ఒంగోలు క్రైం : జాతీయ రహదారిపై వెంగముక్కలపాలెం క్రాస్ రోడ్డు వద్ద ఈ నెల 23వ తేదీ తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో సుమారు 45 ఏళ్ల వయస్సుగల మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అపస్మారక స్థితిలోకి వెళ్లింది. స్థానికులు సమాచారం మేరకు 108 వాహనం ద్వారా బాధితురాలిని రిమ్స్‌కు తరలించారు. ఇప్పటికీ ఆమె అపస్మారక స్థితి నుంచి తేరుకోలేదు. ఈ మేరకు తాలూకా పోలీస్ స్టేషన్ ఏఎస్సై పి.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె పూర్తి వివరాలు తెలియరాలేదు.



కోమాలో ఉన్న మహిళ

మండపాల వద్ద అక్రమంగా విద్యుత్ వాడితే చర్యలు

అద్దంకి: అద్దంకి, కొరిశపాడు, పంగులూరు మండలాల్లోని గ్రామాల్లో వినాయక విగ్రహాల మండపాల వద్ద అక్రమ విద్యుత్ వాడకానికి పాల్పడితే భారీ మొత్తంలో అపరాధ రుసుం విధించడం జరుగుతుందని విద్యుత్ ఏడీఏ శ్రీనివాసులు గురువారం తెలిపారు. వినాయక విగ్రహాల మండపాల కోసం తాత్కాలిక అనుమతి కింద 1000 వాట్స్‌కు రూ.2350, 1500 వాట్స్‌కు రూ.3100, 2 వేల వాట్స్ కు అదనంగా ప్రతి 500 వాట్స్‌కు రూ.750 చొప్పున చెల్లించి తగు రశీదును తీసుకోవాలన్నారు. తనిఖీల సమయంలో ఆ రసీదులను చూపించాలని కోరారు.

మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

వాడవాడలా చవితి సందడి ● సిద్ధమైన మండపాలు ● భారీగా విగ్రహాల కొనుగోలు ● పలుచోట్ల మట్టి ప్రతిమల పంపిణీ


అద్దంలో విగ్రహాల పంపిణీ చేస్తున్న కమిషనర్ నారాయణరావు


సేవాస్ఫూర్తి కమిటీ ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ


కళామందిర్ థియేటర్ పక్కన ఏర్పాటు చేసిన వినాయకుని మండపం


వెల్లలచెరువులో ఏర్పాటు చేసిన 5.5 అడుగుల మట్టి వినాయకుడు

అద్దంకిటౌన్ : వినాయక చవతి పండుగ సందర్భంగా అద్దంకి పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. శుక్రవారం చవితిని పురస్కరించుకుని గురువారం సాయంత్రం వినాయక విగ్రహాల కొనుగోలు చేసేందుకు ఇతర గ్రామాలు నుంచి వాహనాలలో చిన్నలు, పెద్దలు భారీగా తరలి వచ్చారు. అలాగే వినాయక విగ్రహాలు కోసం మండపాలను సిద్ధం చేస్తున్నారు. స్థానిక కళామందిర్ థియేటర్ పక్కన, బంగ్లారోడ్డు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక బజార్, చినగానుగపాలెం, గ్యాస్ గోడౌన్ రోడ్డు, రామటాకీస్ పక్క బజార్‌తో పాటు తదితర ప్రాంతాలల్లో పెద్దఎత్తున మండపాలను ఏర్పాటు చేసి విద్యుత్ అలంకరణలు చేశారు. పట్టణంలోని వివిధ షాపుల వారు వినాయక విగ్రహాలు, పూజ సామాగ్రి, ఇతర వస్తువును బయట ప్రదర్శనగా పెట్టారు.

మట్టి విగ్రహాల పంపిణీ

అద్దంకి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని నగర పంచాయతీ కమిషనర్ నారాయణరావు కోరారు. అద్దంకి ఆర్టీసీ బస్టాండ్ ఎదురు వెంకటరమణ స్వీట్ షాపు వద్ద ప్రకాశం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1987-88 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు నవచేతన సేవా సమితిగా ఏర్పడి గురువారం మట్టి వినాయక ప్రతిమలను ఉచిత పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ నారాయణరావు ప్రారంభించారు. 1000 విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిన్ని సత్యనారాయణ, పి.కృష్ణమోహన్, డీటీ రవి, చుండూరి మురళీసుధాకర్, కోటపోతుల ఏడుకొండలు, పరిటాల ఆదినారాయణ, వెంకట్రావు, శ్రీను, మారుతి, శివ పాల్గొన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో గోనుగుంట సుబ్బారావు తయారు చేసి ఉచితంగా అందజేసిన మట్టి వినాయక విగ్రహాలతో పాటు 1989-90 టెన్త్ బ్యాచ్ సేవా స్ఫూర్తి కమిటీ ఆధ్వర్యంలో 500 మట్టి వినాయక విగ్రహాలను సీఐ హైమారావు, తహసీల్దార్ బ్రహ్మయ్య, కమిషనర్ నారాయణరావు ఆధ్వర్యంలో పంపిణీ చేపట్టారు. భవనాశి చెరువులో, గుండ్లకమ్మ ఊట బావుల వద్ద ప్లాస్టర్ఆఫ్‌పారీస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం చేయకూడదని కమిషనర్ నారాయణరావు సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బరాజు, జ్యోతి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో గరటయ్య కాలనీలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు నర్రా శ్రీలక్ష్మి, యర్రమోతు రమేష్, మన్నం (తిమూర్తులు, పోపూరి నరసింహారావు, కాకర్ల వెంకటేశ్వర్లు, సందిరెడ్డి శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి పాల్గొన్నారు.

సంతమాగులూరు: వినాయకచవితి సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సంతమాగులూరు మండలంలో 100కు పైగా వినాయక విగ్రహాలు నెలకొల్పేందుకు ఆయాగ్రామాల యువకులు కమిటీలుగా ఏర్పడ్డారు. భారీ మట్టి విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. వెల్లలచెరువు గ్రామంలో గల తిరుమల డైరీలో 5.5 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

పంగులూరు: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం గణపతి పూజలు నిర్వహించేందుకు గ్రామగ్రామాన విగ్రహాలు కొలువుదీరాయి. పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా పందిళ్లు ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే గొట్టిపాటికి వెంపరాల నాయకుల సంఘీభావం


వెంపరాల నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

అద్దంకి: అద్దంకి మండలం వెంపరాల గ్రామంలోని టీడీపీకి చెందిన కరణం వర్గీయులు గురువారం రాత్రి జొన్నతాళి వద్ద ఉన్న క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ అందరు కలిసి కట్టుగా సమన్వయంతో వ్యవహరించి గ్రామాభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇందుకు తనవంతు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యేకు సంఘీభావం తెలిపిన వారిలో మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ పాపసాని నారాయణ, సర్పంచ్ కంచర్ల రాఘమ్మ కుమారులు వెంకటరావు, నాగేశ్వరరావు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు మాదాల రామయ్య, యర్రా రాంబాబు, అన్నం ముసలయ్య, పావులూరి నారాయణ, యడ్లపల్లి పౌలు, మున్నంగి రామారావు, ఏసుపాదం, మురికిపూడి ఏసుదయలతో పాటు సుమారు 200 మంది ఉన్నారు.

కొరిశపాడు మండలం బొడ్డువానిపాలెంకు చెందిన ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ నేరెళ్ల శ్రీనివాసరావు (పెద్దబ్బి) ఎమ్మెల్యే రవి కుమార్‌ను కలిసి సంఘీభావం తెలిపారు.

మురుగు ప్రవాహానికి అడ్డంకుల తొలగింపు

అద్దంకి: అద్దంకిలో నామ్ రోడ్డు వెంబడి సైడ్‌డ్రైన్‌లో సక్రమంగా నీరు ముందుకు సాగక నెలల తరబడి నిలిచి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దుర్వాసన భరించలేక స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే వాసవినగర్ లో సత్యనారాయణ కలామందిర్ ఎదురు చిన్నారి రోవిన్ విషజ్వరంతో మృతిచెందాడు. దీంతో కదిలిన నగరపంచాయతీ సిబ్బంది నామ్ రోడ్డు వెంబడి సైడ్‌డ్రైన్ లో నిలిచి పోయిన మురుగు ముందుకు సాగేలా ఎస్కకవేటర్‌తో పూడికతీత పనులు చేపట్టారు. నగర పంచాయతీ ఏఈ శ్రీరామమూర్తి పర్యవేక్షించారు. ద్వారకానగర్‌లో కూడా ఓ చిన్నారికి డెంగ్యూ జ్వరంగా నిర్ధారణకావటంతో ఆ ప్రాంతంలో కూడా మురుగు నిల్వ ఉండకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఖలీఫాతుల్లా బాషా

అద్దంకిటౌన్ : బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా ఈ నెల 28,29,30 వ తేదీల్లో రాష్ట్ర పర్యటించనున్న సందర్భంగా జిల్లాలోని మైనార్టీలందరూ పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖలీఫాతుల్లా బాషా కోరారు. గురువారం అద్దంకి వచ్చిన ఆయన స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో విలేఖరులతో మాట్లాడారు. మైనార్టీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, సమస్యలను అమిత్‌షా దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు, పట్టణ అధ్యక్షుడు జవ్వాజి నాగమల్లి, కొండ్రగుంట శ్రీనివాసరావు, పఠాన్ సాజిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపాలెం వీఆర్ఏ మృతి

చక్రాయపాలెం(అద్దంకిరూరల్): చక్రాయపాలెం వీఆర్ఏగా విధులు నిర్వహిస్తున్న కనపర్తి ఆంజనేయులు(61) అనారోగ్య కారణంతో బుధవారం తన స్వగృహంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆంజనేయులు మృతదేహాన్ని తహసీల్దార్ బ్రహ్మయ్య సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేలు అందజేశారు. వీరితో పాటు ఆర్ఐ విజయశేఖరరెడ్డి, వీఆర్వో సత్యనారాణ, సిబ్బంది నివాళులర్పించారు.

వైద్యశాలలో అన్నదానం

అద్దంకిటౌన్ : అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో గురువారం మదర్‌థెరిస్సా మహిళ మండలి ఆధ్వర్యంలో 150 మందికి అన్నదానం జరిగింది. అద్దంకిలోని ఆకుల రామకృష్ణ కుమారుడు రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా వైద్యశాలలో కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. దాతల సేవలను డాక్టర్ నాగభూషణం, డాక్టర్ శశికాంత్ , డాక్టర్ జ్యోతి, కరి సుబ్బారావు, కె.అనంత రామకృష్ణ, మహిళ మండలి అధ్యక్షురాలు కొమ్ము సులోచిన అభినందించారు.

విస్తృతంగా పచ్చిరొట్ట పంటల సాగు


కొత్తరెడ్డిపాలెంలో సాగులో ఉన్న జీలుగ

అద్దంకి రూరల్: అద్దంకి మండలంలోని పలు గ్రామాల్లో రైతులు పచ్చిరొట్ట ఎరువు పంటల సాగు చేపట్టారు. గతంలో అత్యధిక రైతులు రసాయన ఎరువులపై ఆధారపడేవారు. దీంతో భూసారం తగ్గటమే కాకుండా రైతులపై వ్యయ అధికమయ్యేది. వ్యవసాయాధికారులు చేపట్టిన అవగాహనా సదస్సుల వల్ల పచ్చిరొట్ట సాగుపై ఆసక్తి పెరిగింది. దీంతో పిల్లిపెసర, జీలుగ, జనుము వంటి పంటలను సాగుచేస్తున్నారు. గతంలో 50 శాతం రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలను ప్రభుత్వం పంపిణీ చేయగా ప్రస్తుతం 75శాతం రాయితీతో రైతులకు అందజేశారు. దీంతో పలు గ్రామాల రైతులు మాగాణి, మెట్ట పొలాల్లో కూడా సాగు చేశారు. మండలంలో ఇప్పటి వరకు దాదాపు 150 హెక్టార్లలో ఈ సాగు చేపట్టారు.

భూసారాన్ని పెంచుతుంది



పచ్చిరొట్ట పంటల సాగువల్ల భూమి సారవంతమవుతుంది. రసాయన ఎరువులు వాడకం తగ్గటం వల్ల రైతులకు పెట్టుబడి తగ్గి ఆదాయం పెరుగుతుంది. గ్రామాల్లో అవగాహన కల్పించడంతో గతేడాది కంటే ఈ సంవత్సరం సాగు గణనీయంగా పెరిగింది.

- కె.రమేష్, ఏవో, అద్దంకి

సినిమాగైడ్

అద్దంకి

కళామందిర్ - జయ జానికీ నాయక
శ్రీరామ - అర్జున్‌రెడ్డి
వీఎన్ఎస్- వివేకం
మినీవిఎన్ఎస్ - నేనేరాజు-నేనేమంత్రి

చెరువును తలపిసున్న రోడ్డు

వేటపాలెం: వేటపాలెంలో గురువారం కురిసిన భారీ వర్షం కురిసింది. రైల్వేస్టేషన్‌రోడ్డులో దాదాపు అడుగు మేర నీరు నిలిచి నిలిచి చెరువును తలపిస్తోంది. దీంతో పాదచారులు, ద్విచక్రవాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. అధికారులు నీటిని వెంటనే పక్కకు మళ్లించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



బీబీహెచ్ కళాశాల వద్ద నిలిచిన వర్షపునీరు

మట్టి గణపతినే పూజిద్దాం!

చవితికి ఏర్పాట్లు పూర్తి ● పలు సంస్థల ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ



చీరాలలో మట్టి విగ్రహాలపై అవగాహన ర్యాలీ



గరల్స్‌హైస్కూల్‌లో మట్టి విగ్రహాలు తయారు చేసిన విద్యార్థినులు

చీరాల: వినాయకచవితిని పురస్కరించుకుని శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ప్రజలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం గురువారం భక్తులు వినాయక విగ్రహాలను భారీ ఎత్తున కొనుగోలు చేశారు. కాగా మున్సిపల్ చైర్మన్ మోదడుగు రమేష్‌బాబు సూచనల మేరకు 12వ వార్డు కౌన్సిలర్ ఆకురాతి భారతి ఆధ్వర్యంలో ఏసీఎస్ ప్రతినిధులు మట్టి వినాయకుడిని పూజించాలంటూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వినాయకుని వేషధారణలో ఉన్న చిన్నారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.గరల్స్‌హైస్కూల్‌లో విద్యార్థినిలు గురువారం మట్టి వినాయకులను స్వయంగా తయారు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పీ.వీ.బాబు, సైన్స్ ఉపాధ్యాయురాలు హైమావతి, మన్నవ మురళీకృష్ణ, పవని భానుచంద్రమూర్తి పాల్గొన్నారు. ప్రొటెక్స్ సంస్థ, కాలుష్యనియంత్రణ సంస్థల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం స్థానిక కూరగాయలమార్కెట్ వద్ద 500 వినాయకుని మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీచేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుని విగ్రహాలనే పూజించాలని ప్రజలకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. చీరాల ఇంజనీరింగ్ కళాశాల హెచ్ అండ్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం మట్టివినాయకులను పూజించాల్సిన ఆవశ్యకతపై సంయుక్త కార్యదర్శి తేళ్ల అశోక్‌కుమార్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్‌పారిస్ వలన కలిగే అనర్థాలను వివరించారు.



ఈపూరుపాలెం మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న సభ్యులు



చీరాలలో పత్రి కొనుగోలు చేస్తున్న ప్రజలు



వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న కమిషనర్



బీబీహెచ్ కళాశాలలో మట్టి విగ్రహాల పంపిణీ

చీరాలఅర్బన్ : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుని విగ్రహాలనే పూజించాలని, ఇందుకోసం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమలు ఉచితంగా పంపిణీచేస్తున్నట్లు రోటరీ అధ్యక్షుడు డాక్టర్ వరికూటి అమృతపాణి పేర్కొన్నారు. స్థానిక రోటరీకమ్యూనిటీహాలులో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అమృతపాణి, సీనియర్ న్యాయవాది బండారుపల్లి హేమంత్‌కుమార్, అసిస్టెంట్ గవర్నర్ ఎం.వి.రమణారావు తదితరులు మాట్లాడుతూ ఐఎల్‌టీడీ కంపెనీ ఉద్యోగులకు మట్టి వినాయకుని విగ్రహాల పంపిణీ చేసినట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం 6 నుంచి పాతఫేవరేట్ హోటల్ వద్ద ప్రతిమలు పంపిణీ చేస్తామని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో క్లబ్ ప్రతినిధులు ప్రసాద్, గుర్రం రాఘవరావు పాల్గొన్నారు. ఏపీ కాలుష్యనియంత్రణమండలి ఆధ్వర్యంలో పాతచీరాల ప్రొటెక్ట్‌సంస్థ నిర్వహణలో స్థానిక మార్కెట్‌సెంటర్‌లో గురువారం సాయంత్రం మట్టి వినాయకుని విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ పి.శ్రీనివాసరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పారిశుధ్యపర్యవేక్షణాధికారి రాంభూపాల్‌రెడ్డి, డి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చీరాలరూరల్ : వెంకట్ రేణు ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం ఈపూరుపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముంగా రంజిత్‌బాబు, ఎం.రాజా, ఎస్.రాజేష్‌బాబు, తమ్మన పవన్‌కుమార్, రంగిశెట్టి లక్ష్మి, హెచ్‌ఎం ఎం.వెంకటేశ్వర్లు, కూరపాటి పూర్ణచంద్రరావు, బి.రజనీ పాల్గొన్నారు.

చీరాలటౌన్ : వినాయకచవితిని పురస్కరించుకునిచీరాల పట్టణంలో కూరగాయల మార్కెట్‌సెంటర్‌లో గురువారం సాయంత్రం భక్తులతో రద్దీ నెలకొంది. వినాయకపత్రి కోసం వేలాదిమంది ప్రజలు రావడంతో మండల రెవెన్యూ కార్యాలయ పరిసరాలు కిటకిటలాడాయి. రకరకాల పూలు, పండ్లు, విగ్రహ అలంకరణ సామగ్రిని భక్తులు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు కూరగాయలమార్కెట్ నుంచి సంఘం థియేటర్ వరకు వాహనాల రాకపోకలను నిలిపి వేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

వేటపాలెం: హృదయా వెల్ఫేరే అసోసియేషన్ ఆధ్వర్యంలో వేటపాలెంలోని బండ్ల బాపయ్య హిందూ జూనియర్ కళశాల విద్యార్థులకు, స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో వినాయక మట్టి విగ్రహలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు డీవీఆర్. నాగరాజు, జనరల్ సెక్రటరీ గుగ్గిలం శ్రీహరి, పింజల సురేంద్ర, మంకెన అరుణ్‌కుమార్, మందారుపు రమేష్, పేరిశెట్ల బ్రహ్మయ్య, బోడ్డు వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పలమర్తి బాలసుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం ఎన్.ఏసుదాసు, వైస్ ప్రెసిండెంట్ శ్రీనివాసగుప్త పాల్గొన్నారు.

మైనర్ బాలిక కేసులో నిందితుడి అరెస్ట్

చీరాలటౌన్ : మైనర్ బాలికను ప్రేమపేరుతో తీసుకొచ్చిన కేసులో నిందితులను చీరాల డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్‌ను గురువారం అరెస్ట్ చేశారు. చీరాల టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇటీవల చీరాల పట్టణ పరిధిలో ఒక మైనర్‌బాలికను జాండ్రపేటకు చెందిన డేవిడ్ ప్రేమపేరుతో తీసుకుని వెళ్లిపోయి బంధువుల ఇంట్లో దాచాడు. దీనిపై కేసు నమోదైన నేపథ్యంలో ఈ నెల 16న నిందితుడు డేవిడ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.

కాగా నిందితుడికి ఆశ్రయం కల్పించిన జాండ్రపేటకే చెందిన విజయ్‌కుమార్‌ను గురువారం డీఎస్పీ ప్రేమ్‌కాజల్ అరెస్ట్ చేశారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

ముండ్లమూరు : వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా పొందాలని ఎస్సై పి.బాలరంగయ్య తెలిపారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ అనుమతి లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవన్నారు. నిమజ్జనం తేదిని కూడా అనుమతి పత్రంలో ఖచ్చితంగా రాయలన్నారు. పాటకచేరిలు వంటివి నిర్వహించరాదన్నారు.






ఒంగోలులోని ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న శింగారెడ్డి, ఓబులరెడ్డి, వెంకటరెడ్డి, చింపిరమ్మ

మంచం పట్టిన తురకపాలెం

- జ్వరాలు వస్తే ప్రయివేట్ ఆస్పత్రులే గతి
- అల్లాడుతున్న జ్వరపీడితులు
- చర్యలు తీసుకోని వైద్య ఆరోగ్య శాఖ

తాళ్లూరు : జ్వరాలు వస్తే చికత్స కోసం ప్రయివేట్ ఆస్పత్రులకు వేలకు వేలు ధారబోయాల్సి వస్తోందని మండలంలోని తురకపాలెం గ్రామస్థులు గగ్గోలు పెడుతున్నారు. గ్రామంలో జ్వరాలు విజృంభించాయి. 15 రోజులుగా వందల సంఖ్యలో ప్రజలు జ్వరాల బారినపడుతున్నారు. ఒళ్లు, కాళ్లు, కీళ్లతో మంచాన పడి స్థానిక వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నా నయంకావడంలే దు. దీంతో ఒంగోలు వెళ్లి కార్పొరేట్ ఆస్పత్రుల్లో అధక మొత్తంలో డబ్బులు చెల్లించి వైద్యం చేయించుకుంటున్నారు. ఒంగోలులోని వివిధ ప్రయివేట్ ఆసుపత్రుల్లో మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడు బి.ఓబులరెడ్డి, చంద్రగిరి చినవెంకటేశ్వర్లు, అంబటి జయరామిరెడ్డి, వెంకట్యూరెడ్డి, కుమ్మిత జయ, చింపిరమ్మ, సుబ్బారెడ్డి, యాతం జయలక్ష్మి, అంబటి శింగారెడ్డి, నేత్ర, కుమ్మితబుల్లెమ్మ, అడవపాటి వెంకటేశ్వర్లు లతో పాటు దాదాపు 200 మందికిపైగా జ్వరంతో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక స్తోమత లేని వారు ఇంటి దగ్గరే ఉంటూ ఆర్ఎంపీలు ఇచ్చిన మందులను వాడుతున్నారు.

కొందరు జ్వరపీడితులు తూర్పుగంగవరం గ్రామంలోని ఆర్ఎంపీల వద్దకు వెళ్లి రెండు రోజుల పాటు చికిత్సలు తీసుకున్నా జ్వరాలు అదుపులోనికి రాక పోవడంతో ఒంగోలులో ప్రయివేట్ వైద్యశాలలకు పరుగులు పెడుతున్నారు. అక్కడి వెళ్లగానే డెంగ్యూ లక్షణాలు ఉన్నాయని, ప్లేట్‌లెట్స్ తగ్గి, 35 వేలకు పడి పోయాయని భయపెడుతూ కార్పొరేట్ వైద్యులు ఆసుపత్రుల్లోనే ఉంచుతున్నారు. జ్వరం సోకిందంటే ప్రతి వ్యక్తికి రూ. 40 వేల నుంచి 50 వేల వరకు వ్యయం చేయాల్సి వస్తోంది. ఇంత జరుగుతున్నా వైద్యశాఖ సిబ్బంది గ్రామం వైపు కన్నెత్తి చూడటం లేదు.

జ్వరాలు అపరిశుభ్రత వల్ల వస్తున్నాయో, లేక కలుషిత నీరు కారణమో తెలియడం లేదు. పంచాయతీ సిబ్బంది మొక్కుబడిగా బ్లీచింగ్ చల్లించి చేతులు దులుపులుపుకుంటు న్నారు. ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి, వైద్య శిబిరం, ఏర్పాటు చేసి, సరైన వైద్యం అందజేసి జ్వరాలను అదుపులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే గ్రామంలో జ్వరాలకు మూలాన్ని కనుగొని నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అర్హులకు రుణాల మంజూరు

ముండ్లమూరు : అర్హులైన పేదలను గుర్తించి వారికి బ్యాంకుల ద్వారా రుణాలను అందజేస్తామని ఈవోఆర్‌డీ బి.చూడామణి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీలు 199 మంది, కాపులు 110 మంది దరఖాస్తులు సమర్పించారన్నారు. ఆయా బ్యాంకులకు ఇచ్చిన టార్గెట్‌ల ప్రకారం లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో ఈదర, మారెళ్ళ, పెద ఉల్లగల్లు, దర్శి బ్యాంకుల మేనేజర్లు, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, సాయిభార్గవ, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, వేణు, రమేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వినాయకచవితికి ఏర్పాట్లు ముమ్మరం



విగ్రహాలను తరలిస్తున్న దృశ్యం

దర్శి : మండలంలో వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాటు చేస్తున్నారు. దర్శి పట్టణంతో పాటు గ్రామాల్లో సైతం భారీగా విగ్రహాలను నెలకొల్పుతున్నారు. చవితి రోజు విగ్రహాలు ఏర్పాటు చేసి 5 రోజులు, 9 రోజులు ఉత్సవాలు నిర్వహించి నిమజ్జనం చేస్తారు. (పజలందరూ మట్టి విగ్రహాలు వాడాలని స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు ప్రచారం చేస్తున్నారు. గృహాల్లో అధిక శాతం మంది మట్టి విగ్రహాల ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నారు.

గతంలో వర్గాల వారీగా, పార్టీల జెండాలతో విగ్రహాలు నెలకొల్పారు. రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఈ ఏడాది పోలీసులు స్పష్టమైన సూచనలు చేశారు. పాట కచేరిలకు, నృత్య ప్రదర్శనలకు పోలీసులు అనుమతులు ఇవ్వడం లేదు. కేవలం భక్తి సంబంధమైన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలకు అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేయడంతో నిర్వాహకులు అందుకు అనుగుణంగానే ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

ముండ్లమూరు : వినాయకచవితిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటుకు ముమ్మర ఏర్పాటు చేశారు. ఇప్పటికే విగ్రహాలను గ్రామాలకు చేరుకున్నాయి. యువకులు పందిళ్లు, మందిరాలు వేసి సుందరంగా అలంకరించారు.

విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

దొనకొండ : వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా పొందాలని ఎస్సై కె.అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం జరిగి న విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసేవారు పోలీస్, విద్యుత్‌శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసినా లౌడ్ స్పీకర్లు, నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రెవున్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

దొనకొండ : గ్రామాల్లో రైతుల సమస్యల పరి ష్కారం కోసం చేపడుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని పోలేపల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించా రు. ఆన్‌లైన్ పట్టాదారు పాసుపుస్తకాల మం జూరుకు వచ్చిన దరఖాస్తులు, దీర్ఘకాలిక రెవెన్యూ, భూ ముల ఆన్‌లైన్ సమస్యలపై రైతులతో చర్చిం చి తక్షణమే పరిష్కరించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్, వీఆర్వో వై గురువారావు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

దర్శి : మండలంలోని తూర్పు వెంకటాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఆరుగురు ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.రఘురామయ్య మా ట్లాడుతూ ఉన్నత పా ఠశాల అభివృద్ధికి ఉ పాధ్యాయులు ఎంతో కృషి చేశారని ప్రశంసించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

కురిచేడులో వర్షం

కురిచేడు : కురిచేడలో గురువారం ఉదయం వర్షం కురిసింది. అరగంట పాటు మంచి వర్షం కురవడంతో మిర్చి, పొగనాట్లు వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. నాట్లు వే సేందుకు నారు కోసం నారమళ్ల కేంద్రాల వద్దకు పరుగులు తీ శారు. దీంతో పొగానా రు, మిర్చినారుకు డిమాండ్ ఏర్పడింది.



పొగానారు తీస్తున్న కూలీలు

వెలుగు ఆధ్వర్యంలో కంది సాగు

దొనకొండ : వెలుగు ఆధ్వర్యంలో మండలంలో వెంకటాపురం, పెద్దన్నపాలెం, గంగదేవిపల్లె, ఎర్రబాలెం గ్రామాల్లో 11 ఎకరాల్లో ప్రయోగాత్మకంగా గురువారం కంది సాగు కార్యక్రమం చేపటినట్టు వెలుగు ఏపీఎం మాణిక్యరావు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌పీవో కోఆర్డినేటర్ జి.ప్రసన్న కుమార్, ఫార్మర్ మిత్రాలు కొటేశ్వరరావు. వెంకటరావు, రైతు సంఘ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.



కందినారు నాటిస్తున్న వెలుగు సిబ్బంది

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన దీపిక

దొనకొండ : పట్టణంలోని స్థానిక వివేకానంద ఉన్నత పాఠశాల విద్యార్థిని ముడుమాల దీపిక ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎంవీ సురేష్‌బాబు తెలిపారు. మార్చిలో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో 9.2 పాయింట్లు సాధించి త్రిపుల్ ఐటీకి దరఖాస్తు చేసుకోగా శ్రీకాకులంలోని త్రిపుల్ ఐటీ క్యాంపస్‌కు ఎంపికైనట్లు వివరించారు. దీపికను ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, శివ కొటేశ్వరరావు, తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు బొకేలు అందజేసి అభినందించారు.



దీపికను అభినందిస్తున్న ఎంపీపీ

ముండ్లమూరు మండలంలో భారీ వర్షం

ముండ్లమూరు : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఉదయం మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. మారెళ్ళ, తూర్పు కంభంపాడు, నూజిళ్ళపల్లి, సుంకరవారిపాలెం, నాయుడుపాలెం, బలరాంనగర్, రామకృష్ణపురం గ్రామాల్లో భారీ వర్షం పడింది.

సినిమాలు

దర్శి

వెంకటేశ్వర : ఫిదా
శ్రీనివాస : లై
శివశంకర్ : జయ జానికి నాయక
భాస్కర్ : నేనే రాజు నేనే మంత్రి

మట్టి విగ్రహాలను వినియోగించాలి

దర్శి : పట్టణంలోని పొట్టి శ్రీరాములు కళాశాల ఆధ్వర్యంలో గురువారం రాత్రి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతు బాధ్యతగా పట్టణ వాసులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు కళాశాల డైరెక్టర్లు వైవీ సుబ్బయ్య, డాక్టర్ పెద్దిరాజులు తెలిపారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించారు.

నేడు మట్టి విగ్రహాలు పంపిణీ..

రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం దర్శి బస్టాండ్ సెంటర్‌లో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేయనున్నారు. ప్రతి ఏడాది స్వచ్ఛంద సంస్థలు వేలాది విగ్రహాలను పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ ఏడాది కూడా ప్రజలకు ఉచితంగా మట్టి విగ్రహాలను అందజేస్తున్నారు.

దర్శి : వినాయకచవితి ఉత్సవాలకు మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరుతూ మండలంలోని తూర్పు చౌటపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం ఎం.రామమూర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు దోహదం చేస్తాయన్నారు. పూర్వీకులు పాటించిన సంప్రదాయాలకు అనుగుణంగా పండుగ జరుపుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు, రసాయనాలు కలిపిన రంగులతో చేసిన విగ్రహాలను వాడటం వల్ల వాతావరణం కలుషితమవుతుందని పేర్కొన్నారు.


ర్యాలీ చేస్తున్న విద్యార్థులు


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

కురిచేడులో..

కురిచేడు : గణనాథుల విగ్రహాలు గ్రామాలకు తరలాయి. దర్శి, వినుకొండల నుంచి పెద్ద పెద్ద వినాయక విగ్రహాలను ట్రాక్టర్లు, ఆటోలో గ్రామాలకు బ్యాండ్ మేళాలతో గురువారం తరలించారు. గతంలో కంటే ఈ సంవత్సరం మండలంలో వినాయక విగ్రహాల సంఖ్య పెరిగినట్లుగా తెలుస్తుంది. ఖర్చులకు వెనుకడక యువకులు విగ్రహాలను కొనుగోలు చేస్తున్నారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

తాళ్లూరు : బీసీ, కాపు కార్పొరేషన్ రుణాల లబ్ధిదారుల ఎంపికకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 50 బీసీ రుణాలకు 102 మంది, 80 కాపు రుణాలకు 92 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.సత్యం, బ్యాంక్ మేనేజర్లు తాళ్లూరు సాల్మన్‌రాజు, రమణ, సుచంద్ర, లోకేష్ రుణాల కమిటీ సభ్యులు శాగంకొండా రెడ్డి, షేక్ పెదకాలేషా, నాగేశ్వరరావు, జి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.


తాళ్లూరులో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

గందరగోళంగా ఇంటర్వ్యూలు

కురిచేడు : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన ఇంటర్వ్యూలకు భారీ సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరయ్యారు. ఒక దశలో తొక్కిసలాట జరిగింది. ఉదయం బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు జరిగాయి. 234 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 171 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం నుంచి కాపు కార్పొరేషన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 539 దరఖాస్తు చేసుకోగా 340 మంది హాజరయ్యారు. కాపు కార్పొరేషన్‌కు దరఖాస్తుదారులు ఎక్కువగా హాజరు కావడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఎవరు ఇంటర్వ్యూలకు వెళ్తున్నారో ఎవరు బయటకు వస్తున్నారో తెలియని పరిస్థితి ఎదురైంది. కొంత సేపటి తరువాత అధికారులు చర్యలు తీసుకోవడంతో ఇంటర్వ్యూలు సజావుగా జరిగాయి. కార్యక్రమంలో ఎంపీపీ గడ్డం వెంకటరత్నమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధ బ్యాంకు మేనేజర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముండ్లమూరు : మండలంలోని నాయుడిపాలెం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. అందిన వివరాలు మేరకు మారెళ్ల గ్రామానికి చెందిన పాలపర్తి కొండయ్య బల్లికురువ మండలం సూర్యపల్లి గ్రామానికి చెందిన కత్తె పాపారావును లిఫ్ అడిగి ఎక్కాడు. ఇద్దరూ ద్విచక్రవాహనం వెళుతుండగా నాయుడిపాలెం వద్ద వచ్చేసరికి వాహనం అదుపుతప్పింది. ఈ సంఘటనలో కొండయ్య అక్కడిక్కడే మృతిచెందాడు. వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోతున్న పాపారావును స్థానికులు గుర్తించి అడ్డుకున్నారు. దీనిపై ఎస్సై బాలరామయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తికి జైలుశిక్ష, జరిమానా

తాళ్లూరు : మండలంలోని నాగంబొట్లపాలెం ఎంపీటీసీ సభ్యుడు జి.ఏబెల్ రాజుపై హత్యాయత్నం చేసిన కేసులోని గన్నెపూడి ఇస్సాక్‌కు ఆరేళ్ల జైలు శిక్ష, రూ. 1000 జరిమానా విధిస్తూ దర్శి ఏజేఎస్ కోర్టు న్యాయమూర్తి ఎస్.రమణయ్య తీర్పు ఇచ్చినట్లు ఎస్సై వి.మహేష్ గురువారం తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



తాళ్లూరు : మండలంలోని నల్లకొండసమీపంలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహాన్ని గురువారం గుర్తించారు. పోలీసుల కథనం మేరకు తూర్పుగంగవరం గ్రామ పంచాయతీ గుంటిగంగ సమీపంలో గల నల్లకొండ వద్ద వృద్ధుడి మృతదేహం పడి ఉంది. గొర్రెల కాపరులు మృతదేహాన్ని గుర్తించి సమాచారం ఇవ్వగా పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించారు. మృతుడు బుధవారం మరణించినట్లు భావిస్తున్నారు. మృతదేహానికి సమీపంలో మందు సీసా ఉండటాన్ని గుర్తించారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా బోధించాలి

దర్శి : ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ సంస్థలకు మించిన ఉత్తమ బోధన అందించాలని ఎంఈవో కె.రఘురామయ్య సూచించారు. మండలంలోని లంకోజనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వేమా రమణయ్య, నరసింహారావులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో నిర్వహించి రమణయ్య, నరసింహారావు అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. మౌలికవసతులు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు కె.కోటయ్య, ఉపాధ్యాయులు వై.చౌడిరెడ్డి, రాఘవరావు, సాంబయ్య, విద్యార్థులు, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులకు సన్మానం

కురిచేడు : మండలంలోని పడమర గంగవరం ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీ అయిన ఉపాధ్యాయినులు ఎం మారుతీ, జి. శోభారాణిలను గురువారం సన్మానించారు. హెచ్‌ఎం పి.ప్రేమానంద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో వస్రాంనాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌వీ శివయ్య, హరిప్రసాద్, మురళి, రఫియా, నాగమణి, శ్రీనివాసరావు, సువర్ణలక్ష్మీ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

పామూరు : తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని ఎస్సై ఉసా సాంబశివయ్య పేర్కొన్నారు. స్థానిక అక్షర జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం స్థానిక అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై మాట్లాడుతూ ఇష్టంతో చదివి ర్యాంకులు సాధించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. ఇంటర్ విద్య కీలకమని దురలవాట్లకు లోనై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. గత ఏడాది ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు యూ.హరిబాబు, ప్రిన్సిపాల్ కదిరి బాబూరంగారావు, మదరకేర్ విద్యాసంస్థ అధినేత రామబ్రహ్మం పాల్గొన్నారు.


మెమెంటోలు అందజేస్తున్న ఎస్సై సాంబశివయ్య

ప్రయివేట్ విద్యాసంస్థల బంద్

పామూరు : కర్నూల్ నగరంలో జరిగిన చిన్నపాటి సంఘటన ఆసరా చేసుకొని విద్యార్థి, కుల సంఘాల నాయకులు ప్రయివేట్ విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులపై భౌతిక దాడులు చేయడాన్ని నిరసిస్తూ ఏపీ టుటోరియల్ అండ్ కాన్వెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం ప్రయివేట్ విద్యాసంస్థలు బంద్ పాటించారు. స్థానిక మమ్మీడాడీ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఓమిగా విద్యాసంస్థల అధ్యక్షుడు కె.రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రయివేట్ సంస్థలపై దాడులు చేయడం సమంజసం కాదన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల పరిరక్షణ చట్టం తీసుకొని రావాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలోని ఆర్ఐ పి.మాధవరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీటీసీఏ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలి


మాట్లాడుతున్న డీఎస్పీ ప్రకాశరావు

పామూరు : వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ కె.ప్రకాశరావు కోరారు. స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో గురువారం సీఐ ఎం.రాజేష్‌కుమార్ అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో మండపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇతరులకు అసౌకర్యం కల్గకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఎస్సై ఉసా సాంబశివయ్య, ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు షేక్ రఫీద్, యు.హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి, సెంట్రింగ్ చాంద్‌బాషా, మణికంఠ స్వామి, షేక్ హాజీగౌస్,ఖాజాపీర్, మౌలానా, చాంద్, పాబోలు శివ, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రుణాల ఇంటర్వ్యూలకు పోటెత్తిన దరఖాస్తుదారులు

పామూరు : కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు దరఖాస్తుదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు జరిగాయి. మండలం మొత్తానికి 120 రుణాలు నిర్దేశించిగా వెయ్యి మందికిపైగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంటర్వ్యూల నిర్వహణకు కేవలం ఇండియన్, ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. ఎస్‌బీఐ, సిం డికేట్, ఆంధ్రాబ్యాంకు అధికారులు గైర్హాజరయ్యారు.


దరఖాస్తుదారుల వివరాలను పరిశీలిస్తున్న అధికారులు

పాఠశాలకు సహకారం

వెలిగండ్ల : మండలంలోని చోడవరం ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు విరాళాలు సేకరించి కలర్ జెరాక్స్ యంత్రాన్ని గురువారం బహూకరించారు. ఎస్ఎంసీ చైర్మన్ బాలనారాయణ రూ. 5 వేలు విలువగల ఫర్నీచర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో దాసుప్రసాద్ మాట్లాడుతూ గ్రామస్తులు స్వచ్ఛందంగా విరాళాలు వేసుకొని పాఠశాల అభివృద్ధికి వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పచ్చవ మాధవరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పగటివేళ ఆరని వీధి లైట్లు

పీసీపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం పట్టపగలే వీధి దీపాలు వెలుగుతూ కనిపించాయి. రాత్రివేళల్లో వెలిగే విద్యుత్ దీపాలను తెల్లవారే సరికి పంచాయతీ సిబ్బంది ఆపాలి. అయితే మండలంలో పెద్దన్నపల్లి, పడమటపల్లి, పీసీపల్లి, వెంగళాయపల్లి, ఇర్లపాడు గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పగలు కూడా వీధి లైట్లు వెలుగుతునే ఉన్నాయి. పగలు, రేయి అని తేడా లేకుండా వెలుగుతుండటంతో లైట్లు కాలిపోతున్నాయని విద్యుత్ సిబ్బంది తెలుపుతున్నారు. దీంతో పలు గ్రామాల్లో వీధులు రాత్రి వేళ అంధకారంలో ఉంటున్నాయి. కాలిపోయిన బల్బుల స్థానంలో కొత్తవి సకాలంలో ఏర్పాటు చేయడం సమస్యను పరిష్కరించకపోగా పగటి పూట వీధి లైట్లు వెలుగుతున్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


పెద్దన్నపల్లిలో పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు

సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు

లింగసముద్రం: లింగసముద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి కల్పన అధ్యక్షతన గురువారం ఎస్సీబీసీ, మైనార్టీ, కాపు కార్పోరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఈ ఇంటర్వ్యూ కార్యక్రమంలో ఎంపిడిఓ వై మహాలక్ష్మి స్థానిక కెనరా బ్యాంకు మేనేజరు అరుణకుమార్ పాల్గొన్నారు. లబ్దిదారుల ఎంపికను తరువాత ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కూలేందుకు సిద్ధంగా కమ్యూనిటీ హాల్

● **స్లాబు పెచ్చులూడి బయట పడిన ఇనుపచువ్వలు**

● **ఆందోళనలో కాలనీవాసులు**

లింగసముద్రం: మండలంలోని అన్నెబోయినపల్లి ఎస్సీ కాలనీలోని కమ్యూనిటీ హాలు శిథిలమైపోయింది. 1989వ సంవత్సరంలో నిర్మించిన ఈ కమ్యూనిటీ హాలు భవనం కాలనీవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. కాలనీకి చెందిన వారు ఈ కమ్యూనిటీ హాలు సమావేశాలు నిర్వహించుకోవడం జరుగుతుండేది అంతేగాక కాలనీలో పక్కాగృహాలు లేని సమయంలో ఈ కమ్యూనిటీ హాలు కాలనీవాసులకు తుపాను షెల్టర్‌గా కూడా ఉపయోగపడేదని చెప్పారు. అయితే ఇటీవల ఐదారు సంవత్సరాల నుంచి ఈ భవనం పైకప్పు స్లాబు పెచ్చులు ఊడి కింద పడడం, ఇనుపచువ్వలు బయట పడుతుండడంతో కాలనీవాసులు ఈ భవనాన్ని వినియోగించడం లేదు. అంతేగాక కమ్యూనిటీ హాల్‌గాను వినియోగం లోకి లేకపోవడంతో కిటికీలు, తలుపుల ద్వారబంధరాలు మాయ మయ్యాయి. ప్రస్తుతం కాలనీవాసులు ఏదైనా సమావేశాలు నిర్వహించుకోవాలన్నా అధికారులు కాలనీవాసులతో మాట్లాడాలన్నా బహిరంగ ప్రదేశాలలోనే చర్చిస్తు న్నారు. దీంతో అధికారులు, కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం శిథిలమైన భవనం ఎప్పుడు కూలిపోతోందోనని కాలనీవాసులు ఆందోళన చెందుతు న్నారు.అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


శిథిలమైన కమ్యూనిటీ హాలు


స్లాబు పెచ్చులూడిపోయిన దృశ్యం


తలుపు ద్వారబంధరాలు కనిపించని దృశ్యం

నూతన కమ్యూనిటీ హాలు నిర్మించండి



కాలనీలో శిథిలమైన కమ్యూనిటీ హాలును తొలగించాలి. శిథిలమైన కమ్యూనిటీ హాలు ఎప్పుడు కూలుతుందోనని కాలనివాసులు భయపడుతున్నారు. సమావేశాలు నిర్వహించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి.

● **బండ్లమూడి వెంకటేశ్వర్లు, కాలనీవాసి**

లింగసముద్రంలో ఓ మోస్తరు వర్షం


ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న నీరు

లింగసముద్రం:గురువారం రాత్రి నుంచి మండల కేంద్రమైన లింగసముద్రంతో పాటు పలు గ్రామాలలో ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి లింగసముద్రంలోని ప్రధాన రహదారులపై వర్షపు నీరు ప్రవహించింది. ఓ మోస్తరుగా కురిసిన వర్షానికి పత్తి, ఇతర మెట్టపంటలు జీవం పోసుకున్నాయి. ఇటీవల సుమారు నెల రోజుల నుంచి పగలు ఎండ కాయడం, రాత్రి వేళల్లో అడపాదడపా వర్షాలు కురుస్తూ విచిత్ర వాతావరణం నెలకొంది. వరణదేవుడు కరుణించి భారీ వర్షం కురిసి రాళ్లపాడు ప్రాజెక్టుతో పాటు మండలంలోని ప్రధాన ప్రాథమిక చెరువులన్నీ నిండేలా వర్షాలు కురవాలని గ్రామస్థులు ప్రార్థిస్తున్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

వలేటివారిపాలెం: మండలంలోని పోకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒంగోలు కిమ్స్ హస్పటల్ వైద్యులు నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి స్థానిక గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలందరూ రావడం జరిగింది. సుమారు 200ల మందికి ఉచితంగా షుగర్,బీపీ, గుండె తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్యనిపుణులు డాక్టర్ నందకిషోర్, పారామెడికల్ సిబ్బంది, క్యాంపు నిర్వాహకులు అర్వాకుల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ నిర్మాణానికి ఆర్టీసీ డీఎం చర్యలు

లింగసముద్రం: మండలంలోని పెదపవని గ్రామంలో ప్రయాణికుల కోసం ఏపిఎస్ ఆర్టీసి తరుపున బస్‌షెల్టర్‌ను నిర్మించనున్నట్లు కందుకూరు ఆర్టీసి డిపో మేనేజర్ జె.శ్రీనివాసశర్మ చెప్పారు. ఈ నెల 23న పెదపవని బస్టాండ్‌సెంటర్‌లో బస్‌షెల్టర్ లేక ప్రయాణికుల ఇక్కట్లు శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తకు డిపో మేనేజర్ శ్రీనివాసశర్మ స్పందించారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం ఆయన సివిల్ ఇంజనీరింగ్, డిపో అధికారులతో కలిసి పెదపవని గ్రామానికి వచ్చారు. స్థానిక సర్పంచ్ సయ్యద్ నాయబ్ రసూల్‌తో ఆయన మాట్లాడి బస్‌షెల్టర్ నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలాన్ని స్వాధీనం అనంతరం బస్‌షెల్టర్ నిర్మాణం చేపడతామని డీఎం శ్రీనివాసశర్మ చెప్పారు.

లింగసముద్రంలో కొలువుదీరిన గణనాథులు

లింగసముద్రం: శుక్రవారం జరిగే వినాయకచవితి పండుగకు లింగసముద్రం గ్రామంలో వినాయకుని విగ్రహాలు గ్రామాలకు తరలివెళ్లేందుకు కొలువుదీరి ఉన్నాయి. కందుకూరుకు చెందిన మాల్యాద్రి అనే వ్యక్తి ఈ విగ్రహాలను తయారు చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. ఒక్కో విగ్రహం 9వేల నుంచి 11వేల రూపాయల వరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ విగ్రహాలను గ్రామాలలోకి తరలించి పూజలు నిర్వహించేందుకు కొందరు యువకులు వీటిని కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. ముఖ్యంగా ఈ నెల 25న విగ్రహాలకు ఆయా గ్రామ కూడళ్లలో ఉంచి విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం 3వ రోజు నుండి విగ్రహాలను నిమజ్జనానికి తరలించనున్నట్లు యువకులు తెలిపారు.

దాడికి యత్నించటం శోచనీయం

కందుకూరు: నంద్యాల వైసిపి అభ్యర్థి శిల్పా మోహన రెడ్డిపై బహిరంగంగా దాడికి యత్నించటం శోచనీయమని, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంలో రౌడీలు పెట్రేగిపోతున్నారని కందుకూరు పట్టణ వైసిపి నాయకులు విమర్శించారు. గురువారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆపార్టీ పట్టణ కమిటీ నాయకులు షేక్ రఫీ, జి. గంగిరెడ్డి, రాజా రెడ్డి, కామాక్షి, దాసరి మాల్యాద్రి, పి.కోటేశ్వరరావు, సుల్తాన్, పొ దపాటి కోటేశ్వరరావు, ఆర్టీసి కోటేశ్వరరావు తదితరులు సమావేశం ఏర్పాటు చేసి నంద్యాల ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పరామర్శించిన వైసీపీ ఇన్‌చార్జ్

లింగసముద్రం:లింగసముద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో ఇటీవల అనారోగ్యానికి గురైన వైసీపి నాయకులు బల్లి నాగేశ్వరరావును కందుకూరు వైసిపి ఇన్‌చార్జ్ తూమాటి మాధవరావు పరామర్శించారు. గురువారం ఉదయం 10 గంటల సమయంలో ఆయన నాగేశ్వరరావు ఇంటి వద్దకు చేరుకొని ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మాధవరావు వెంట గుడ్లూరు జడ్పీటీసి వెంకట్రామిరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ పి తిరుపతిరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

‘మా ఇంటి మహాలక్ష్మి’కి మంగళం

● **పథకం ఉందో లేదో తెలియక అయోమయం**

వలేటివారిపాలెం: ఆడపిల్లను ఉన్నత చదువులు చదివించాలన్న ఉద్దేశంతో తల్లిదండ్రులను ప్రోత్సహించే దుకు అప్పటి కాంగ్రేస్ ప్రభుత్వ హయంలో 2013లో బంగారుతల్లి పథకం ప్రవేశపెట్టారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మా ఇంటి మహాలక్ష్మిగా పేరుమార్చారు. కానీ పథకం ఎక్కడ అమలవుతుందో ఎవరికీ తెలియడం లేదు. ఈ పథకానికి ప్రభుత్వం మంగళం పలికినట్లు తెలుస్తుంది. కేవలం పేరు మార్పులకే ఈ పథకం పరిమితమైంది. దీనిపై ఏ ఒక్క అధికారిగానీ, పాలకులు గానీ ఊసెత్తడం లేదు.

పథకం ఉద్దేశం ఇదే..

2013మే 1 తరువాత జన్మించిన ఆడపిల్లలకు ఈ పథకం వర్తిస్తుంది. కుటుంబంలో ఇద్దరు ఆడపిల్లలకు ఈ పథకం కింద పొందడానికి అర్హత ఉంది. ఆడపిల్ల పుట్టిన 21 రోజులలోపు వెలుగు కార్యాలయంలో నమోదు చేసుకోవాలి. జనన సమయంలో రూ.2500లు, 1 నుండి 3ఏళ్ల లోపు వయస్సు వరకు ఏడాదికి రూ.1000లు 3 నుండి 5ఏళ్ల వరకు అంగన్‌వాడీ చదువుకు ఏడాదికి రూ.1500లు 6 నుండి 10 ఏళ్ల వరకు 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు ప్రాథమిక విద్య కోసం రూ.2000లు 11 నుంచి 13 ఏళ్ల వరకు 6వ తరగతి నుండి 8వ తరగతి వరకు మాధ్యమిక విద్యకోసం ఏడాదికి రూ.2500లు 14 నుంచి 15 ఏళ్ల వరకు 9,10 వ తరగతి చదువు కోసం ఏడాదికి 3వేలు, ఇంటర్ చదువుకు ఏడాదికి రూ. 3500లు, డిగ్రీ చదివితే ఏడాదికి 4వేలు ప్రకారం మొత్తం 55వేలు అందిస్తారు. ఇంటర్ ఉత్తీర్ణత అయితే 50వేలు ఇస్తారు ఈ పథకం ఎంతో బాగున్నప్పటికి టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత కనుమరుగైంది.

వెబ్‌సైట్ లాగిన్ కావడం లేదు

మా ఇంటి మహాలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే అందుకు సంబంధించి వెబ్‌సైట్ ఓపెన్ కావడం లేదు. పథకం ఆశయం మంచిదే దాని గురించి అతీగతీలేదు. ఇది వరకే దరఖాస్తు చేసుకున్న వారి పరిస్థితి తెలుసుకుందామన్నా లాగిన్ అయ్యేందుకు వెబ్‌సైట్ ఓపెన్ కాక ఇబ్బంది పడుతున్నాము.

● **లాజరు, వెలుగు ఏపిఎం, వలేటివారిపాలెం**

హెడ్‌పోస్టాఫీసులో ఆధార్ సవరణల కేంద్రం


మాట్లాడుతున్న మారుతీ మధువని

కందుకూరు: ఆధార్ కార్డులో ఏదైనా పొరపాట్లు ఉన్నచో వాటిని సరిచేసుకునేందుకు ఆధార్ సవరణల కేంద్రాన్ని కందుకూరు హెడ్ పోస్టాఫీసులో ప్రారంభించారు. గురువారం సాయంత్రం పోస్టల్ శాఖ ఒంగోలు ఎస్‌ఎస్‌పి సిహెచ్ మారుతీ మధువని, కందుకూరు మున్సిపల్ ఇన్‌చార్జ్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాసన్‌లు ముఖ్య అతిథిగా హాజరై ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మారుతీ మధువని మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిగా కందుకూరు హెడ్ పోస్టాఫీసులో ఆధార్ కార్డుల సవరణల కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. కందుకూరు పట్టణం, పరిసర ప్రాంతాలలోని ప్రజలు గతంలో పొందిన ఆధార్ కార్డులలో ఏవైనా తప్పులు ఉంటే తగిన నిరూపణ పత్రాలతో ఈ కేంద్రానికి వస్తే ఎంట్రీ చేసి కొత్త ఆధార్ కార్డులను జారీ చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీనివాసన్ కందుకూరు నివాసి రవికిరణ్ చే ఆధార్ సవరణకు పత్రాన్ని పూర్తి చేయించి ఎంట్రీ చేయించటం ద్వారా ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ డివిజన్ అసి స్టెంట్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసరావు, స్థానిక హెడ్ పోస్టాఫీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనసన్మానం


అభినందిస్తున్న సర్పంచ్ బాలచెన్నయ్య తదితరులు

లింగసముద్రం: యర్రారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు కె వెంకటేశ్వర్లును ఉపాధ్యాయులు ఎం.రామకృష్ణను ఘనంగా సన్మా నించారు. గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో సర్పంచ్ కె.బాలచెన్నయ్య, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం కృష్ణమా చారి, పేరెంట్రల హెచ్‌ఎమ్ యు.శ్రీనివాసులు తదితరులు ఘనంగా సన్మానించారు. వంటేరు వేణుగోపాల్ భోజన సౌకర్యం కల్పించారు. మూడేళ్లగా విద్యార్థులకు టైలు, బెల్టులు, మినరల్ వాటర్ సొంత డబ్బులతో అందిస్తున్న సర్పంచ్ చెన్నయ్యను కూడా అభినందించారు.

● సినిమాలు

కందుకూరు

రాజ్	- పిదా
యువరాజ్	- వైశాఖం
ప్రశాంతి	- ఆనందోబ్రహ్మ
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- జయ జానకి నాయక
రాఘవ స్క్రీన్-2	- లై

నివాస గృహాల మధ్య పాముల పుట్ట తొలగించాలి

కందుకూరు : పట్టణంలోని పడమర మంగళిపాలెంలో నివాస గృహాల మధ్య ఓ పాడుబడిన ఇంటిలో పాముల పుట్ట పెరిగి భయభ్రాంతులకు గురిచేస్తున్నందున తొలగింపు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు గురువారం మున్సిపల్ ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాసన్‌కి వినతిపత్రం అందజేశారు. పడమర మంగళిపాలెంలోని ఆంజనేయస్వామి గుడి దక్షిణం వైపున కోట చిన వెంకటేశ్వర్లుకి చెందిన పాడుబడిన ఇంటిలో పాముల పుట్ట పెరిగి నిత్యం పాములు సంచరిస్తున్నాయని, ఇప్పటికి పది పాములను చంపటం జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

రుణాల లబ్దిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

కందుకూరు: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో వివిధ కార్పోరేషన్ల ద్వారా స్వయం ఉపాధికి అందించే సబ్సిడీ రుణాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూల కార్యక్రమం గురువారం ప్రారంభించారు. బ్యాంకు అధికారులు, సెలక్షన్ కమిటీ సభ్యుల సమక్షంలో తొలిరోజు బిసి, కాపు కార్పోరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలకు బిసిలు 42మంది, కాపులు 90 మంది హాజరయ్యారని ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్ ।నివాసన్ తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ కార్పోరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 28న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమీషనర్ తెలిపారు. వర్షం, ఇతరత్రా కారణాల వల్ల గురువారం ఇంటర్వ్యూలకు హాజరుకాలేక పోయిన బిసి, కాపు కార్పోరేషన్ల దరఖాస్తుదారులు కూడా 28న హాజరుకావచ్చునని ఆయన తెలిపారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాల పంపిణీ

కందుకూరు: కందుకూరు రోటరీ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో వలేటివారిపాలెం మండలంలోని శాఖవరం జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు గురువారం నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇయర్ ఆఫ్ ది లెజెండ్ అవార్డు గ్రహీత, అమ్మ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకుడు బివి రమణ సహకారంతో 30వేల రూపాయల విలువగల 700 నోటు పుస్తకాలను విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం పివి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు కంచర్ల ।కాంత్ చౌదరి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఇప్పగుంట మల్లిఖార్జునరావు, రోటరీ క్లబ్ కార్యదర్శి తానికొండ సురేష్, ట్రెజరర్ చెక్కా వెంకట కేశవరావు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

కందుకూరు: వాసవీ క్లబ్ లెజెండ్స్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పోస్టాఫీసు సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం కోసం ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని కోరారు. మట్టి వినాయకుని ప్రతిమలను ప్రజలకు ఉచితంగా అందజేయటం ద్వారా వారిలో చైతన్యం తెచ్చేందుకు తమవంతు ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు చీదెళ్ల సోమశేఖర్, కార్యదర్శి కెవి నరసింహ్మం, కోశాధికారి బి.వి.సత్యనారాయణ, జోన్ ఛైర్మన్ చీదెళ్ల వేణుగోపాలరావు, క్లబ్ సభ్యులు గుర్రం అల్లూరయ్య, కె. వెంకటేశ్వర్లు, సునీల్, దొంతి నరేంద్ర, గుర్రం వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన పునారస మామిడి ధరలు

ఉలవపాడు(కందుకూరు): పునారస మామిడి కాపు తక్కువగా ఉండడమే కాక కాయ ధర కూడా తగ్గింది. గత సంవత్సరం ఈ సీజన్‌లో కిలో 70 నుంచి 90 రూపాయల వరకు పలికింది. ఈ సంవత్సరం 50నుంచి 40కి పడిపోయింది. వచ్చే నెల కేరళలో 4వ తేదీన ఓనమ్ పండుగ సందర్బంగా పునారస కాయలు అధికంగా కొనుగోలు చేస్తారు. ఉలవపాడు నుంచి ఏటా కేరళ ప్రాంతానికి చెందిన మధ్యవర్తులు ఇక్కడకి వచ్చి కాయలు కొనుగోలు చేస్తుంటారు. ఈ సంవత్సరం మామిడి కాయల ధరలు తగ్గడంతో మధ్యవర్తులు 50 కి లోలబస్తాకు రూ.50చొప్పున అదనంగా వసూలు చేస్తున్నారు.

వివేకాలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

కందుకూరు: పట్టణంలోని శ్రీవివేకా జూనియర్ కాలేజీలో ఫ్రెషర్స్‌డే వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరక్టర్లు దివి వెంకటరావు, వలేటి రవి, దామా కొండలరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలి

ఎమ్మెల్యే పోతుల రామారావుకి విజ్ఞాపనలు



అమ్మవారిపాలెంలో ఎమ్మెల్యేకి సమస్యలు వివరిస్తున్న ప్రజలు

గుడ్లూరు: నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టడం తో పాటు తాగునీటి ఇక్కట్లు లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని గుడ్లూరు మం డలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పోతుల రామారావుకి విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని వెంకంపేట, బసిరెడ్డిపాలెం, అమ్మవారిపాలెం గ్రామాలలో పర్యటించారు. ఆయా గ్రామాలలో ప్రజా ప్రతినిధులు, అధికారపార్టీ ప్రతినిధులతో పాటు ప్రజలతో నేరుగా మాట్లాడారు. నీటి సమస్యపై మూడు గ్రామాలలోను ప్రజల నుండి ఆందోళన వ్యక్త మైంది. వెంకంపేట గ్రామస్తులు ఆర్‌ఓ ఫ్లాంట్ ఏర్పాటు చేయిం చటం ద్వారా ఫ్లోరిన్ బారినుండి కాపాడాలని ఎమ్మెల్యే పోతుల రామారావుకి విజ్ఞప్తి చేయగా ఆర్‌ఓ ఫ్లాంట్ మంజూరు చేయిం చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

బసిరె డ్డిపాలెంలో అంతర్గత రహదా రులను సిమెంటు రోడ్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అమ్మవారిపాలెంలో బిసి, ఎస్‌సి కాలనీలకు సిసి రోడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామం లోంచి ఎస్‌సి కాలనీకి వెళ్లే మార్గంలో ఒరవపై కల్వర్టు నిర్మాణానికి నిధులు మం జూరు చేయాలని ఎమ్మెల్యేకి విన్నవించారు. తాగునీటి సమస్య అమ్మవారిపాలెంలో తీవ్రంగా ఉన్నందున తక్షణ చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యుఎస్ జెఇని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, మండల టిడిపి అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పిడిసిసి బ్యాంక్ డైరక్టర్ సుబ్బరాజు, మాలకొం డారెడ్డి, వెంకంపేట సర్పంచ్ శ్రీనివాసులు, ఈదర శ్రీను, వలేటి నరసింహ్మం, మండలంలోని నాయకులు, ఎంపిడిఓ శ్రీనివా సరావు, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ రమేష్, హౌసింగ్ డిఇ జయరావు, ఇరిగేషన్ జెఇ రమణ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ టిల్లర్‌కి 'ప్రకాశం'లో రూపకల్పన



టిల్లర్‌ని ప్రదర్శిస్తున్నప్రొఫెసర్, విద్యార్థులు

కందుకూరు: కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రిన్సిపాల్ ముప్పా లక్ష్మణరావు ప్రోత్సాహంతో తక్కువ ఖర్చుతో సన్న చిన్నకారు రైతుకి బహుళ ప్రయోజనకరంగా ఉండే రోటరీ టిల్లర్‌ని ఆవిష్కరించారు. గురువారం విద్యార్థులతో కలిసి ఈ పరికరాన్ని ప్రదర్శించిన ప్రొఫెసర్ లక్ష్మణరావు మాట్లాడుతూ పత్తి, వేరుశనగ, మిరప, పొగాకు తదితర సాళ్ల పద్ధతిలో సాగు చేసే అన్నిరకాల పైర్లలో అంతరకృషికి, కలుపు నివారణకు ఈ పరికరం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పైర్లులో అంతరసేద్యానికి పశువులతో సేద్యం చేయించుకోవటం తప్పనిసరి కావటం పశువుల అరకలు దొరకక కూలీలతో తవ్వకం చేయిం చలేక రైతులు పడుతున్న ఇబ్బందులను ఆలోచించి ఈ పరికరానికి రూపకల్పన చేశామని వివరించారు. ఇంజను అవసరం లేకుండా రైతు మాన్యువల్‌గా ఉపయోగించుకునేలా బుష్‌ల సహాయంతో పనిచేసేలా ఈ రోటరీ టిల్లర్ రూపకల్పన జరిగిందని, కేవలం రూ.6500 కే రైతుకి అందజేస్తు న్నందున ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ పరికరం రూపకల్పనలో మూడవ సంవత్సరం మెకానికల్ విద్యార్థులు అర్షద్, కొండలరావులు పాలుపంచుకున్నారు.

ఓ మోస్తరు వర్షాలకు రాళ్ళపాడు ప్రాజెక్టులోకి అరడగు మేర చేరిన నీరు

లింగసముద్రం: ఇటీవల కురుస్తున్న వర్షాలకు రాళ్ళపాడు ప్రాజెక్టులోకి అరడగు మేర నీరు చేరింది. దీంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు ప్రాజెక్టులోని నీటిని కొత్తస్పిల్‌వేలోని మొదటి గేటు ఎత్తి మన్నేరుకు నీటిని విడుదల చేశారు. ఈ నీటిని మన్నేరులోని రాళ్ళపా డు-రోళ్ళపాడు మంచినీటి పథకం వద్దకు చేర్చి పథకం పరిధిలోని గ్రామాల ప్రజలకు నీటిసరఫరా చేస్తున్నారు. ఇటీవల సుమారు రెండు వారాల నుంచి ప్రాజెక్టులోని నీరు అందకపోవడంతో నీటి సరఫరా జరగలేదు. దీంతో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, ఇరిగేషన్ ఉన్నతాధికారుల అనుమతితో మన్నేరుకు నీటిని విడుదల చేసి నీరు సరఫరా చేస్తున్నారు. అంతేగాకుండా ఇటీవల కందు కూరు శాసనసభ్యులు పోతుల రామారావు ప్రజల సమ స్యలు- పరిష్కారాల పేరుతో గ్రామాలలో పర్య టించిన సందర్భంగా రాళ్లపాడు-రోళ్ళపాడు మంచినీటి పథకం ద్వారా తాగునీరు రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీంతో ఇరిగేషన్,ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు స్పందించి రాళ్ళపాడు-రోళ్ళపాడు మంచినీటి పథకం ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు.దీంతో ఎమ్మెల్యే రామారావుకు మండల పోతుల యువసేన అధ్యక్షుడు బి రాఘవనాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు.

గణేశ్ ఉత్సవాలకు ఆదరణ

● వర్షంలోనూ భారీగా విగ్రహాల తరలింపు



కందుకూరు పోస్టాఫీసు సెంటర్‌లో పత్రి విక్రయాల దృశ్యం

కందుకూరు: గణేశ్ ఉత్సవాలకు ఆద రణ పెరుగుతోంది. పోటాపోటీగా ఉత్సవాలు నిర్వ హించటం ఆనవాయితీగా మారటంతో పెద్ద ఎత్తున విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. కందుకూరు పట్ట ణం, చుట్టుపక్కల ప్రాంతాలలో గురువారం సాయంత్రం పెద్ద ఎత్తున విగ్రహాలను తరలించుకుని వెళ్లారు. ఓ వైపు వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా విగ్రహాలకు ప్లాస్టిక్ కవర్లు కప్పి తాము వర్షంలో తడుస్తూనే గణేషుని విగ్రహాలను ఊరేగింపుగా గ్రామాలకు తరలించుకుని వెళ్లారు. పట్టణంలోని పామూరు రోడ్డు, అంకమ్మ దేవాలయం సెంటర్‌లలో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద కోలాహలం నెలకొంది. పో స్టాఫీసు సెంటర్, అంకమ్మ దేవాలయం సెంటర్, మార్కెట్ సెంటర్‌లలో పత్రి, పండ్లు, పుష్పాల విక్రయశాలల వద్ద ప్రజలు వాటిని కొనుగోలు చేసేందుకు బారులు తీరారు. మట్టి వినాయకుల కొనుగోలుకి మొగ్గు చూపటం విశేషం.



పర్యవేక్షిస్తున్న ఇన్‌ఛార్జ్ కమీషనర్ శ్రీనివాసన్

శివారు ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

కందుకూరు:పట్టణంలోని శివారు కాలనీలలో గురువారం మున్సిపల్ అధికారులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా వర్షం నీరు నిలువకుండా సక్రమంగా ప్రవహించేలా డ్రైనేజిలకు అడ్డంకులు తొలగించే కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జ్ కమీషనర్ సిహెచ్ శ్రీనివాసన్ పర్యవేక్షణలో నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే సీజన్ అయినందున పట్టణ ప్రజలంతా చెత్త, ఇతర వ్యర్థాలను రోడ్ల వెంట, ఖాళీ ప్రదేశాలలో వేయకుండా జాగ్రత్తలు పాటించాలని కమీషనర్ కోరారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయటం వలన అది కుళ్లి దోమలు పెరిగి ఆ ప్రాంత ప్రజలకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రైవేటు స్థలాల యజమానులు తమ స్వంత ఖాళీ స్థలాలలో పెరిగే పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, పందుల యజమానులు ఊరికి దూరంగా మాత్రమే పందులను ఉంచుకోవాలని, పట్టణంలో ఎక్కడైనా పంది కనిపిస్తే చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పార్టీలకతీతంగా రుణాలు మంజూరు చేయాలి

పొన్నలూరు: వివిధ కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలను పార్టీలకు అతీతంగా మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి డి.మాలకొండయ్య, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్‌లు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.2వేలు ఇస్తామన్న హామీ మూడేళ్ల యినా నెరవేరలేదన్నారు.



పొద్దుపోయినా వెలగని దీపాలు

అంధకారంలో కొండపి

- మూడొంతులకు పైగా లైట్లు లేని స్తంభాలు
- ఉన్నా వెలగని దుస్థితి

కొండపి: రాత్రిళ్లు కొండపిలో గాఢాం దకారం అలముకుంటోంది. దాదాపు 500 వరకు విద్యుత్ స్తంభాలు కొండపి పంచాయతీలో ఉండగా, మూ డొంతులకు పైగా వీధి లైట్లు లేవు. వీధి లైట్లు ఉన్నా వెలిగే పరిస్థితి లేదు. కొం డపి, దాసరెడ్డిపాలెం, బీసీ కాలనీ, కుమ్మరి పాలెం, ఎస్సీకాలనీలు, కట్టావా రిపాలెం గ్రామాల్లో వీధిలైట్లు వెలగడం లేదు. అధికారులు పట్టించుకునే పరి స్థితి లేదని స్థానికులు విమర్శిస్తు న్నారు. సోలార్ సిస్టంతో వెలిగే వీధిలై ట్లు కొన్ని తప్ప ఏవీ వెలగడం లేదని స్థానికులు అంటున్నారు. వీధిలైట్ల నిర్వ హణకు ప్రైవేటే వ్యక్తికి కాంట్రాక్టు పద్ధ తిలో అధికారులు అప్పగించారని తెలి సింది. అయితే సదరు కాంట్రాక్టరు గి ట్టుబాటు కాకపోవడంతో వదిలేశాడని తెలిసింది. పంచాయతీకి పన్నులు, గ్రాం ట్లు లక్షల్లో వస్తున్నా కనీసం వీధిలైట్లు వేయకపోవడమేమిటని స్థానికులు విమర్శిస్తున్నారు. రాత్రిళ్లు శివారు ప్రాం తాల్లో అంధకారం కారణంగా విషపు రుగులతో అవస్థలు పడుతున్నామని శివారు కాలనీల వారు వాపోతున్నారు. అధికారులు స్పందించి వీధిలైట్లు వే యించాలని స్థానికులు కోరుతున్నారు.

తల్లిదండ్రులకు బాలుడి అప్పగింత

టంగుటూరు : తప్పిపోయిన 8 ఏళ్ల బాలుడిని పోలీసులకు తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగించారు.

ఈ సంఘటన గురువారం టంగు టూరులో జరిగింది. స్థానిక రైల్వే స్టేష న్ ఆవరణలో తిరుగుతున్న బాలుడిని కానిస్టేబుల్ గుర్తిం చారు. వివరాలు అడిగితే సమాధానం చెప్పకపోవడంతో చుట్టుపక్కల విచారించగా ఉదయం నుంచి బాలుడు ఒక్కడే తిరుగు తున్నారని స్థానికులు చెప్పారు. కాని స్టేబుల్ నేరుగా బాలుడిని తీసుకొని పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. అక్కడ ఎస్సై వెంకటేశ్వర్లు బాలుడి విచా రించగా తాను కందుకూరులోని విహార్ అనే ప్రవేట్ స్కూల్లో చదువు తున్నట్లు చెప్పాడు. దీంతో పాఠశాల సిబ్బందిని సంప్రదించి వివరాలు సేకరించి, తల్లి దండ్రులకు అప్పగించారు.

కోయవారిపాలెం - జాళ్లపాలెం రోడ్డుకు మోక్షమెప్పుడో..?

- దశాబ్దాలుగా ఎదురుచూపులు
- ఊరిస్తున్న నేతలు
- రోడ్డు బాగుపడితేనే అభివృద్ధి అంటున్న ప్రజలు

కోయవారిపాలెం (కొండపి): మండలం లోని శివారు గ్రామాల మధ్యన అనుసం ధానంగా ఉన్న రోడ్డుకు మోక్షమెప్పుడు లభిస్తుం దోనని కోయవారిపాలెం, జాళ్లపాలెం గ్రామ స్తులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. కొండపి- పొదిలి రోడ్డులో పెట్లూరు దాటాక ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి కోయవారిపాలెం వరకు ఒకటిన్నర కిలోమీటరు దూరం ఉంటుంది. అక్కడి నుంచి జాళ్లపాలెం వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్లు దూరం ఉంటుంది. మొత్తం నాలుగు కిలోమీటర్ల దూరం ఉండే రోడ్డును తారురోడ్డుగా మార్చ డం ద్వారా ఎంతో మేలు చేకూరుతుంది. మండలంలోని రెండు శివారు గ్రామాలేకాక



ఆర్అండ్ బీ రోడ్డు నుంచి కోయవారిపాలెం వెళ్లేరోడ్డు



జాళ్లపాలెం గ్రామం వద్ద గ్రావెల్ రోడ్డు

జరుగుమల్లి, మర్రిపూడి మండలంలోని దాదాపు 10 గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగం. కొండపి పొదిలి రోడ్డులోని పలు గ్రామాల ప్రజలు కందుకూరు- కనిగిరి రోడ్డుకు చేరుకోవాలన్నా, పొన్నలూరు, జరుగుమల్లి మండలంలోని పలుగ్రామాల ప్రజలు పొదిలి చేరుకోవాలన్నా ఇది దగ్గర దారి. అదే విధంగా తలమళ్ల దగ్గర నుంచి మర్రిపూడి మండలంలోని ఏలూరు మీదుగా చిమట, జువ్విగుంట, కోయవారిపాలెం, జాళ్లపాలెం, నర్సరాజుపాలెం మీదుగా సంగమేశ్వరం దాటి కనిగిరి రోడ్డులోకి చెరువుకొమ్ముపాలెం వద్ద చేరుకోవచ్చు. ప్రస్తుతం కొన్ని వాహనాలు ఈ రూటులోనే ప్రయాణిస్తున్నాయని పరిసర గ్రామాల వారు తెలిపారు. తిరునాళ్ల రోజున పొదిలి నుంచి... పొదిలి ప్రాంతంలోని గ్రామాల ప్రజలు, పొదిలి ఆర్టీసీ బస్సులు జాళ్లపాలెం వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల రోజున కోయవారిపాలెం నుంచి జాళ్లపాలెం చేరుకుంటాయి. కొండపి మీదుగా జాళ్లపాలెం వెళ్లాలంటే 20 కిలోమీటర్లు చుట్టు తిరగాలి. కొన్ని గ్రామాల ప్రజలకు ఈదారి తారురోడ్డుగా మారితే అత్యంత ఉపయోగం.

ప్రతిపాదనలున్నాయి.... కోయవారిపాలెం నుంచి జాళ్లపాలెం వరకు నాలుగు కిలోమీటర్లు వెడల్పు చేసి తారు రోడ్డుగా మార్చే ప్రతిపాదనలున్నాయని నాయకులు, ప్రజాప్రతినిధులు గత ఏడాది గ్రామంలో జరిగిన టీడీపీ జనచైతన్య యాత్రల కార్యక్రమంలో గ్రామస్తులకు తెలిపారు. గ్రా మస్తులు అందరూ ఈరోడ్డును తారురోడ్డుగా మార్చాలని జనచైతన్య యాత్రల కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులను కోరారు. శాసన సభ్యుడి ఎన్నికల హామీ కూడా ఉందని త్వర లోనే నెరవేరుతుందని నాయకులు గ్రామ స్తులకు హామీ నిచ్చారు. అయితే ఇంతవరకు నిధులు మంజూరు కాకపో వడాన్ని గ్రామ స్తులు ఆక్షేపిస్తున్నారు. అత్యంత ప్రాధాన్య మైన ఈ రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని కోయవారిపాలెం, పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

తారు రోడ్డుతో ఇబ్బందులు తొలగుతాయి



ప్రస్తుతం గ్రావెల్ రోడ్డుగా ఉన్న ఈ రోడ్డులో నిత్యం వా హనాలు రద్దీ పెరి గింది. దాదాపు 10 గ్రామాల ప్రజలకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగం. తలమళ్ల నుంచి కందుకూరుకు ఈరూటులో వా హన రాకపోకలు సాగు తున్నాయి. తారు రోడ్డు గా మారిస్తే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. పరిసర గ్రామాల వారికి ఇబ్బంది లేకుండా ఉంటుంది.

\- కొల్లూరి పుల్లయ్య, కోయవారిపాలెం

గ్రామాలకు తరలిన గణనాథులు

కొండపి: వినాయక చవితి సందర్భంగా గురువారం కొండపిలోని వినాయక బొమ్మల దుకాణం నుంచి గ్రామాల వారు ఊరేగిం పుగా తీసుకెళ్లారు. గ్రామాల్లోని యువకులు ట్రాక్టర్లలో మేళతాళాలతో, బాణా సంచాలతో వచ్చి గణ నాథుల విగ్రహాలను తీసుకెళ్లారు. గురువారం చవితి సందర్భంగా గ్రామాల్లో, కూడళ్లలో టెంకాయఆకులతో, షామియా నాలతో తాత్కాలికంగా మండపాలు ఏర్పాటు చేశారు. లంబోదరులను పూలు, పత్రితో అ లంకరించి పూజలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాజస్థాన్‌కు చెందిన కళా కారులు వినాయకుల బొమ్మలను వివిధ సైజులలో తయారు చేసి విక్రయించారు.

టంగుటూరు : వినాయక చవితి సందడి పండుగకు ఒక రోజు ముందు గురువారం నాడే ప్రారంభం అయింది.పల్లెలు,పట్టణాల్లో యువకులు వినాయకచవితి వేడుకల కోలా హలం కనిపిస్తుంది.ఈవేడుకలకు భక్తులు సిద్ధమయ్యారు. అన్ని వర్గాల ప్రజలు ఈవేడుకల్లో భాగస్వాముల వుతున్నారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు నిర్మించిన మండపాలకు వినాయక విగ్రహాల తర లింపుతో మండపాల వద్ద సందడిగా వుంది. శుక్రవారం ఉదయమే విగ్రహాలను మండ పాల్లో ఏర్పాటు చేయాల్సి ఉండడంతో విగ్రహాల తరలింపు వేగవంతం చేశారు. ట్రంకు రోడ్డులో వినాయక విగ్రహాల అమ్మ కాలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి యువకులు వినాయక విగ్ర హాలకు కొనుగోలు చేసి వాహనాల్లో తమ గ్రా మాలకు తరలిస్తున్నారు. దూరప్రాంతాల నుండి కూడా వినాయక విగ్రహాలు తరలి స్తున్నారు. విగ్రహాల తరలింపు సందర్భంగా యువకులు గణపతి బప్ప మోరియా అంటూ చేస్తున్న నినాదాలు మారుమో గుతున్నాయి. రైల్వే గేటు వద్ద పత్రికలు ఇతర పూజాసామగ్రి అమ్మకం దారులు గురువారం సాయంత్రమే సిద్ధం చేసి ఉంచారు. మహి ళలు సుదూర ప్రాంతాల నుంచి పలురకాల పత్రికలు అమ్మకానికి బారులు తీరారు. గురువారం సాయంత్రం నుంచి పత్రికల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. టంగు టూరుతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల భక్తులు పత్రికలు కొనుగోలు చేశారు. అలాగే చిన్న సైజు వినాయక విగ్రహాలు, ఇతర పూజా సామగ్రి కొనుగోళ్లు కొనసాగు తున్నా యి. మట్టివిగ్రహాల కొనుగోలు జరుగుతుంది. పందిళ్లకు చేర్చిన వినాయక విగ్రహాలను శుక్ర వారం వినాయక చవితినాడు పూజల నడుమ పందిళ్లలో ఏర్పాటు చేస్తారు.



కొండపిలో తరలుతున్న గణనాథులు

మట్టి ప్రతిమల పంపిణీకి శ్రీకారం

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ



మట్టి ప్రతిమలను అందజేస్తున్న సర్పంచ్ జయంత్‌బాబు

పరిరక్షణకు టంగుటూరు పంచాయితీ నడుం బిగించింది. భక్తులకు ఉచితంగా మట్టి వినా యక ప్రతిమల పంపిణీకి వారు శ్రీకారం చుట్టారు. పంచాయితీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ బెల్లం జయంత్ బాబు గురువారం పంచాయతీ ఆవరణలో ప్రారంభించి ఉచితంగా వియక ప్రతిమలను అందజేశారు. విగ్రహ తయారీకి అవసరమైన మట్టిని రెండు రోజుల క్రితమే పంచాయతీ కార్యాలయ ఆవరణకు తెప్పించారు. వావి లేటిపాడుకు చెందిన విగ్రహ తయారీదారు లచే విగ్రహాలను తయారు చేయించారు. 1000 విగ్రహాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మట్టి వినాయక ప్రతిమలు పంచా యతీ ఉచితంగా పంపిణీ చేస్తుందంటూ పం చాయతీ అంతా గురువారం సాయంత్రమే మైక్ ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వివిధ రకాల రసాయనిక వ్యర్థ పదార్థాలతో తయా రయ్యే విగ్రహాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులకు గాయాలు

పొన్నలూరు: ఎదురెదురుగా వస్తున్న మోటారు సైకిళ్లు ఢీకొని ఉపాధ్యాయులకు గాయాలపాలైన సంఘటన మండలంలోని ఓవీ రోడ్డుపై రావులకొల్లు అడ్డరోడ్డులో జరి గింది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఎదురిరారిపాలెం గ్రామంలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులు తమ విధులు ము గించుకొని మోటారు సైకిల్‌పై పొన్నలూరు వైపు వెళ్తుండగా అగ్రహారం వైపు వెళ్తూ అగ్రహారం వైపు వెళ్తున్న మోటారు సైకిల్ రావులకొల్లు అడ్డరోడ్డు వద్ద ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. దీంతో కేవై కోటయ్య అనే ఉపా ధ్యాయునికి కాలికి తీవ్ర గాయాలు కాగా కె వెంకటేశ్వర్లు అనే ఉపాధ్యాయుని తలకు స్వల్ప గాయాలు అయ్యాయి. దీంతో ఢీకొ ట్టిన మోటారుసైకిస్టు పలాయనం చిత్తగిం చాడు. అటుగా వెళ్తున్న పాదచారులు 108 కు సమాచారం ఇవ్వగా 108 వారు కం దుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఇరువురు ఉపాధ్యాయులు చికిత్స పొం దుతున్నారు.

ఎమ్మెల్యే దంపతులకు అభినందనలు

సింగరాయకొండ: ఇటీవల వివాహమైన ఎమ్మెల్యే డా. డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, రాజేశ్వరి దంపతులకు మండల మ హిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ రసూల్‌బీ గురువారం నాయుడుపాలెంలోని ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చే, షేక్ కాలేషా, ముస్లిం యువకులు పాల్గొన్నారు.

మొదలైన వినాయక చవితి సందడి

సింగరాయకొండ రూరల్: మండలంలోని వినాయకచవితి పండుగ సందడి ముందురోజు నుంచే నెలకొంది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది పండగ కళ కనిపిస్తుంది. గురువారం మధ్యాహ్నం నుంచి మండలంలో ఏ వీధి చూసినా కిటకిటలాడాయి. వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి బాణా సంచాలను పేల్చు కుంటూ వారి వారి మండపాల వద్దకు తరలించారు. భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి చలువ పందిర్లతోపాటు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేశారు.



వెదురుబొంగు స్థానంలో కరెంట్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

బొంగు స్థానంలో స్తంభం

ముప్పవరం (కొండపి): ముప్పవరం గ్రామస్తులు ఎట్టకేలకు విద్యుత్ శాఖ అధికారులతో పట్టుపట్టి పని చేయించుకున్నారు. వెదురు బొంగు స్థానంలో విద్యుత్ సిబ్బంది గురువారం విద్యుత్ స్తంభం నిలిపారు. మూడు నెలలుగా విద్యుత్ స్తంభం విరిగి పోవడంతో అధికారులు పట్టించు కోకపోవడంతో గ్రామస్తులు వెదురు బొంగును ఆసరా చేసి మయెన్‌లైన్ విద్యుత్ తీగలను కట్టారు. మెయిన్‌లైన్ గ్రామంలో నుంచి ఎస్సీ కాలనీకి వెళ్తుంది. ఈవిషయాన్ని వెదరుబొంగే ఇక్కడ విద్యుత్ స్తంభం అన్న శీర్షికతో ఆంధ్రజ్యోతిలో ఈనెల 20 వతేదీ వార్త ప్రచురితమైంది. అదేరోజు విద్యుత్ బిల్లులు వసూలు చేసేందుకు గ్రామానికి బిల్ కలెక్టర్ కరెంటు బిల్లులు వసూలు చేసేందుకు వచ్చాడు. గ్రామస్తులు స్తంభం వేయనిదే కరెంటు బిల్లులు కట్టమని తేల్చి చెప్పారు. దీంతో గురువారం స్తంభం వేశారు.

నంద్యాల ఎన్నికల ఫలితంపై బెట్టింగ్‌ల జోరు

పీసీపల్లి : నంద్యాల ఉప ఎన్నిక బుధవారం ముగియడంతో గురువారం నుంచి మండలంలోని పలుగ్రామాల్లో బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. అక్కడ ప్రధాన పోటీగా నిలిచిన టీడీపీ, వైసీపీ అభ్యర్థుల గెలుపు, ఓటమిలతో పాటు మెజార్టీపై కూడా పందాలు కా స్తున్నారు. పీసీపల్లి, పెద ఇర్లపాడు గ్రామా ల్లో కొందరు బెట్టింగ్ సొమ్ము మధ్యవర్తుల వ ద్ద ఉంచినట్లు తెలుస్తుంది. అందిన సమాచారం మేరకు ఎన్నికలకు ముందు రూ. 2 లక్షలు నుంచి 5 లక్షల వరకు బెట్టింగ్ పెట్టగా ఎన్నికలు ముగిసిన అనంతరం వివిధ ప్రచా ర మాధ్యమాల్లో వచ్చిన సర్వే ఫలితాల ఆధా రంగా రూ. 5 నుంచి 10 లక్షలు పం దాలు కాసేందుకు పలువురు మధ్యవర్తులను ఆశ్రయిస్తున్నారు. విజయం, మెజార్టీపై పం దా లు కాస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసి న నలుగురు ఉన్నచోట పందాలపైనే చర్చ సాగుతుంది.

మరి బెట్టింగుల్లో ఎవరు నష్టపోతారో, ఎవ రూ లాభపడతారో ఈ నెల 28 దాకా వేచిచూడాల్సిందే.

టీడీపీతోనే కాపుల అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ చంద్రశేఖర్

టంగుటూరు: కాపుల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యం అని ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్ అన్నారు. 2017-018 ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ ద్వారా సబ్సిడీ రుణాల లబ్దిదారుల ఎంపిక కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో రెండవ రోజైన గురువారం కొనసాగింది.రెండవ రోజు బీసీ,కాపు కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక జరిగింది.

ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ గడచిన రెండేళ్లు కాపు కార్పొరేషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ సబ్సిడీ రుణాలు అందించినట్లు వెల్ల డించారు. ఒక్క వాసేపల్లిపాడు కాపులకు బ్యాంకు వారు ప్రాధాన్యతాక్రమంలో అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.గడచిన రెండేళ్లు వరుసగా 195,130 మంది కాపులకు సబ్సిడీ రుణాలు అందించామని,ఈఏడాది మరో 80మంది కాపులకు రుణాలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. మండలంలోని అన్ని గ్రామాలను పరిగణలోకి తీసుకొని అర్హులైన వారిని గుర్తిస్తూ,దాదాపు దరఖాస్తుదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తున్నట్లు ప్రకటించారు. గురువారం జరిగిన కాపు కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపికకు 165మంది హాజరయ్యారన్నారు. కాపులకు సిబ్సిడీ రుణాల పంపిణీలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, టార్గెట్‌తో సంబంధం లేకుండా అర్జీ దారుల్లో ఎంపికకు హాజరయ్యే వారందరికీ రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పా రు. అలాగే బీసీలకు ఎలాంటి నష్టం జరుగకుండా జాగ్రత్త వహిస్తున్నామని, ఈరోజు జరిగిన బీసీ కార్పోరేషన్ ఎంపికకు 191 మంది హాజరయ్యారని, వీరిలో 60 మందికి రుణాలు అందించే అవకాశం ఉందన్నారు. సబ్సిడీ రుణాలను లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని, అందరూ యూనిట్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవాని కోరారు. కొందరు ఈరుణాలను దుర్వినియోగం చేస్తున్నందున బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని,బ్యాంకు అధికారులకు మనం నమ్మకం కలిగించాల్సి ఉందన్నారు. రుణాలు పొందిన వారంతా యూనిట్లు ఏర్పాటు చేసి కొనసాగిస్తుంటే మిగిలిన వారి రుణాల గురించి బ్యాంకు వారిని మనం నిలదీయగలుగుతామన్నారు. ఈ పథకం ద్వారా కోట్లాదిరూపాయిలు సబ్సిడీలుగా చెల్లిస్తుందని ఎంపీపీ వివరించారు. ఎంపీడీవో హనుమంతురావు మాట్లాడుతూ బ్యాంకుల్లో ఇదివరకే అప్పులున్న వారు, బ్యాంకు డీపాల్టర్స్ ముందుగా బ్యాంకుల్లో పరిస్థితి చక్కపరుచుకోవాలని సూచించారు. సబ్సిడీ రుణాలకు ఎంపికవుతున్న వారిలో అనేక మంది బ్యాంకు డీఫాల్టర్స్ కావడంతో వారికి రుణాలు అందించేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదన్నారు. రుణాలుకు ఎంపికయ్యే వారంతా అందుబాటులో ఉంటూ రుణాలు పొందేందుకు అవసరమైన డాక్యుమెంట్లు పూర్తి చేసుకోవాలని,ఇవన్నీ నిర్ణీత సమ యంలో చేయాలన్నారు.కచ్చితమైన సమ యానికి ఇవి పూర్తి చేసుకోకుంటే ఇం దుకు సంబందించిన ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లు క్లోజ్ అయ్యే అవకాశం ఉందని హె చ్చరించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఎంపికలు ఈనెల 28న జరుగుతుందని ఎండీవో చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కోటేశ్వరమ్మ, టీడీపీ నా యకులు బెజవాడ వెంకటేశ్వర్లు,కామని విజ యకుమార్, బ్యాంకుల అధికారులు హాజరయ్యారు.

ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్ గండం

- ఎంఈవో లేక ఇబ్బందులు
- 5 నెలలుగా నిలిచిన ప్రీమియం చెల్లింపులు
- ఆందోళనలో ఉపాధ్యాయులు

మర్రిపూడి : మండలంలోని పలువురు ఉపాధ్యాయుల జీవిత బీమా ప్రీమియం చెల్లింపులు గత ఆరునెలలుగా నిలిచిపోయాయి. దురదుష్టశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే జీవిత బీమా సంస్థలను ఎలాంటి బీమా రక్షణ పొందే అవకాశం లేకుండా పోయింది. మండలంలో మార్చి నెల నుంచి ఉపాధ్యాయులకు సంబంధించిన జీవిత భీమా ప్రీమియం చెల్లింపులు నిలిచిపోయాయి. రెగ్యులర్ ఎంఈవో లేకపోవడంతో చెల్లింపులు నిలిచినట్లు తెలిసింది. 20 మందికి పైగా ఉపాధ్యాయులు తమ ్ర పీమియం చెల్లింపులను జీతాల నుంచి రికవరీ చేసే విధంగా పాలసీలను తీసుకున్నారు. ప్రతినెలా రూ.60వేల నుంచి రూ.70వేలు సంబంధిత ఉపాధ్యాయుల జీతాల నుంచి ప్రీమియం చెల్లించేందుకు మినహాయింపు చేస్తారు. ఆ నగదు ఎంఈవో డీడీవో అకౌంట్‌లో జమ అవుతుంది. ఎంఈవో ఖాతాలో జమ అయిన నిధులను ఆయా ఉపాధ్యాయుల పాలసీ ప్రీమియం చెల్లించేందుకు ఎంఈవో బదిలీ చేయాల్సి వుంది. మండలంలో మార్చిలో జరిగిన ఎంఈవోల బదిలీలో పట్టాభి రామిరెడ్డి ఎంఈవోగా మర్రిపూడి మండలానికి నియమితులైయ్యారు. ఉపాధ్యాయ సంఘాల మధ్య ఏర్పడిన ఆధిపత్య పోరు తట్టుకోలేక పెదారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని తిరిగి వెళ్లిపోయారు. ్ర పస్తుతం కొనకనమిట్ల ఎంఈవో డాగేను ఇన్‌చార్జి ఎంఈవోగా నియమించారు. ఇప్పటికైనా ప్రీమియం నిధులను ఆయా పాలసీలకు జమ చేయకపోతే ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది.

నీటి పొదుపునకు ప్రభుత్వం చర్యలు

జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

కనిగిరి టౌన్ : నీటిని పొదుపుగా వాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు సూత్రపాయంగా తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర మంచినీటి పథకం నూతన కమిటీ ఏర్పాటుపై గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాటర్ కార్పొరేషన్ ద్వారా ప్రతి ప్రాంతంలో ట్యాంకర్లకు, గ్రామాలకు మళ్లించే కొళాయిలకు మీటర్లను ఏర్పాటు చేయడం ద్వారా నీటిని పొదుపు చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం త్వరలో చర్యలు చేపడుతుందన్నారు. అందుకు కమిటీల ఎంపిక త్వరితగతిన చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామాల్లో పచ్చదనం లోపిస్తుందని చెట్లు నాటించేలా ఆ ర్‌డబ్ల్యూస్ అధికారులు, సి బ్బంది అవగాహన కార్యక్రమా లు చేపట్టాలన్నారు. నీటిని వృ థా కాకుండా పైప్ లైన్‌లు మరమ్మతులు ఎప్పటికప్పుడు గు ర్తించాలని సూచించారు. జిల్లా పరిషత్ నుంచి వచ్చే నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ డి.మల్లికార్జునరావు, డీఈ కె.నరసింహరావు, ఏఈలు ప్రతాప్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

హనుమంతునిపాడు : మండలంలోని తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీలో రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం గురువారం కన్నులపండువగా జరిగింది. టీటీడీ సహకారంతో ఏర్పేడు మధుసూదన చేతులు మీదుగా ప్రతిష్ఠ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా సమతా సేవా ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు జనార్థన్, తన్నీరు శ్రీనివాసులు, వెంకటేశ్వరరెడ్డి, డివిజన్ కన్వీనర్ గ్రేస్‌కుమారి, మండల ధర్మ ప్రచారకులు అర్సూరి కేశవరావులు పాల్గొన్నారు.

జ్వరాలతో అల్లాడుతున్న ప్రజలు

- అధికంగా టైఫాయిడ్ బాధితులు
- చర్యలు తీసుకోని అధికారులు

కనిగిరి : వర్షాకాలం సీజన్ రావడంతో జ్వరాలు పెరిగాయి. గ్రామాల్లో ఇంటింటా జ్వర పీడితులు కనిపిస్తున్నారు. జ్వరాలు సోకిన వారితో ప్రైవేట్ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యశాలలు కిటకిటలాడుతున్నాయి. ప్రధానంగా టైఫాయిడ్, వైరల్ ఫీవర్లు అధికంగా ఉన్నాయి.

కనిగిరి పట్టణంతో పాటు రూరల్ మండలం, హనుమంతునిపాడు, వెలిగండ్ల, పీసీపల్లి మండలాల్లో జ్వరాలు సోకాయి. ఒక్కో ఇంట్లో ఇద్దరు ముగ్గురికి కూడా జ్వరాలు రావడంతో భయాందోళన చెందుతున్నారు. కనిగిరి పట్టణంతోపాటు పునుగోడు, శంఖవరం, మాచవరం, తక్కెళ్ళపాడు, తాళ్ళూరు, బడుగులేరు, యడవల్లి, నీలకంఠాపురం, కోటతిప్పల, కొండారెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, కూటగుండ్ల, దాసళ్ళపల్లి, వీరరామపురం, లక్ష్మక్కపల్లి, మొగుళ్ళూరు, రాళ్ళపల్లి, పీఎన్‌వరం, వెంకటేశ్వరపురం, ఇర్లపాడు, గుంటుపల్లి, ముద్దపాడు, అలవలపాడు తదితర గ్రామాల్లో జ్వరపీడితులు ఎక్కువగా ఉన్నారు. జలుబు, దగ్గుతోటి జ్వరం వచ్చి వారం రోజులు పాటు ఉంటుంది. రక్త పరీక్షలు చేస్తే టైఫాయిడ్ జ్వరాలుగా తేలుతున్నాయి. హనుమంతునిపాడు మండలంలో ఇటీవల బాలుడికి డెంగ్యూ సోకగా చికిత్స చేశారు. కాగా గ్రామాల్లో జ్వరాలు తీవ్రంగా ఉన్నా వైద్య ఆరోగ్య సిబ్బంది పెద్దగా స్పందించిన పరిస్థితి లేదు.


జ్వరపీడితుడిని పరీక్షిస్తున్న డాక్టర్ విజయలక్ష్మి


జ్వరాలతో చికిత్సకోసం వచ్చిన రోగులు

పారిశుధ్యం అధ్వానం : వర్షాకాలంలో జ్వరాలు అధికంగా ఉంటాయని తెలిసిన గ్రామ పంచాయతీలు ముందస్తు చర్యలు తీసుకున్న పరిస్థితి కనిపించడం లేదు. వర్షాలకు కొత్తనీరు వస్తున్నా నీటి పథకాలను క్లోరినేషన్, పరిసరాల్లో చెత్తాచెదారం శుభ్రం చేయడం వంటి చర్యలు లేవు. దీంతో దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు రావటానికి కారణం అవుతుంది. కార్యదర్శులు కనీసం గ్రామాల్లో లేకపోవటంతో అక్కడ ఏమి జరుగుతుందో తెలియడం లేదు. వెలిగండ్ల మండలంలో 21 పంచాయతీలకు ఇద్దరు కార్యదర్శులు మాత్రమే ఉన్నారు. అలాగే ఆరోగ్య ఉపకేంద్రాల్లో ఉన్న వైద్య ఆరోగ్య సిబ్బంది స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో వైద్యపరంగా చర్యలు చేపట్టలేకపోతున్నారు.

వినాయకచవితి సందడి ప్రారంభం

- గ్రామాలు, పట్టణాలకు తరలుతున్న గణనాథులు
- 50 శాతమే విగ్రహాల కొనుగోలు


వినాయక విగ్రహాన్ని తరలిస్తున్న దృశ్యం

కనిగిరి : మండలంలోని పట్టణం, గ్రామాల్లో వినాయక చవితి సందడి ప్రారంభమైంది. గణనాథుల విగ్రహాలు గ్రామాలు, పట్టణాలకు తరలివెళ్తున్నాయి. శుక్రవారం చవితి కాగా గురువారం మధ్యాహ్నం నుంచే విగ్రహాలను కమిటీలు కొనుగోలు చేసి గ్రామాలకు, పట్టణంలోని వివిధ ప్రాంతాలకు తరలించారు. యువకులు గులాములు చల్లకుంటూ సందడి చేశారు. ఈ ఏడాది కరువు పరిస్థితులతో పంటలు సాగు లేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటంతో విగ్రహాల కొనుగోళ్లు మందగించాయి. పండుగల్లో వినాయక చవితికి ప్రత్యేక స్థానం ఉంది. ఒక పూటలో ముగిసే పండుగ కాదు. విగ్రహాలు ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు వ్యయప్రయాసలు, జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన బృందం, రాజస్థాన్‌కు చెందిన బృందం కనిగిరిలో ఏటా వినాయక విగ్రహాల తయారీ చేపడతారు. ఈ సారి తయారు చేసిన విగ్రహాల్లో 50 శాతం మాత్రమే అమ్మకాలు జరిగాయి. ఆరు, ఎనిమిది, పది, పన్నెండు అడుగులు ఎత్తులో విగ్రహాల తయారయ్యాయి. వీటికి వినియోగించే ముడిసరుకు ప్లాస్టరాఫ్ ప్యారీస్ ధరతోపాటు, కూలీలు ధరలు పెరిగినా విగ్రహాల ధరలు పెంచలేదు. గత ఏడాది కంటే విగ్రహాలు కొనుగోళ్లు తగ్గాయి. బుచ్చిరెడ్డిపాలెంకు చెందిన బృందం 150 విగ్రహాలు తయారు చేయగా గురువారం సాయంత్రానికి 75 అమ్ముడయ్యాయి. రాజస్థాన్ బృందం 110 విగ్రహాలు తయారు చేయగా 60 అమ్మకాలు జరిగాయి. రూ. 3,500 రూ. 20 వేలు దాకా విగ్రహాల ధరలు ఉండగా, గత ఏడాది కంటే ఒక్కో విగ్రహానికి రూ. 1,000 నుంచి రూ. 2,000 దాకా ధరలు తగ్గించారు. కనిగిరి పట్టణంతో పాటు కనిగిరి రూరల్ గ్రామాలు, వెలిగండ్ల, హనుమంతునిపాడు, పీసీపల్లి మండలాలకు కనిగిరి నుంచి విగ్రహాలు తరలివెళ్లాయి. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో 30కి పైగా విగ్రహాలు ఏర్పాటు చేశారు. పట్టణంలోని వివిధ సెంటర్లలో వినయక పూజా పత్రి, కాయలు, వస్తువులు కొనుగోళ్లతో సందడి నెలకొనింది.

సర్వే వివరాల్లో తప్పులుంటే చర్యలు

కనిగిరి : విద్యార్థి గణన సర్వే వివరాల్లో తప్పులుంటే క్రమ శిక్షణా చర్యలు తీసుకుంటామని సర్వశిక్షా అభియాన్ సీఎంవో రాజాల కొండారెడ్డి హెచ్చరించారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం కనిగిరి నియోజకవర్గక్షంలోని ఆరు మండలాలుతోపాటు మర్రిపూడి మండల ఎన్యూమరేటర్లుతో సమావేశం నిర్వహించారు. సర్వే గడువు ఈ నెల 31 వరకు పొడిగించారని, ఖచ్చితమైన వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు. 1 నుంచి 8 తరగతులు చదవుతున్న పిల్లల తల్లితండ్రుల ఫోన్ నెంబర్లు సేకరించి ఆన్‌లైన్ డేటా బేస్‌తో అనుసంధానం చేయాలన్నారు. ప్రతి నెలా తప్పనిసరిగా విద్యా కమిటీ సమావేశాలు నిర్వహించాలని, మినిట్సు రికార్డు చేయాలని సూచించారు. సమావేశంలో 7 మండలాల సీఆర్‌పీలు, ఎంఎల్ఎస్, కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీఎంవో కొండారెడ్డి

నిబంధనలు ఉల్లంఘిస్తే జైలు శిక్ష

- డీఎస్పీ ప్రకాశరావు

కనిగిరి టౌన్ : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసుకున్న విగ్రహాల వద్ద, నిమజ్జ నం రోజున పోలీసుల నిబంధనలను అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని కందుకూరు డీఎస్పీ కె.ప్రకాశరావు హెచ్చరించారు. స్థానిక సర్కిల్ కార్యాలయం లో గురువారం జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కనిగిరిలో అల్లర్లు చేసేందుకు కొంతమంది దుష్టశక్తులు కుట్రలు పన్నుతున్నారని, ఆ ఉచ్చులో విగ్రహ కమిటీ నిర్వాహకులు పడకుండా పోలీసులకు సహకరించి ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. విగ్రహాల వద్ద ఎల్లప్పుడూ ఒక వ్యక్తిని నిర్వాహకులు ఏర్పాటు చేయాలని ఆ వ్యక్తులు మద్యం సేవించిన, నిబంధనలను అతిక్రమించినా నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలు మొక్కులు తీర్చుకునేందుకు విగ్రహాల వద్దకు వచ్చినప్పుడు వారిని అగౌరవ పరిచినా, అసౌకర్యం కల్పించినా చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఎస్సైలు ఉప్పు శ్రీనివాసులు, హరిబాబు, శాంతి కమిటీ సభ్యులు ఐవీ నారాయణ, ఎస్‌డీ యాసిన్, షేక్ అబ్దుల్‌గఫార్, బేరి పుల్లారెడ్డి, నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అత్యుత్తమ పురస్కారం సీఎం చేతులు మీదుగా అందుకున్న సందర్భంగా డీఎస్పీ ప్రకాశరావుకు శాంతి కమిటీ సభ్యులు దుశ్శాలువా, పూలమాలతో సత్కరించారారు.


డీఎస్పీని సన్మానిస్తున్న శాంతి కమిటీ సభ్యులు

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి


రుణ మంజూరు పత్రాలను అందజేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ చినమస్తాన్

కనిగిరి : ప్రభుత్వం బీసీ వర్గాల సంక్షేమానికి అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ చినమస్తాన్ కోరారు. నగర పంచాయతీ పరిధిలో 2017-18కు సంబంధించి బీసీ కార్పొరేషన్ రుణాలకు లబ్ధిదారుల ఎంపిక గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ చిరంజీవి, కమిషనర్ కేవీ పద్మావతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పామూరు : మండలంలోని పడమట కట్టకిందపల్లిలోని మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గద్దే రవీంద్రబాబు, గద్దే బాబులు నర్రమారెళ్ళ పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారిని గురువారం గ్రామస్థులు ఉపాధ్యాయులు సత్కరించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి వెంగళరెడ్డి మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ఎక్కడైనా గుర్తింపు ఉంటుందన్నారు.

ఇంటర్వ్యూ

పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటే ధ్యేయం



డాక్టర్ సీహెచ్ అమూల్య, పశువైద్యాధికారి, ఆర్‌సీపల్లి, పామూరు

ప్రశ్న: ప్రస్తుతం పశువులకు ఎటువంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి ?

జవాబు: గాలికుంటు, నీలినాలుక, గొంతువాపు వ్యాధులు ఎక్కువగా సక్రమిస్తాయి.

ప్ర: వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారా?

జ: ఈ నెల 26 నుంచి సెప్టెంబర్ 25 వరకు వ్యాక్సిన్‌ను ఉచితంగా వేయనున్నాం.

ప్ర: ఊరూరా పశుగ్రాస క్షేత్రాల లక్ష్యాలను సాధించారా?

జ: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో 120 ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేయాలని నిర్దేశించుకున్నాం. ప్రస్తుతం 105 ఎకరాలను గుర్తించి రైతులకు అవగాహన కల్పించి, అగ్రిమెంట్ చేశాం.

ప్ర: మందుల కొరత ఉందా?

జ: అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులోనే ఉన్నాయి.

ప్ర: పశువైద్యశాలలో సిబ్బంది సమస్య ఉందా?

జ: జెవీవీ మెడికల్ సెలవులో ఉన్నారు. ఒక వీవో, అటెండర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో ఇబ్బందిగా ఉంది.

- పామూరు

ఉపాధ్యాయినికి సన్మానం

వెలిగండ్ల : మండలంలోని కంకణంపాడు ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తూ బదిలీ అయి న ఉపాధ్యాయిని టి.మేరి విజయకుమారిని గురువారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో దాసు ప్రసాద్, సర్పంచ్ చిలకల మంగమ్మ, హెచ్ఎం ఆర్.లక్ష్మీదీప్తి, ఎస్ఎంసీ ఛైర్మన్ కె.నాగభూషణం, హెచ్ఎం అబ్రహాం, రిటైర్డ్ హెచ్ఎం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు భాస్కర్, వెంకటేశ్వర్లు, రమణయ్య, నాగరాజు, కిశోర్, రమేష్,పాల్గొన్నారు.


విజయకుమారిని సన్మానిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస - జయ జానకి నాయక

వినాయక విగ్రహాల తరలింపు

పామూరు : వినాయక చవితి సందర్భంగా పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో మండపాల్లో ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు వినాయక విగ్రహాలను తరలిస్తున్నారు. అనది కాలికంగా సుమారుగా మండలంలో 100 విగ్రహాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. సైజులను బట్టి విగ్రహాల ధరలు గత ఏడాది కంటే ఈ సారి భారీగా పెరిగాయి. గ్రామాల్లోని ప్రజలు పామూరులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి ట్రాక్టర్లపై తీసుకెళుతున్నారు.

నీటి పొదుపునకు ప్రభుత్వం చర్యలు

● జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

కనిగిరి టౌన్ : నీటిని పొదుపుగా వాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందని జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు సూత్రపాయంగా తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర మంచినీటి పథకం నూతన కమిటీ ఏర్పాటుపై గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాటర్ కార్పొరేషన్ ద్వారా ప్రతి ప్రాంతంలో ట్యాంకర్లకు, గ్రామాలకు మళ్లించే కొళాయిలకు మీటర్లను ఏర్పాటు చేయడం ద్వారా నీటిని పొదుపు చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం త్వరలో చర్యలు చేపడుతుందన్నారు. అందుకు కమిటీల ఎంపిక త్వరితగతిన చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆయన ఆదేశించారు. గ్రామాల్లో పచ్చదనం లోపిస్తుందని చెట్లు నాటించేలా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సిబ్బంది అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. నీటిని వృథా కాకుండా పైప్‌లైన్‌లు మరమ్మతులు ఎప్పటికప్పుడు గుర్తించాలని సూచించారు. జిల్లా పరిషత్ నుంచి వచ్చే నిధులు దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ డి.మల్లికార్జునరావు, డీఈ కె.నరసింహారావు, ఏఈలు ప్రతాప్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ హరిబాబు


మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న చిన్నారులు

మట్టి విగ్రహాల పంపిణీ

కనిగిరి : వినాయక చవితి సందర్భంగా కాలుష్య నివారణకు స్థానిక ఐకిడ్స్ చిన్నారులు మట్టితో తయారుచేసిన వంద వినాయక విగ్రహాలను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐకిడ్స్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, పద్మావతి, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కదిరిని విమర్శించే స్థాయి బుర్రాకు లేదు

● ఏఎంసీ చైర్మన్ దారపనేని

కనిగిరి : ఎమ్మెల్యే కదిరి బాబూరావును విమర్శించే స్థాయి బుర్రా మధుసూదనయాదవ్‌కు లేదని ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ విమర్శించారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నా రని దేశంలోని ఇతర రాష్ట్రాలు సీఎంలు ఆయనను ఆదర్శంగా తీసుకొని పనిచేస్తున్నారన్నారు. కనిగిరి నియోజకవర్గంలో మూడేళ్ల టీడీపీ పాలనలో ఎమ్మెల్యే కదిరి సీఎం చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో రూ. 1275 కోట్ల వ్యయంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. వైసీపీ అధినేతకు కోట్లు ముట్టచెప్పి కందుకూరు నుంచి వలస వచ్చిన బుర్రాకు కదిరిని విమర్శించే అర్హత లేదన్నారు. కదిరి పుట్టకతోనే శ్రీమంతుడని, ఆయన కుటుంబం అండతో వందలాది కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, కమీషన్లు తీసుకొనే అలవాటు వైసీపీ నేతలకే ఉందని మాటుగా విమర్శించారు. నియోజకవర్గంలో టీడీపీ దాటికి తట్టుకోలేని బుర్రా ఎమ్మెల్యే కదిరిపై అవాకులు, చెవాకులు పేలుతున్నారని, తిరిగి మూటముల్లె సర్దుకొని కందుకూరు పరారు కావల్సివస్తుందన్నారు.

బుర్రాపై వైసీపీ కౌన్సిలర్ల ఆగ్రహం

కనిగిరి టౌన్ : 2014 ఎన్నికలకు ముందు నుంచి వైసీపీ అభివృద్ధికి ఎంతో కష్టపడ్డామని, వైసీపీ కౌన్సిలర్లుగా గెలిచామని తాము ఏ పార్టీలో ఉన్నామో, గ్రూపు రాజకీయాలు చేసే బుర్రా మధుసూదన్‌యాదవ్ గ్రహించుకోవాలని ఆ పార్టీ కౌన్సిలర్లు అన్నారు. స్థానిక జీటీఆర్ లాడ్జిలో గురువారం జరిగిన సమావేశంలో బుర్రా వైఖరిని తీవ్రంగా ఖండించారు. నవరత్నాల సభలో అనుచితంగా వైసీపీలో కొనసాగే తమను మాట్లాడటం ఎంతో బాధకరమన్నారు. వైసీపీ చేపట్టిన ఎన్నో కార్యక్రమాల్లో తమ వంతు కృషి చేస్తూ పాల్గొంటున్నామన్నారు. గతంలో వైసీపీ స్థానికంగా ఎంతో పటిష్ఠంగా ఉందని ఇన్‌చార్జి బుర్రా వైఖరితో పార్టీ హీనస్థితికి పోయిందన్న విషయాన్ని చెప్పేందుకు ఆవేదన చెందుతున్నామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు ఎర్రబల్లి జార్జి, నజిముద్దీన్, పాపసాని ఏడుకొండలు, తమ్మినేని శ్రీను, పులి శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ఎన్నికల ఫలితంపై బెట్టింగ్‌ల జోరు

పీసీపల్లి : నంద్యాల ఉప ఎన్నిక బుధవారం ముగియడంతో గురువారం నుంచి మండలంలోని పలుగ్రామాల్లో బెట్టింగ్‌లు జోరందుకున్నాయి. అక్కడ ప్రధాన పోటీగా నిలిచిన టీడీపీ, వైసీపీ అభ్యర్థుల గెలుపు, ఓటమిలతో పాటు మెజార్టీపై కూడా పందాలు కాస్తున్నారు. పీసీపల్లి, పెద ఇర్లపాడు గ్రామాల్లో కొందరు బెట్టింగ్ సొమ్ము మధ్యవర్తుల వద్ద ఉంచినట్లు తెలుస్తుంది. అందిన సమాచారం మేరకు ఎన్నికలకు ముందు రూ. 2 లక్షలు నుంచి 5 లక్షల వరకు బెట్టింగ్ పెట్టగా ఎన్నికలు ముగిసిన అనంతరం వివిధ ప్రచార మాధ్యమాల్లో వచ్చిన సర్వే ఫలితాల ఆధారంగా రూ. 5 నుంచి 10 లక్షలు పందాలు కాసేందుకు పలువురు మధ్యవర్తులను ఆశ్రయిస్తున్నారు. విజయం, మెజార్టీపై పందాలు కాస్తున్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసి నలుగురు ఉన్నచోట పందాలపైనే చర్చ సాగుతుంది.

మరి బెట్టింగుల్లో ఎవరు నష్టపోతారో, ఎవరూ లాభపడతారో ఈ నెల 28 దాకా వేచి చూడాల్సిందే.

పాఠశాలకు సహకారం

వెలిగండ్ల : మండలంలోని చోడవరం ప్రాథమిక పాఠశాలకు గ్రామస్థులు విరాళాలు సేకరించి కలర్ జెరాక్స్ యంత్రాన్ని గురువారం బహూకరించారు. ఎస్ఎంసీ చైర్మన్ బాలనారాయణ రూ. 5 వేలు విలువగల ఫర్నీచర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో దాసుప్రసాద్ మాట్లాడుతూ గ్రామసులు స్వచ్ఛందంగా విరాళాలు వేసుకొని పాఠశాల అభివృద్ధికి వసతులు కల్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పచ్చవ మాధవరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో

బుర్రా.. నీ పెట్టె సర్దుకో

● లిడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ ఎరిక్షన్‌బాబు ధ్వజం

కనిగిరి టౌన్ : చుట్టం చూపుగా కనిగిరికి వచ్చావని త్వరలో పెట్టె సర్దుకొని కందుకూరు పోయే పరిస్థితి వస్తుందని లిడ్‌క్యాప్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు బుర్రా మధుసూదన్ యాదవ్‌పై ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగిన టీడీపీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నవరత్నాల సభను గంటపాటు కూడా నిర్వహించలేని స్థాయి నీదని తెలుసుకోవాలన్నారు. ఎమ్మెల్యే కదిరి బాబూరావుని విమర్శించడం నీ స్థాయి కాదని పుట్టుకతోనే సుగుణశీలుడుగా, శ్రీమంతుడిగా ఎదిగిన కనిగిరి బిడ్డ అని పేర్కొన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడే అవసరం కదిరికి లేదన్నారు. దేశంలోనే సీఎం చంద్రబాబు అత్యున్నత నాయకుడిగా పేరొందారన్నారు. వైసీపీ అవినీతిలో పుట్టిందని, జగన్ అవినీతి కేసుల్లో 15 నెలలు జైలు జీవితం గడిపిన నాయకుడని మరచిపోవద్దన్నారు. నవరత్నాలు అని చెప్పుకొనే హామీ పత్రాలను పెట్టెలో దాచుకోమని హితవు పలికారు. నవరత్నాలకు విలువలేదని వజ్రంలాంటి సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే కదిరి బాబూరావు ముందు నవరత్నాలు, నీలాంటి నాయకులు వెలవెలబోవాల్సిందేనన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు బేరి పుల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి రాచమల్ల శ్రీనువాసులురెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బుర్రా మధుసూదన్ ఏ పార్టీలో ఉంటాడో తెలుసుకొని ప్రవర్తిస్తే బాగుంటుందన్నారు. సమావేశంలో వైస్‌చైర్మన్ చిరంజీవి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, కోడిపిల్ల అంజనేయులు, చిట్టిబోయిన నాగయ్య యాదవ్, శ్యామల పెద వెంకటేశ్వర్లుయాదవ్, దేవిరెడ్డి రఘునాధకాశిరెడ్డి, గాయం తిరుపతిరెడ్డి, రోషన్ సందాని, కుందురు నారాయణరెడ్డి, నజిముద్దీన్, లక్ష్మయ్య, పచ్చవ వెంకటేశ్వర్లు, బడేబాయి, కౌన్సిలర్లు జిలాని, ఫయాజ్, అహమ్మద్, ఎల్‌వీఆర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

ఎమ్మెల్యే కదిరిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

● ఎంపీపీ నాగేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగేశ్వరరావు

పామూరు : నియోజకాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే కదిరి బాబూరావుపై వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బుర్రా మధుసూదన్‌యాదవ్ అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని ఎంపీపీ ఆవుల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కదిరి రూ.127 5 కోట్ల నిధులతో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నారని, నెలాకొక సారి నియోజకవర్గానికి చుట్టపుచూపుగా వచ్చే బుర్రాకు అభివృద్ధి ఎక్కడ కనిపిస్తుందన్నారు. రూ. 5 కోట్లు ముడుపులు ఇచ్చి టిక్కెట్టు తెచ్చుకున్న బుర్రాను నియోజకవర్గం నుంచి తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. పరుష పదజాలంతో స్థాయిని మరిచి విమర్శలు చేయడం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తొలుచూరి రమేష్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఎం.హుస్సేన్‌రావు, సర్పంచ్‌లు ఎస్.లక్ష్మీనారాయణరెడ్డి,తుపాకుల శ్రీను, దేవరపు మాల్యాద్రి, షేక్ ఖాజాపీర్, జక్కు శ్రీనివాసులురెడ్డి, దైండే శంకర్, పోతురాజు వెంకట్రావు, లూనా జబీన్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన కార్యక్రమాలు

పామూరు : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విదానాలపై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎస్‌డీ హనీఫ్ తెలిపారు. స్థానిక సుందరయ్యభవనంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మూడున్నరేళ్లపాలనపై విమర్శిస్తూ ముద్రించిన కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. కార్పొరేట్ సంస్థలకు అచ్చేదిన్, రైతులకు చచ్చేదిన్‌గా పరిపాలనగా కొనసాగుతుందని విమర్శించారు. ప్రభుత్వ విధానాల వల్ల వందలాది ఫ్యాక్టరీలు మూతపడటంతో నిరుద్యోగం పెరుగుతుందన్నారు. ఈ నెల 26, 27 తేదీల్లో కనిగిరి డివిజన్ స్థాయి సీపీఎం శిక్షణ తరగతులు పామూరులోని శారద విద్యానికేతన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పిల్లి తిప్పారెడ్డి, బడుగు వెంకటేశ్వర్లు,పీసీ కేశవరావు, వెంకటేశ్వర్లు, షేక్ మీరావలి పాల్గొన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

ఇంకొల్లు: ప్రతి విద్యార్థి మొక్కలు నాటి పర్యావరణను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని పర్చూరు ఉపవిద్యాశాఖాధికారి సాల్మన్ సూచించారు. గురువారం మండలంలోని ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో వనం మనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడపర్తి పేరిరెడ్డి, ఉపాధ్యాయులు పావని, నిర్మల, రఘుబాబు, ఆదినారాయణ, రాధిక, హైమావతి, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న డీఎస్పీ ప్రేమ్‌కాజల్

- డీఎస్పీ ప్రేమ్ కాజల్
- మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

పర్చూరు: పర్యావరణాన్ని పరిరక్షణ ప్రతి ఒక్కరిపై ఉందని చీరాల డీఎస్పీ డాక్టర్ ప్రేమ్‌కాజల్ అన్నారు. పర్చూరులోని భవనం అంజిరెడ్డి తులాబంధుల అర్జునయ్య జూనియర్ కళాశాలలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల డీఎస్పీ ప్రేమ్‌కాజల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ రసాయన పదార్థాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన వినాయక విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. దీన్ని గుర్తించి మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేయటానికి ముందుకు వచ్చిన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతిని సక్రమంగా వర్షాలు పడక పోవటాన్ని గుర్తించిన ప్రభుత్వం వనం మనం కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపట్టిందని, వాటిని సంరక్షించే బాధ్యత ప్రజలపై ఉందన్నారు. కరస్పాండెంట్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భావిభారత పౌరులైన విద్యార్థులకు దీనిపై అవగాహన కల్పించి సమాజాన్ని చైతన్యం చేయటానికే కళాశాలలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. అనంతరం వినాయక మట్టి విగ్రహాలను భక్తులకు అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ భవనం శ్రీనివాసరెడ్డి ప్రాంతీయ విద్యాభివృద్ధి సంఘం సెక్రటరీ షేక్.అహ్మద్‌బాషా, పాబోలు ఉధయభాస్కర్, కళాశాల వ్యవస్థాపక ప్రిన్సిపాల్ మాదిరాజు రామ్మోహన్‌రావు, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ ఒగ్గిశెట్టి నరసింహారావు, భవనం శ్రీలక్ష్మి, రోటరీ అధ్యక్షుడు పోలిశెట్టి చంద్రశేఖరరావు, కార్యదర్శి పాబోలు వెంకటేశ్వర్లు, ఎన్.ఎస్.పీ.కె.చార్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్ర

మార్టూరు: వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురుఆవరం మండలంలో ద్విచక్ర వాహనాలపై ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. మండలంలో కోలలపూడి నుండి వలపర్ల, బొబ్బేపల్లి, ద్రోణాదుల గ్రామంలో యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజల సమస్యలను తెలుసుకుని వారితో మాట్లాడారు. గ్రామంలో ప్రతి కాలనీలో యాత్ర నిర్వహించారు. ప్రతి గ్రామంలో సైడు కాల్వలు సక్రమంగా లేకపోవడం, మంచినీటి సమస్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సీఐటీయూ సంఘం, కైలు రైతు సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి సంఘాల నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల అభివృద్ధికే నిధులు కేటాయించాలి

చినగంజాం : వైద్యశాల నిధులు, పీహెచ్‌సీ అభివృద్ధికే కేటాయించాలని, ఎట్టి పరిస్థితుల్లో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని ఒంగోలు డివిజన్ అడిషనల్ డీఎంహెచ్‌వో బి.మాధవీలత అన్నారు. చినగంజాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాటి రాజశేఖర్ అధ్యక్షతన గురువారం జరిగిన వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. సమావేశంలో మాధవీలత మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. వైద్యశాలలో రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. చినగంజాం పీహెచ్ సీ పరిధిలో ఎం.ఆర్ వ్యాక్సిన్ 98 శాతం పూర్తి అయినట్లు తెలిపారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సబ్‌సెంటర్‌లోని ఏఎన్‌ఎంలు ప్రజలకు అవగాహన కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలని వైద్యాధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఎం.వీరాంజనేయులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఎంహెచ్‌వో

కొలువుదీరిన గణనాథులు

చినగంజాం : మండల పరిధిలోని గ్రామాల్లో ఆదిదేవుడు, వినాయకుని నవరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. వివిధ ఆకారాల్లో వివిధరంగుల్లో తయారుచేసిన గణనాథుడి భారీ విగ్రహాలను కొనుగోలు చేసి గ్రామాలలోని మండపాలకు తరలించారు. గ్రామాల్లో ప్రధానకూడళ్ల వద్ద విగ్రహాల ఏర్పాటుకు పందిళ్లు ఏర్పాటు చేసి రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. మార్కెట్ సెంటర్‌లో పత్రి విక్రయాలతో రద్దీగా మారింది.

ఇంటర్వ్యూలకు 226 మంది హాజరు

చినగంజాం : ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ 2017-18కి సంబంధించి కాపు, బీసీ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాల మంజూరుకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు 226 మంది హాజరైనట్లు ఎంపీడీవో వాకా ప్రద్యుమ్నకుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కాపు కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాల మంజూరుకు గురువారం లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. బీసీ రుణాలకు 111 మంది, కాపు రుణాలకు 115 మంది హాజరు అయినట్లు తెలిపారు. లబ్ధిదారుల వివరాలను ఆయా బ్యాంకులకు పంపుతామని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆసోది భాగ్యలక్ష్మి, ఆయా బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

ఇంకొల్లు: రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ వారి ఆధ్వర్యంలో గురువారం భక్తులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. సుమారు 300 మంది భక్తులకు విగ్రహాలను అందజేశామని క్లబ్ అధ్యక్షులు మస్తాన్‌బాబా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి.రాఘవరాజు, కోశాధికారి మల్లేశ్వర వరప్రసాద్, క్లబ్ సభ్యులు మద్దినేని హనుమంతురావు, కరి కమలేశ్వరరావు, బెల్లంకొండ వాసు, సోమేపల్లి రామ్మెహనరావు, బద్రిరెడ్డి, రవీంద్రరెడ్డి, రామకృష్ణ, డాక్టరు బీరం సుందరరావు, చుండి సాంబయ్య,శివయ్య పాల్గొన్నారు.

రుణ లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

ఇంకొల్లు: మండల ప్రజా పరిషత్ కార్యాలయం గురువారం జనంతో కిక్కిరిసింది. మండలంలో కార్పొరేషన్ రుణాలు పొందుటకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి రెండురోజులుగా ఎంపీపీ షేక్ మెహర్‌తాజ్, ఇన్‌చార్జి ఎంపీడీవో స్వరూపరాణి సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. బుధవారం ముస్లిం మైనార్టీలు 18, ఎస్టీలు 22 మంది హాజరుకాగా, గురువారం మాత్రం బీసీ, కాపు అభ్యర్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వీరికి మండలంలో 120 యూనిట్లు మంజూరు కాగా సుమారు 550 మందికి పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుంజి వెంకట్రావు, బ్యాంకు మేనేజర్లు వివిధ గ్రామ సర్పంచ్‌లు, తానికొండ వెంకటేశ్వర్లు, బద్రిరెడ్డి,వార్డు మెంబరు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు. 28వ తేదీన ఎస్సీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఇన్‌చార్జి ఎంపీడీవో స్వరూపరాణి తెలిపారు.

మార్టూరు: మండలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం ఎంపీడీవో కార్యాలయం లో ఇంటర్వ్యూలు జరిగాయి. ఎంపీడీవో బి.సింగయ్య ఆధ్వర్యంలో వివిధ బ్యాంకులకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. రాజకీయ నాయకుల సిఫారసు ఉన్నవారినే ముందుగా ఇంటర్వ్యూలు చేస్తున్నారని లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేశా రు. సుమారు 50 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా 20 శాతం మంది మహిళలు ఉన్నారు. మొత్తం 60 యూనిట్లకు 400 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా 150 మందికి పైగా ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.

బ్లాక్ జోన్ వద్ద ప్రమాద సూచికలు

మార్టూరు: మండలంలోని ఇసుకదర్శి సెంటర్ సమీపంలో బ్లాక్ జోన్ వద్ద గురువారం రాత్రి పోలీసులు ప్రత్యేకంగా బోర్డులను ఏర్పాటు చేశా రు. చీరాల డీఎస్పీ ప్రేమ్‌కాజల్ ఆధ్వర్యంలో మార్టూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు ప్రమాద నివారణ సూచిస్తూ వీటిని ఏర్పాటు చేయించారు.

మట్టి విగ్రహాల పంపిణీ

మార్టూరు: మార్టూరు రోటరీ క్లబ్ ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. జాష్టి వెంకట మోహన్‌రావు, రోటరీ క్లబ్ అధ్యక్షుడు లింగా ఆంజనేయులు, ఖాజా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి గాయాలు

మార్టూరు: మార్టూరు సెంటర్‌లో స్టేట్ బ్యాంక్ ఎదురుగా గురువారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. యద్దనపూడి మండలం పోలూరుకు చెందిన రావిపాటి మహేష్, అనంతవరం గ్రామానికి చెందిన అంబటి శ్రీనివాసరావులు ద్విచక్ర వాహనాలపై ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు కాలుకు దెబ్బ తగలగా అతన్ని బంధువులు నర్సరావుపేట ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.



ఇంకొల్లు మండలం పావులూరు వడ్డిపాలెంలోని ప్రాథమిక పాఠశాల ఇది. వర్షం పడితే ఆవరణలో నీరు మోకాలి లోతున నిలుస్తోంది. విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు పాఠశాలలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఎంఈవో సమస్యను పరిష్కరించాలి కోరుతున్నారు. ఇంకొల్లు

బ్యాంకు పరీక్షలకు ఉచితశిక్షణ

నాగులుప్పలపాడు : ఐబీపీఎస్ ద్వారా బ్యాంకు పీవో, కర్ల్కు, ఇంటెలిజెన్సీ బ్యూరో ఉద్యోగాలకు ఒంగోలు ఆంజయ్యరోడ్డులోని లాజిక్ అకాడమీలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ పి.విజయభాస్కర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,పేద విద్యార్థులకు బ్యాంకు పరీక్షలకు 90 రోజులు పాటు ఉచితశిక్షణ అందివ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9985839758 నంబరు ద్వారా తమపేర్లునమోదు చేసుకోవాలని కోరారు.

రోటరీ సేవలు విస్తృత పరుస్తా

ప్రమాణస్వీకారోత్సవంలో శిద్దా సురేష్

చీమకుర్తి : రోటరీ క్లబ్ ఆఫ్ చీమకుర్తి సేవలను విస్తృత పరుస్తామని ఆ క్లబ్ చీమకుర్తి నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త శిద్దా వెంకట సురేష్ తెలిపారు. రోటరీక్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం వ్యవస్థాప అధ్యక్షుడు, రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్ చెరుకూరి రఘుకిరణ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రస్తుత అధ్యక్ష, కార్యదర్శులు గొల్లపూడి వెంట్రావు , మన్నం నాగరాజుల నుంచి పదవీ బాధ్యతలను శిద్దా వెంకట సురేష్, మూప్పూరి చలమయ్యలు స్వీకరించారు. రోటరీ డ్రిస్టిక్ గవర్నర్ (నామినేటెడ్) పి.శివన్నారాయణ నూతన కమిటీచే ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ రోటరీక్లబ్ ఆఫ్ చీమకుర్తి సేవలు 3150 జిల్లా పరిధిలో ఉన్న అన్ని క్లబ్‌ల్లో నెంబర్ 1 అని కొనియాడారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త శిద్దా పాండు రంగారావు మాట్లాడుతూ సేవ కార్యక్రమాలతో ఎంతో సంతృప్తి లభిస్తుందన్నారు. రీజనల్ సెక్రటరీ సింగరావు ,అసిస్టెంట్ గవర్నర్ చెరుకూరి రఘుకిరణ్‌లు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ ఫౌండేషన్‌కు వెయ్యి డాలర్లు అందజేసిన శిద్దా సురేష్ తదితరులకు పాల్ హారీస్ ఫెలోషిప్‌ను అందజేశారు.

సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ

నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం రోజునే పలు సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పేద మహిళలకు , విద్యార్థినిలకు , కుట్టుమిషన్లు, సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం నూతనంగా రోటరీ క్లబ్ సభ్యత్వాన్ని గమిని ప్రసాదు, లగడపాటి శ్రీనివాసరావు, వెంకటరెడ్డి, ఓబుల్ రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దుడ్డుశంకర్ , పోకూరి రామకృష్ణారెడ్డి, అంబటి వీరారెడ్డి, అడుసుమల్లి శ్రీనివాసరావు, గుండవరపు శ్రీనివాసులు, పరాంకుశం శ్రీనివాసమూర్తి, సూరంపల్లి రామకృష్ణ, గొల్లపూడి చౌదరి , సురేష్, కరిముల్లా, గుడిపూడి ప్రసాదు, యడ్లపల్లి రామబ్రహ్మం, నల్లూరి వెంకటేశ్వర్లు, మన్నం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రోటరీక్లబ్ ఆఫ్ చీమకుర్తి నూతన అధ్యక్షుడు శిద్దా వెంకట సురేష్


పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్ పక్కన నిలిపివేసిన రైతులు

పరిహారం చెల్లించి పనులు చేపట్టండి

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : కత్తిపూడి - ఒంగోలు 216 జాతీయ రహదారి రోడ్డు విస్తరణలో భాగంగా ఉప్పుగుండూరు సమీపంలో సర్వే 330/5లో జరిగే పనులను గురువారం రైతులు అడ్డుకున్నారు. పరిహారం చెల్లించకుండా భూముల్లో తవ్వకాలు జరపరాదంటూ బాలినేని సుబ్బారావు, ధనలక్ష్మి తదితర రైతులు పనులు చేస్తున్న ఎక్స్‌కవేటర్‌ను నిలిపివేశారు. రోడ్డువిస్తరణ ద్వారా మేము భూములు కోల్పోతున్నామని, అభివృద్ధికి ఆటంకాలు ఏర్పరచమని, అయితే ఆభూమికి తగిన పరిహారం అందించకుండా పనులు చేయడం ఏమిటని రోడ్డు నిర్మాణ అధికారులను ప్రశ్నించారు. మూడు నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికి ఫలితంలేకపోవడంతో ఈ సర్వే నంబరులోని రైతులు పనులను అడ్డుకున్నారు. పరిహారం అందించకుండా పనులు జరిపితే కోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు.


నాగులుప్పలపాడు ఆరోగ్య కేంద్రంలో టాస్క్‌ఫోర్సు కమిటీ

ఫ్లోరైడ్ నివారణకు కృషి

నాగులుప్పలపాడు : ఫ్లోరైడ్ నివారణకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కన్సల్టెంట్ డాక్టర్ సిహెచ్.వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం ఐసీఎంఆర్ టాస్క్‌ఫోర్స్ హైదరాబాదుకు చెందిన సీనియర్ కన్సల్‌టెంట్ జి. శంకరరావు ఆధ్వర్యంలో మండలంలో పలుగ్రామాల్లో తాగు నీటి శాంపిల్స్‌ను సేకరించారు. ఈ సందర్భంగా టీమ్ సభ్యులు తాగునీటి చెరువులను సప్లైయ్ చానళ్లను సందర్శించి శాంపిల్స్ సేకరించారు. ఫ్లోరైడ్ నివారణలో భాగంగా టాస్క్‌ఫోర్స్ కమిటీ గ్రామగ్రామాన శాంపిల్స్ సేకరించి ల్యాబ్‌కు పంపించడం జరుగుతుందని శంకరరావు తెలిపారు. నాగులుప్పలపాడు ఆరోగ్య కేంద్రం సిబ్బందితో మాట్లాడారు. అనంతరం మద్దిరాలపాడు , అమ్మనబ్రోలు , రాపర్ల ,మాచవరం, కండ్లగుంట , పోతవరం, పెదగంజాం , కొణికి గ్రామాల్లో ఈ బృందం పర్యటించి తాగు నీటి శాంపిల్స్ సేకరించింది. ఈకార్యక్రమంలో వారి వెంట ఆరోగ్య కేంద్ర సూపర్‌వైజర్ కె.ఎల్. నాగేశ్వరరావు, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ సదాశివం పాల్గొన్నారు.

ఎస్టీ, ఎస్సీలకు రుణమేళా

నాగులుప్పలపాడు: ఎస్సీ, ఎస్టీ యువతీ ,యువకులకు బ్యాంకు లింకేజీ రుణాల కోసం గురువారం నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో మేళా నిర్వహించారు. ఎస్సీలు 1355 మంది అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, 496 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎస్టీకేటగిరిలో 125మంది ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోగా 125 మంది హాజరైనట్లు ఎంపీడీవో ఎస్.ఎం సిలార్ తెలిపారు. ఎస్సీలకు 180 యూనిట్లు, ఎస్టీలకు 32 యూనిట్లు బ్యాంకు లింకేజి ద్వారా అందజేస్తామన్నారు. మేళాలో వివిధ బ్యాంకుల అధికారులు ,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వినాయకచవితి వేడుకలకు సర్వంసిద్ధం

చీమకుర్తి: వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవటానికి భక్తులు సమాయత్తమౌతున్నారు. వాడవాడల మండపాలు ఏర్పాటు చేశారు. పి.నాయుడుపాలెం పాఠశాలలో గురువారం బంకమట్టి తెచ్చి విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలు స్వయంగా తయారు చేసుకున్నారు. వినాయ చవితి నాడు ఈ విగ్రహాలకు పూజలు జరపాలని నిర్ణయించారు. అదేవిధంగా పలుమండపాల్లో మట్టివిగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు. పట్టణంలో పలుచోట్ల వివిధ రకాల వస్తువులతో కూడిన విగ్రహాలు తయారు చేశారు.


చీమకుర్తిలో ఏర్పాటు చేసిన రంగురంగుల వినాయకుడు

ఊరూర వినాయ పందిళ్లు

నాగులుప్పలపాడు : వినాయ చవితి పండుగ పురస్కరించుకొని గ్రామగ్రామాన వినాయడిని పెట్టేందుకు పందిళ్లు సిద్ధం చేశారు. గత ఏడాది కన్నా ఈఏడాది మండల వ్యాప్తంగా ఎక్కువ సంఖ్యలో పందిళ్లు వెలవనున్నాయి. ఈ పాటికే విగ్రహాలన్నీ పందిళ్లకు చేరుకున్నాయి. శుక్రవారం గ్రామ గ్రామాన వినాయక చవితి పండుగను జరిపేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. వినాయక ఉత్సవాలలో ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై . ఎ.అజయ్‌బాబు నిర్వాహకులకు సూచించారు.

వినాయ విగ్రహాల పంపిణీ

మద్దిపాడు: వినాయక చవితి పురస్కరించుకొని శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలు గురువారం స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఎస్సై రాజేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక చవితికి రంగుల విగ్రహాలు వద్దని, మట్టివిగ్రహాలకే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు శంకరరావు, జొన్నాబట్ల శ్రీనివాసరావు, రావిహనుమంతరావు, సర్పంచ్ ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, పర్వతరెడ్డి శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ నట్టె సుబ్బారావు, ఆదిమూలపు శ్రీనివాసరావు , గంటా వెంకటేశ్వర్లు, పర్వతరెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల పెన్నిధి స్త్రీనిధి

చీమకుర్తి : డ్వాక్రామహిళ కు స్త్రీనిధి పెన్నిధి లాంటిదని మెప్మా పీడీ కె.అన్నపూర్ణ తెలిపారు. గురువారం పట్టణ మహిళా సమాఖ్య సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళా సంఘాలు ప్రతి నెలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్, ఆడిట్ విధిగా నిర్వహించాలన్నారు . స్త్రీనిధిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వి. అంకయ్య, కల్పన, ఖాజా, చిరంజీవి, అరుణ పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌ల పంపిణీ

చీమకుర్తి: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణలో చేపట్టారు. లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జవహర్ మాట్లాడగా హెచ్.ఎం తిరుమలశెట్టి రవి, క్లబ్ ప్రతినిధులు నూనె సుబ్రమణ్యం, శిద్దా కాశీవిశ్వేరరావు, చలువాది బదరీనారాయణ , చలువాది రమేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు చెక్కు పంపిణీ

మద్దిపాడు: వెల్లంపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతులకు సిండికేట్ బ్యాంకు అధ్వర్యంలో బ్యాంకు మేనేజర్ సతీష్ కుమార్ లక్షా పాతిక వేలరూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సర్వర్ణలత, ఫీల్డ్ ఆఫీసర్ ఎం.సునీత, విస్తరణాధికారి పాటిబండ్ల శేషరావు తదితరులు పాల్గొన్నారు

27న పెళ్లూరులో హ్యాపీ సండే

ఒంగోలు రూరల్ : ఒంగోలు నగరం పెళ్లూరు గ్రామంలో ఈనెల 27వ తేదీ హ్యాపీ సండే కార్యక్రమం జరుగుతుందని 17వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పెరుమాళ్ల శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్‌లోని ప్రజలు పాల్గొని సంతోషంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని, ఉత్సాహవంతులు పాల్గొలని విజ్ఞప్తి చేశారు.

మురుగుకు ఆక్రమణల అడ్డు


కాలువ లేదు.. రోడ్డూ తగ్గింది..


మురుగుకాలువలు, రోడ్డును ఆక్రమించి సాగిస్తున్న వ్యాపారాలు

- నగరంలో సైడు కాలువలు, రహదారులు మాయం

- మురుగు ప్రవాహానికి తీవ్ర ఆటంకం

- ప్రజలకు ప్రయాణం నరకమే

- పట్టించుకోని నగరపాలక సంస్థ అధికారులు

ఒంగోలు కార్పొరేషన్ : నగరంలో మురుగునీటి కాలువలు ఆక్రమణలకు గురయ్యాయి.. గురవుతున్నాయి. కొద్దిపాటి వర్షం కురిసినా రోడ్లపైకి వాన నీటితో పాటు మురుగు చేరి జన జీవనానికి విఘాతం కలిగిస్తోంది. కాలువల్లో పూడిక తొలగించడం వీలు కాక కొన్ని చోట్ల అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యవైఖరితో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. మున్ముందు భారీ వర్షాలు కురిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిబంధనల మేరకు ప్రతి గృహ యజమాని కొన్ని అడుగుల ఖాళీ స్థలం విడిచిపెట్టి నిర్మాణాలు చేపట్టాలి. కానీ నగరంలో ఆ నిబంధనలు ఎక్కడా అమలు కాకపోగా, ఫుట్‌పాత్‌లను, సైడు కాలువలను సైతం ఆక్రమించి ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తున్నారు.

ఇదిలా ఉండగా రోజువారీ పారిశుధ్య పనులు మొక్కుబడికే పరిమితం అవుతుండగా, కాలువల్లో ఏళ్ల తరబడి పేరుకుపోయిన మురుగు, వ్యర్థాలు తొలగించకపోవడంతో రహదారులన్నీ దుర్గంధంగా మారాయి. ఇప్పటికైనా యంత్రాంగం దృష్టి సారించి, కాలువలపై అక్రమ కట్టడాలను అరికట్టాల్సిన అవసరం ఉంది.

కార్పొరేషన్ అధికారుల ఎడతెగని నిర్లక్ష్యం.. గృహ యజమానుల కక్కుర్తి.. వెరసి నగర ప్రజలకు తీవ్ర ఇక్కట్లు తెచ్చిపెడుతున్నాయి. కాలువలను సైతం ఆక్రమించి ఇళ్లు నిర్మిస్తుండడంతో మురుగు ప్రవాహానికి తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా మురుగుతోపాటు వ్యర్థాలు రోడ్డెక్కుతుండడంతో ప్రజలకు నరకయాతనకు గురవుతున్నారు. తమ సొంత స్థలం అంగుళం కూడా వదలకపోగా మురుగుకాలువలు, సీసీ రోడ్లు సైతం ఆక్రమించి ఇళ్ల నిర్మాణాలు చేస్తుండడంతో నగరమంతా మురుగుమయంగా మారుతుంది. కొత్తగా ఎన్ని మురుగు కాలువలు కడుతున్నా వాటికి సరైన పారుదల వ్యవస్థ లేకపోవడంతో పాలకుల శ్రమంతా అంతా వ్యర్థమవుతోంది.

మొద్దునిద్రలో నగరపాలక సంస్థ

ఒంగోలు నగరం.. అందులోనూ జిల్లా కేంద్రం, స్థానికులతోపాటు, వివిధ వ్యాపారాల నిమిత్తం వలస వచ్చిన వారితో నగర జనాభా 2 లక్షల 52 వేలకు చేరింది. అందుకు అనుగుణంగా నగర రహదారుల విస్తరణ జరగాలి. 50 డివిజన్‌లు ఉండగా, 315 కిలోమీటర్లు సీసీ రోడ్‌లు, బీటీ రోడ్‌లు, వీబీఎం రోలు, కచ్చా రహదారులు, 546.50 కి.మీ మురునీటి పారుదల వ్యవస్థకు సైడు కాలువలు నిర్మాణం కలిగి ఉంది. కాగా అధిక శాతం రహదారులు పలు కట్టడాల ఆక్రమణలకు గురి కాగా, మరోవైపు ఆక్రమణల కారణంగా కాలువల్లో పూడిక తీతకు తీవ్ర ఇబ్బందులుగా మారాయి. పట్టించుకోవాల్సిన నగరపాలక సంస్థ మొద్దు నిద్ర వీడకపోవడంతో ప్రజలకు పాట్లు తప్పడం లేదు. వీటిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, రహదారులు, కాలువల ఆక్రమణలను నియంత్రించాల్సిన టౌన్ ప్లానింగ్ యంత్రాంగం ఇలాంటి సాధారణ పనులకు స్వస్థి చెప్పి, కాసులు కురిపించే కాగితాలపైనే దృష్టి సారిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెబుతున్న ప్రజాప్రతినిధులు మాటలకు పొంతన లేదు. ఏ వీధిలో చూసినా ఇష్టారాజ్య ఆక్రమణలు, వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలు నిత్యకృత్యమయ్యాయి. ఇప్పటికైనా యంత్రాంగ నిర్లక్ష్యపు నిద్ర వదలి ప్రజాప్రయోజనాలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

చెక్ బౌన్సు కేసులో జైలుశిక్ష

ఒంగోలులీగల్ : బాకీ తీర్చేందుకు ఇచ్చిన చెక్కు చెల్లకపోవడంతో నెల్లూరుకు చెందిన కోటు సుశీలకుమారికి జైలు శిక్ష విధిస్తూ మూడో అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ యం. అనూరాధ గురువారం తీర్పు చెప్పారు. ఒంగోలుకు చెందిన కోటు లక్ష్మీనారాయణ వద్ద నెల్లూరు వీఆర్ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న కోటు సుశీలకుమారి 2013డిసెంబరు 15న 8లక్షల రూపాయల అప్పుగా తీసుకొని ఆ బాకీ తీర్చేందుకు 2015డిసెంబరు 8న 7లక్షల చెక్కును ఇచ్చారు. ఆ చెక్కును లక్ష్మీనారాయణ తన బ్యాంకు ఖాతాలో వేయగా నగదు నిల్లలేదని చెక్కు తిరిగిరావడంతో కోర్టులో ఫిర్యాదు చేశాడు. విచారించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితురాలికి ఏడాది జైలుశిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు. ఫిర్యాది తరఫున పంగులూరి గోవిందయ్య, ఎన్.శ్రీనివాసరావు వాదించారు.

జాతీయ బేస్‌బాల్ జట్టుకు పేస్ విద్యార్థి


సిద్ధార్థతో శ్రీధర్, అధ్యాపకులు

ఒంగోలు విద్య : జాతీయ బేస్‌బాల్ జట్టుకు స్థానిక పేస్ పాలిటెక్నిక్ కళాశాల ప్రథమ సంవత్సరం మెకానికల్ విద్యార్థి ఎస్.సిద్ధార్థ ఎంపికయ్యారు. ఈనెల 18నుంచి 20వ తేదీ వరకు కడప జిల్లాలోని జమ్మలమడుగులో జరిగిన రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచినందుకు సిద్ధార్థను జాతీయ జట్టుకు ఎంపిక చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో సెప్టెంబరు 25నుంచి 30వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీల్లో ఇతను పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో సిద్ధార్థను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ ఎం.అనిల్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు బి.వేమారెడ్డి, ఎం.మధుసూదనరావు, పి.వెంకటలక్ష్మి అభినందించారు.

బీసీ రుణాల ఇంటర్వ్యూలకు విశేష స్పందన



ఒంగోలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిధిలోని పట్టణ నిరుద్యోగ యువతకు నిర్వహించిన బీసీ రుణాల ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించింది. సమీకృత ఆచరణ పథకం కింద గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో లబ్ధిదారుల ఎంపిక జరగ్గా పలువురు నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ మేరకు వారి విద్యార్హత, కుల, ధ్రువీకరణ పత్రాల పరిశీలనతోపాటు యూనిట్ నిర్మాణం, వ్యయంపై బ్యాంకు అధికారులు, కార్పొరేషన్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హులైన జాబితా త్వరలోనే ప్రకటిస్తామని సంబంధిత అధికారులు వెల్లడించారు.

వినాయక చవితి శుభాకాంక్షలు

ఒంగోలు కలెక్టరేట్ : వినాయక చవితి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు, కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్, ఎమ్మెల్సీలు కరణం బలరామకృష్ణమూర్తి, పోతుల సునీత, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

దినసరి వేతనాలు పెంచుతూ నిర్ణయం

ఒంగోలు కలెక్టరేట్ : వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగుల దినసరి వేతనాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం రాత్రి వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో దినసరి వేతనాలను పెంచుతూ జిల్లా కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ ఆమోదించారు. 2017-18 సంవత్సరానికి పెంచుతూ ఈ నిర్ణయం తీసుకున్నారు. సేమి స్కిల్స్ ఉద్యోగులకు 462నుంచి 477కు, అన్ స్కిల్డ్‌కు 374నుంచి 386, స్కిల్స్‌కు 548నుంచి 566కు, హైవీ స్కిల్స్ ఉద్యోగులకు 636నుంచి 656 రూపాయాలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ నుంచి ఈ విధానాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మురళీకృష్ణ, మనోహర్, సంజీవరెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- అర్జున్‌రెడ్డి
రత్నమహల్---ఆనందోబ్రహ్మ
గోపి ---జయజానకి నాయక
సాయిసరోజ్ -- లై
తులసీరాం --- ఫిదా
జయరాం ---నక్షత్రం
గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----
గౌతమ్‌నంద, ఆన్‌బెలి, నేనే రాజు
నేనేమంత్రి, ఆనందోబ్రహ్మ, అర్జున్‌రెడ్డి

ప్రైమ్‌మినిష్టర్ స్కాలర్‌షిప్పులకు దరఖాస్తు చేసుకోవాలి

ఒంగోలు నగరం : జిల్లాలోని మాజీ సైనికులు, వారి వితంతువులకు చెందిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రైమ్ మినిష్టర్ స్కాలర్‌షిప్పులకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎం.రజనీకుమారి ఒక ప్రకటనలో కోరారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి దరఖాస్తులు పంపాలని, బీఈ, బీటెక్, ఎంబీబీఎస్, బీడీఎస్, బీహెచ్ ఎంఎస్, బీ ఫార్మసీ, అగ్రికల్చర్, బీఎస్సీ, ఎంబీఏ, బీఈడీ, బీబీఏ, బీసీఏ, ఎంసీఏ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులు స్కాలర్‌షిప్పు కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. కెఎస్‌బి.జివోవి.ఇన్ అనే వెబ్‌సైట్ ద్వారా పంపుకోవాలని కోరారు.